Published from Eluru PRGI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి:02 | సంచిక:17 | ఆదివారం | డిసెంబరు 14, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.02 | Issue No.17 | Sunday | 14,December 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana



## తిరువనంతపురం కార్పొరేషన్‌లో NDA విజయం

### ఇది కేరళ రాజకీయాల్లో కీలక మలుపన్న మోదీ

న్యూఢిల్లీ:తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది కేరళ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన మలుపు అని ఆయన అభివర్ణించారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్‌ను ఓడించడానికి క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి కారణమని ఆయన పేర్కొన్నారు.తిరువనంతపురంలో గెలుపు కోసం కృషి చేసిన బీజేపీ కార్యకర్తలను ఆయన అభినందించారు. కేరళ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఇదే విషయాన్ని తిరువనంతపురం ప్రజలు విశ్వసించారని అన్నారు.

మిగతా 2లో



## విద్య ఎంత ముఖ్యమో విలువలు కూడా అంతే ముఖ్యం

నేను ఈ స్థాయికి వచ్చానంటే కారణం నా ఉపాధ్యాయులే డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవకలిసి కట్టుగా డాన్ బాస్కో పాఠశాలను బలోపేతం చేద్దాం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల్లో మంత్రి లోకేష్

2లో

విద్య ఎంత ముఖ్యమో విలువలకు కూడా అంతే ముఖ్యం. మీరు జీవితంలో అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడు విలువలతో కూడిన నిర్ణయం చాలా ముఖ్యం. విజయానికి దగ్గరి దారులు ఉండవు. దానికి ఉదాహరణే డాన్ బాస్కో. ప్రేమతో అనేక సేవలు మనకు అందిస్తున్నారు. డాన్ బాస్కో 50 ఏళ్లు కాదు..వెయ్యేళ్లు విజయవంతంగా పూర్తిచేసుకోవాలని కోరుకుంటున్నాను అని లోకేష్ అన్నారు.

## రెవెన్యూ సంస్కరణల పేరిట జగన్ భూ కుంభకోణానికి పాల్పడ్డారు

22A జాబితాలో రైతుల భూములను చేర్చి ఇబ్బందులకు గురి చేశారు

భూ దోపిడీకి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల భూములకు రక్షణ కల్పించాం

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం

మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:
జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజల భూములకు పూర్తిగా భద్రతే లేకుండా పోయిందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు.శనివారం మీడియా ప్రకటనలో "భూ రికార్డులను తారుమారు చేసి వేల ఎకరాల రైతుల భూములను కబ్జా చేశారు. ప్రైవేట్ భూములను 22A జాబితాలో చేర్చి లావాదేవీలను అడ్డుకున్నారు. భూమి ఉన్న రైతే తన భూమిని అమ్మలేని, కొనలేని, అభివృద్ధి చేయలేని దుస్థితిని వైసీపీ ప్రభుత్వం సృష్టించింది. ఒకవైపు ఇడుపులపాయలో అసైన్డ్ భూములను కబ్జా చేస్తూనే మరోవైపు తాడేపల్లిలో బలహీన వర్గాలకు చెందిన భూములను లాక్కున్న పెత్తందారుడిగా జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయాడు.

మిగతా 2లో





## విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:
విశాఖపట్నం కేంద్రంగా రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా, ఐటీ–ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా సాగుతుందో ఇటీవలి కాలంలో జరుగుతున్న పెట్టుబడి సమీకరణలు స్పష్టంగా నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలో ప్రారంభించిన ‘కాగ్నిజెంట్’ ద్వారా వేలాది ఉద్యోగాలు కల్పిస్తామని ఆ సంస్థ సీఈఓ ప్రకటించడం రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో రూ.13.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం, గతంలో పెట్టుబడులు ఆకర్షించగలగడం వల్ల విశాఖపట్నం వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో అభివృద్ధిని చూడలేక వైసీపీ నాయకులు హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో విశాఖను అభివృద్ధి కేంద్రంగా కాకుండా గం జాయి హబ్‌గా, ఫ్యాక్షనిజం కేంద్రంగా మార్చారని ఆరోపించారు. పెట్టుబ డులు తీసుకొచ్చామని చెప్పుకున్నా.. అవి కాగితాలపైనే పరిమితమయ్యాయని, ఫేక్ పెట్టుబడిదార్ల పేరుతో భూముల కేటాయింపుల ప్రయ త్నాలు జరిగాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వేసిన అనేక అవినీతి కేసులు ఒక్కొక్కటిగా కోర్టుల్లో నిలబడకుండా కూలిపోతున్నాయని గుర్తుచేశారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి కోర్టు కోర్టుకు తిరుగుతూ అనేక పిటిషన్లు వేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు.

మిగతా 2లో

- రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులే ఇందుకు నిదర్శనం
- ‘కాగ్నిజెంట్’ ద్వారా వేలాది ఉద్యోగాలు
- అభివృద్ధి దిశగా విశాఖపట్నం
- అభివృద్ధిని చూడలేక వైసీపీ నాయకులు హాస్యాస్పద వ్యాఖ్యలు
- గత ప్రభుత్వ పాలనలో విశాఖను గంజాయి హబ్ గా మార్చారు
- పీపీపీ మోడల్‌పై అసత్య ప్రచారం చేస్తూ కోటి సంతకాలు సేకరించడం రాజకీయ హాస్యాస్పద చర్య
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

## ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వల్ల వచ్చే ప్రయోజనమేంటి? : ప్రియాంక గాంధీ




న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ ఆర్ ఇజిఎ పేరును మార్చే ప్రక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన ప్రక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విష యంపై ఆమె నేడు పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. ‘ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే ప్రక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

## ఉండవల్లి లేఅవుట్ అభివృద్ధి ప్రారంభం

### - నెల రోజుల్లో జరీబు భూసమస్య పరిష్కారం: పెమ్మసాని

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాజధాని రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. అమరావతిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో నేడు త్రిసభ్య కమిటి సమావేశమైంది. పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాత్సవ సహా పలువురు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

2లో



## కోల్‌కతాలో మెస్సీ ఈవెంట్ గందరగోళం... నిర్వాహకుడి అరెస్ట్

కోల్‌కతాలో మెస్సీ 'గోట్ టూర్' ఈవెంట్‌లో రసాభాస

మెస్సీ కనిపించకపోవడంతో అభిమానుల తీవ్ర ఆగ్రహం

స్టేడియంలో కుర్చీలు, వాటర్ బాటిళ్లు విసిరిన ఫ్యాన్స్



ఎఫ్ఐఆర్ నమోదు.. ప్రధాన నిర్వాహకుడు శతద్రు దత్త అరెస్ట్

కోల్‌కతా :ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని చూసేందుకు కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'గోట్ టూర్' ఈవెంట్ తీవ్ర గందరగోళానికి దారి తీసింది. వేలకు వేలు పోసి టికెట్లు కొన్నా తమ అభిమాన ఆటగాడిని సరిగ్గా చూడలేకపోయామంటూ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ప్రధాన నిర్వాహకుడు శతద్రు దత్తను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళితే... కోల్‌కతాలోని యువ భారతి క్రీడాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. రూ.5,000 నుంచి రూ.25,000 వరకు వెచ్చించి అభిమానులు టికెట్లు కొనుగోలు చేశారు.

మిగతా 2లో

## మెస్సీకి క్షమాపణలు చెప్పిన మమతాబెనర్జీ



కోల్‌కతా : ప్రముఖ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ లియోనెల్ మెస్సీ నేడు కోల్‌కతా పర్యటనలో గందరగోళం నెలకొంది. ఈ పర్యటన సందర్భంగా ఆయన సాల్ట్ లేక్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడాల్సి ఉండగా.. ఆడకపోవడంతో క్రీడాభిమానులు అసహనానికి గురయ్యారు. దీంతో వాటర్ బాటిల్స్, కుర్చీలు విసిరివిసిరేశారు. ఫ్లెక్సీలను ధ్వంసం చేశారు. ఈ గందరగోళ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. క్రీడాభిమానులనుద్దేశించి ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు. ‘ఈరోజు సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన ఘటనపై నేను తీవ్రంగా కలత చెందాను. ఒకరకంగా నేను షాక్ అయ్యాను. మెస్సీని చూడటానికి వేలాది మంది క్రీడా ప్రేమికులతోపాటు, అభిమానులతోపాటు నేను కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి స్టేడియంకు వెళుతున్నాను.

మిగతా 2లో

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలి



- వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంకు ప్రజల నుంచి అనూహ్య మద్దతు
- కోటి సంతకాల ఉద్యమం జాతీయ స్థాయిలో చర్చించేలా తీసుకువెళదాం
- కోటి సంతకాల కార్యక్రమం తుది అంకాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలి
- 15న జిల్లా స్థాయిలో జరిగే ర్యాలీలు ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా హోరెత్తాలి
- టెలి కాన్ఫరెన్స్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమ స్ఫూర్తితో కొనసాగిందని ఇది ఇప్పుడు తుది అంకానికి చేరుకుందని లక్ష్యానికి మించి సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగిందని వైసీపీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.శనివారం ఆయన టెలికాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ " వార్డుల్లో వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రజల మద్దతు కూడగట్టాం.

మిగతా 2లో

# ప్రజాభూమి

ఆదివారం, డిసెంబరు 14, 2025




## సంపాదకీయం

### 50కి పైగా దేశాలను పాలించిన బ్రిటీష్.. కానీ అన్ని దేశాల్లో జరిగిందిదే..



బ్రిటిష్ సామ్రాజ్యం ఒకప్పుడు 'సూర్యుడు అస్తమించని రాజ్యం'గా చెప్పుకునే స్థాయిలో విస్తరించింది. ఆసియా, ఆఫ్రికా, మధ్యప్రాశ్చం, కరేబియన్ దీవులు, పసిఫిక్ ప్రాంతాలు ప్రపంచం అంతటా బ్రిటన్ పరిపాలన ముద్ర కనిపించింది. కానీ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం మారింది. ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్య ఆకాంక్షలు, జాతీయ చైతన్యం బలపడ డంతో ఒకొక్కటిగా దేశాలు బ్రిటిష్ పాలన నుంచి బయటపడ్డాయి. ఈ ప్రక్రియ ఒకే రోజులో జరగలేదు. దాదాపు రెండు శతాబ్దాల పాటు సాగిన ఈ డీకలనైజేషన్ చరిత్రే నేటి ప్రపంచ రాజకీయ పటాన్ని రూపొందించింది. ఈ జాబితాను చూసినప్పుడు ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా 1776లోనే బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందింది. అది బ్రిటిష్ సామ్రాజ్యానికి వచ్చిన మొదటి పెద్ద దెబ్బ. అయితే అసలు పెద్ద మార్పు మాత్రం 20వ శతాబ్దంలోనే మొదలైంది. మొదటి ప్రపంచ యుద్ధం, ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధం బ్రిటన్ ఆర్థికంగా, సైనికంగా బలహీన పడేలా చేశాయి. అదే సమయంలో కాలనీల్లో జాతీయ ఉద్యమాలు ఊపందుకున్నాయి.

ఈ రెండూ కలిసి సామ్రాజ్య పతనానికి దారి తీశాయి.1947లో మన దేశం విముక్తి.. ఆసియాలో చూస్తే, భారత్ 1947లో స్వాతంత్ర్యం పొందడం చరిత్రలో కీలక ఘట్టం. భారత్‌తో పాటు అదే ఏడాది పాకిస్తాన్ కూడా బ్రిటిష్ పాలన నుంచి బయటప డింది. ఆ తర్వాత శ్రీలంక (1948), మయన్మార్ (1948), మలయా (1957), మాల్దీవులు (1965), బ్రూనై (1984) లాంటి దేశాలు స్వతంత్ర దేశాలుగా అవతరించాయి. భారత్ స్వాతంత్ర్యం సాధించిన తర్వాత ఆసియా, ఆఫ్రికా దేశాలకు అది ఒక ప్రేరణగా మారిందన్న వాదన విస్తృతంగా వినిపిస్తుంది.

ఆఫ్రికా ఖండంలో బ్రిటిష్ పాలన ప్రభావం చాలా లోతుగా ఉంది. ఘానా 1957లో స్వాతంత్ర్యం పొందడం ద్వారా ఆఫ్రికాలో తొలి బ్రిటిష్ కాలనీగా విముక్తి సాధించింది. దాని తర్వాత నైజీరియా (1960), సియెర్రా లియోన్ (1961), ఉగాండా (1962), కెన్యా (1963), జాంబియా (1964), మాలావి (1964), బోట్స్వానా (1966), లెసోథో (1966), స్వాజిలాండ్/ఈస్వాటిని (1968), జింబాబ్వే (1980) వంటి దేశాలు వరుసగా స్వాతంత్ర్యాన్ని అందుకున్నాయి. ఈ దేశాల స్వాతంత్ర్య పోరాటాలు చాలా చోట్ల రక్తపాతంతో కూడుకున్నవే. కొన్ని దేశాల్లో శాంతియుత చర్చల ద్వారా మార్పు జరిగితే, మరికొన్ని చోట్ల సాయుధ పోరాటాలు తప్పలేదు.మధ్య ప్రాచ్య ప్రాంతంలో బ్రిటన్ పాత్ర కొంత భిన్నంగా ఉంది. ఇరాక్ (1932), జోర్డాన్ (1946), ఇజ్రాయెల్ (1948), కువైట్ (1961), ఖతర్ (1971), బహ్రెయిన్ (1971), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (1971), ఒమన్ (1970) లాంటి దేశాలు స్వాతంత్ర్యం పొందాయి. ఇక్కడ బ్రిటిష్ పాలన ఎక్కువగా మాండేట్ లేదా ప్రొటెక్టరేట్ రూపంలో కొనసాగింది.

ఈ ప్రాంతంలో గీసిన సరిహద్దులు ఇప్పటికీ రాజకీయ ఉద్రిక్తతలకు కారణమవుతుండటం గమనార్హం. కరేబియన్ దీవులు, పసిఫిక్ దేశాల స్వాతంత్ర్య కథ మరింత ఆలస్యంగా సాగింది. జమైకా (1962), ట్రినిడాడ్ అండ్ టొబాగో (1962), బార్బడోస్ (1966), బహామాస్ (1973), గ్రెనడా (1974), సెయింట్ లూసియా (1979), సెయింట్ విన్సెంట్ అండ్ ది గ్రెనడైన్స్ (1979), అంటిగ్వా అండ్ బార్బుడా (1981), సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ (1983) లాంటి దేశాలు క్రమంగా స్వాతంత్ర్యాన్ని సాధించాయి. అలాగే పసిఫిక్ ప్రాంతంలో ఫిజీ (1970), టువాలు (1978), కిరిబాటి (1979), వనాటు (1980) వంటి చిన్న దేశాలు కూడా బ్రిటిష్ పాలన నుంచి బయటప డ్డాయి.మెల్లి మెల్లిగా పతనమైన బ్రిటీష్ రాజరిక పాలన.. ఈ మొత్తం జాబితా ఒక విషయాన్ని బలంగా చెబుతోంది. బ్రిటిష్ సామ్రాజ్యం పతనం ఒక్కసారిగా జరగలేదు.. అది దశాబ్దాల పాటు సాగిన రాజకీయ, సామాజిక మార్పుల ఫలితం. స్వాతంత్ర్యం వచ్చినా చాలా దేశాలు ఇప్పటికీ బ్రిటిష్ కాలం వారసత్వంతోనే జీవిస్తున్నాయి – భాష, న్యాయ వ్యవస్థ, పరిపాలనా విధానాలు, సరిహద్దు వివాదాలు అన్నీ దానికి ఉదాహరణలు.

స్వాతంత్ర్యం అనేది కేవలం అధికార మార్పు మాత్రమే కాదు. అది ఒక దేశం తన గుర్తింపును తిరిగి పొందే ప్రయాణం. బ్రిటన్ నుంచి విముక్తి పొందిన ఈ దేశాల చరిత్ర చూస్తే, స్వేచ్ఛ ఎంత ఖరీదైనదో, ఎంత కష్టపడి సాధించాల్సి వచ్చిందో స్పష్టంగా అర్థమవుతుంది. అదే సమయంలో, స్వాతంత్ర్యం తర్వాత నిజమైన అభివృద్ధి, సమానత్వం సాధించడం మరో పెద్ద సవాలేనని ఈ చరిత్ర మనకు గుర్తు చేస్తుంది.

# విద్య ఎంత ముఖ్యమో విలువలు కూడా అంతే ముఖ్యం

## నేను ఈ స్థాయికి వచ్చానంటే కారణం నా ఉపాధ్యాయులే డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ కలిసికట్టుగా డాన్ బాస్కో పాఠశాలను బలోపేతం చేద్దాం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల్లో మంత్రి లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి: విద్య ఎంత ముఖ్యమో విలువలు కూడా అంతే ముఖ్యమని, తాను ఈ స్థాయికి వచ్చానంటే కారణం ఉపాధ్యాయులే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగి రిలో డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ముందుగా స్వర్ణోత్సవ వేడుక లను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శిలఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పాటుచేసిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. డాన్ బాస్కో ప్రేమ్ నివాస్ పాఠశాల వ్యవస్థాపకులు రెవరెండ్ ఫాదర్ తోమస్ చిన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ. అనాథలకు అమ్మగా, నాన్నగా మారిన వ్యవస్థ డాన్ బాస్కో. పెద్దలు చెప్పినట్లు కృతజ్ఞతా భావం చాలా అవసరం.
మనం గొప్ప పనులు చేయలేకపోవచ్చు.. కానీ మనం చేసే చిన్న చిన్న పనులు ప్రేమతో చేయవచ్చని మదర్ థెరిసా చెప్పారు. ప్రేమతో గొప్ప సేవా కార్యక్రమాలు చేపడుతున్న డాన్ బాస్కో ప్రేమ నివాసానికి గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజే స్తున్నాను.

డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ. అనాథలకు అమ్మగా, నాన్నగా మారిన వ్యవస్థ డాన్ బాస్కో. ఇల్లు లేని వారికి ఇల్లు అయింది, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పాఠశాలల్లో విద్యతో పాటు విలువలు అందిస్తోంది.

**విద్య ఎంత అవసరమో విలువలు కూడా అంతే ముఖ్యం**

విద్య ఎంత ముఖ్యమో విలువలకు కూడా అంతే ముఖ్యం. మీరు జీవితంలో అనేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడు విలువలతో కూడిన నిర్ణయం చాలా ముఖ్యం. విజయానికి దగ్గరి దారులు ఉండవు. దానికి ఉదాహరణే డాన్ బాస్కో. ప్రేమతో అనేక సేవలు మనకు అందిస్తు న్నారు. డాన్ బాస్కో 50 ఏళ్లు కాదు..వెయ్యేళ్లు విజయవంతంగా పూర్తిచేసుకో వాలని కోరుకుంటున్నాను.

అందుకు వ్యక్తిగతంగా నేను అండగా ఉంటాను. అందుబాటులో ఉండి సాయం అందజేస్తాను. మంచి ఉద్దేశంతో ప్రారంభమైన పాఠశాలకు మద్దతుగా నిలుస్తాం. ఇదో బాధ్యతగా మేం భావిస్తున్నాం. దివ్యాంగులకు అండగా నిలబడాలనే పవిత్ర లక్ష్యంతో డాన్ బాస్కో పాఠశాలను ప్రారంభించారు. దివ్యాంగులను సొంత పిల్లలుగా భావించారు. సేవా భావంతో వారి ప్రగతికి కృషిచేశారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అందరూ అంటారు. మంగళగిరిలో 35 మంది విద్యార్థులతో డాన్ బాస్కో పాఠశాల ప్రారంభమైంది. అప్పుడే డాన్ బాస్కో ప్రేమ నివాసం అని పేరు పెట్టారు. మా అందరికీ డాన్ బాస్కో గానే తెలుసు. కానీ ప్రేమ నివాసం అనే పేరు మాకు తెలియదు. అది తెలుసుకున్న తర్వాత వారి పవిత్ర ఆలోచన అర్థమైంది. చదువుతో పాటు ప్రేమ అందించాలనే ఆలోచన గొప్పది.

**నేను ఈ స్థాయికి వచ్చానంటే కారణం ఉపాధ్యాయులే**

గడచిన 50 ఏళ్లుగా దివ్యాంగులను ఆదుకున్నారు. వారికి కృత్రిమ అవయవాలు అందించారు. దివ్యాంగులకు కౌన్సిలింగ్ ఇచ్చి సమాజంలో గౌరవంగా ఎలా జీవించాలో నేర్పారు. తెలుగు మీడియం పాఠశాలలో సుమారు 350 మంది విద్యార్థులు ఉన్నారు. ఎయిడెడ్ వ్యవస్థ రద్దై మూడేళ్లు అయిందని, తమను ఆదుకోవాలని గతంలోనే మీరు కోరారు. విద్యాశాఖ మంత్రిగా నేను ఆ బాధ్యతను స్వీకరి స్తానని హామీ ఇస్తున్నా.

చదువుకునేప్పుడు మనం ఎక్కువ సమయం ఉపాధ్యాయులతోనే గడుపుతాం. నేను ఈ రోజు ఈ స్థాయికి వచ్చానంటే దానికి కారణం మా ఉపాధ్యాయులే. మంజులా మేడమ్, నారాయణ గారు, రాజిరెడ్డి గారు. మీరు ఏ స్థాయిలో ఉన్నా ఉపాధ్యాయులను, మీకు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాలను మర్చిపోవద్దు. పాఠశాలకు సాయం అందించాలి. ఇక్కడున్న టీచర్లందరికీ నా హ్యాట్సాఫ్. మీకు మేం అండగా నిలబడతాం.

**కలిసికట్టుగా డాన్ బాస్కో పాఠశాలను బలోపేతం చేద్దాం**

1972లో ఫాదర్ తోమస్ చిన్నప్ప గారు సమాజాన్ని వేరే కోణంలో చూశారు. గుంటూరు రైల్వే స్టేషన్ లో వికలాంగ బాలుడిని చూసి కేవలం అతడిని రక్షించడమే కాకుండా.. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయం ఉద్యమంలా మారింది. కరుణ, మానవత్వం, ధైర్యాన్ని ఆయన మనకు అందించారు. ఆయనకు మనం కృతజ్ఞతలు తెలపాల్సిన బాధ్యత మనపై ఉంది. సమాజంలో ఉన్న అన్ని సమస్యలను ఒక వ్యక్తి, వ్యవస్థ తీర్చలేదు. అందరం కలిసికట్టుగా పనిచేసినప్పుడే మనం ఆశించిన మార్పు సాధ్యమవుతుంది. గడచిన 50 ఏళ్లలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నేను ఎప్పుడు సాయం కోరినా మీరు నాకు అండగా నిలిచారు. అది నేను జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను. బాధ్యతను నా భుజస్కందాలపై మోస్తాను. కలిసికట్టుగా ఈ పాఠశాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. దేశంలోనే అద్భుతమైన పాఠశాలగా తీర్చిదిద్దుదాం. ఏ పవిత్ర లక్ష్యంతో ఈ పాఠశాల ప్రారంభమైందో దానిని కలిసిక ట్టుగా ముందుకు తీసుకెళదామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఏపీఎంఎ స్ఐడీసీ) ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సంస్కరణల పేరిట జగన్ భూ కుంభకోణానికి పాల్పడ్డారు

మొదటిపేజీ తరువాయి

తెల్లోళ్లు దేశాన్ని దోచుకుంటే.. రెవెన్యూ సంస్కరణల పేరుతో ప్రజల భూములను జే గ్యాంగ్ దోచుకుంది. ప్రజల భూములను వారి ప్రమేయం లేకుండా వారికి ఇష్టమొచ్చిన వారి పేర్లు మీద మార్చుకునేలా భయంకరమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారు. జాయింట్ ఎల్‌పిఎం పేరుతో రైతులపై లక్షల రూపాయిల భారం మోపి ఆర్థికంగా నాశనం చేశారు. పాస్ పుస్తకాలపై ఉన్న రాజముద్రను తీసేసి జగన్ బొమ్మను ముద్రించనట్లే రైతుల పేర్లు మార్చి వైసీపీ నేతల పేర్లు ఎక్కించుకొని రైతులను రోడ్డున పడేశారు. బొమ్మల పిచ్చితో రూ.750 కోట్ల ప్రజాధనాన్ని జగన్ రెడ్డి వృథా చేశాడు.ఈ భూ దోపిడీ పాలనకు ముగింపు పలికింది కూటమి ప్రభుత్వం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను పూర్తిగా రద్దు చేసి ప్రజల భూములకు చట్టపరమైన రక్షణ కల్పించింది. ప్రైవేట్ భూములను 22A జాబితాలో చేర్చకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జాయింట్ ఎల్‌పిఎంను రద్దు చేసి రైతులపై వేసిన భారాన్ని తొలగించింది. రైతులకు తిరిగి రాజముద్ర ఉన్న పాస్ పుస్తకాలను పంపిణీ చేశాం. జగన్ హయాంలో రీ-సర్వే పేరిట 6,688 గ్రామాల్లో జరిగిన అక్రమాలపై వచ్చిన వేలాది ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. భూమి అంటే రైతుకు జీవనం, భూమి అంటే బడుగు బలహీన వర్గాల బిడ్డల భవిష్యత్తు. ఆ భవిష్యత్తును కాపాడేందుకు ప్రజల పక్షాన నిలబడేది కూటమి ప్రభుత్వం మాత్రమే. భూ భద్రత, రైతు హక్కులు, ప్రజల ఆస్తుల రక్షణ ఇవే మా లక్ష్యమని "మంత్రి అనగాని అన్నారు.

## విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

రుషికొండపై నిర్మాణాల అంశం, ప్రజాధన వినియోగంపై ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌పై అసత్య ప్రచారం చేస్తూ కోటి సంతకాలు సేకరించడం రాజకీయ హాస్యాస్పద చర్యగా మారిందని వ్యాఖ్యానించారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు పరిమితమయ్యారో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని వైసీపీ ముఠా సూచించారు. ప్రజల తీర్పు స్పష్టమని, అభివృద్ధి–సంక్షేమాన్ని సమపాలల్లో ముందుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక దుష్ప్రచారమే ఆయుధంగా చేసుకుందని, ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో పులివెందుల కూడా గెలవడం కష్టమని హెచ్చరించారు. విద్యుత్ రంగంలో గత ఐదేళ్లలో తొమ్మిది సార్లు ఛార్జీలు పెంచిన గత ప్రభుత్వం.. ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, సోలార్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో భారీ పెట్టుబడులు తీసుకొస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, సంక్షేమ పథకాల అమల్లో పారదర్శకత తీసుకొచ్చామని, అర్హులు ఎవరైనా మిస్ అయితే మూడు సార్లు వరకు గ్రీవెన్స్ నమోదు చేసుకునే అవకాశం కల్పించామని వివరించారు. ప్రజల దగ్గరకు వెళ్లకుండా ఎయిర్‌కండిషన్ హాళ్లలో కూర్చొని విమర్శలు చేయడం.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు అసెంబ్లీకి రావాలన్నారు. ప్రజల గురించి అసెంబ్లీలో మాట్లాడేందుకు హోదాతో పని లేదని, ప్రజల కోసం పోరాడే వారే నిజమైన నాయకుడు అని విమర్శించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కొద్ది రోజుల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని, ప్రతి పెట్టుబడిని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వ్యక్తిగతంగా సమీక్షిస్తూ నమ్మకాన్ని పెంచుతున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, దానిని అడ్డుకునే ప్రయత్నాలు ప్రజలు సహించరని స్పష్టం చేశారు. అసెంబ్లీకి రావాల్సిన బాధ్యతను వదిలేసి బయట ఉద్యమాలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, కనీసం ప్రజలు ఇచ్చిన 11 సీట్లకు న్యాయం చేయాలని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమాన్ని స్పష్టంగా చూస్తున్నారని, విజన్ ఉన్న నాయకత్వానికి మద్దతు కొనసాగు తుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఉండవల్లి లే అవుట్ అభివృద్ధి ప్రారంభం - నెల రోజుల్లో జరీబు భూసమస్య పరిష్కారం: పెమ్మసాని

మొదటిపేజీ తరువాయి

గత సమావే శంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు.

ఉండవల్లి లేఅవుట్ అభివృద్ధి : జరీబు భూముల సమస్యల పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సంబంధిత అధికారులు నేల స్వభావంపై పరీక్షలు నిర్వహించిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సీఆర్డీఏ కార్యకలాపాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఉండవల్లి లేఅవుట్ అభివృద్ధి ప్రారంభ మైందని పేర్కొన్నారు. లంక భూముల సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. 7 వేల ప్లాట్ల రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉందని వివరించారు.

వీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ అయ్యిందన్న మంత్రి :

భూసమీకరణ చేయని భూముల్లో 921 ప్లాట్లు రైతులకు వచ్చాయని మంత్రి నారాయణ అన్నారు. రైతుల నుంచి వీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ చేశామన్నారు. వేరే చోట ప్లాట్లు తీసుకోవడా నికి కొందరు సమ్మతించారని మంత్రి నారాయణ తెలిపారు. కొందరు రైతులు వేచి చూస్తామని తెలిపినట్లు ఆయన వివరిం చారు. మరికొందరు తర్వాత చెబుతామన్నారని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు కేటాయించిన వాటిలో 7,628 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉందని ఆయన అన్నారు. వేర్వేరు కారణాలతో రిజిస్ట్రేషన్లు చేసుకోవడం లేదని వెల్లడించారు. 1,697 ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఎఫ్ఎస్ఐ పెంచాలని కొందరు రైతులు అడిగారని నారాయణ తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే సంతకాలు చేసిన పత్రాలను నియోజకవర్గ కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు తరలించారు. ఈ మహాయజ్ఞంలో పాల్గొన్న వైయస్ఆర్‌సీపీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలను జగన్ ప్రత్యేకంగా అభినందించారు. వైద్య విద్యను అభ్యసించి, ప్రజలకు వైద్య సేవలు అందించాలనుకుంటున్న పేద విద్యార్థుల స్వప్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమాధి చేస్తోంది. ఈ దిశగా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు చంద్రబాబు సర్కారు తీసుకున్న నిర్ణయంపై వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమా నికి పిలుపునిచ్చారు. వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి రూపొందించిన ఉద్యమాలకు ప్రజల నుంచి, పార్టీ శ్రేణుల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. ఇప్పటికే చలో మెడికల్ కాలేజీ ఉద్యమాన్ని నిర్వహించగా, దీనికి కొనసాగింపుగా నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. గ్రామగ్రామాన, పట్టణాల్లోని డివిజన్లలోను కొద్ది రోజులుగా రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించారు, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ సంతకాలు సేకరించారు. ఇందులో భాగంగా కోటి సంతకాల సేకరణను ఉద్యమ స్ఫూర్తితో నిర్వహించారు. దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. సంతకాల సేకరణలో వివిధ గ్రామాల నేతలు ఒకరితో మరొకరు పోటీ పడ్డారు. అందుకే ఒక్కో నియోజకవర్గంలో 50 వేల నుంచి 60 వేల సంతకాల సేకరించాలనేది పెద్ద లక్ష్యంగా కాకుండా అంతకుమించి సేకరిం చగలిగాం. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా పార్టీలో అన్ని స్థాయిల నేతలతో పాటు అనుబంధ విభాగాల ప్రతినిధులు కూడా ఎక్కడికక్కడ రెట్టించిన ఉత్సాహంతో సంతకాల సేకరణ ముమ్మరంగా చేశారు. పట్టణాలు, నగరాల్లో అయితే డివిజన్లను క్లస్టర్లుగా విభజించి, పార్టీ నేతలంతా బాధ్యతలు పంచుకుని మరీ సంతకాల సేకరణ చేశారు. మీ అందరి కష్టం, శ్రమను మన నాయకుడు జగన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇక కోటి సంతకాల కార్యక్రమం తుది దశకు చేరుకుంది. పార్టీ నాయక త్వమంతా కూడా ఈ నాలుగు రోజుల పాటు మీ ఫోకస్ అంతా దీనిపైనే ఉండాలి. ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలి. 15న జిల్లా కేంద్రం నుంచి పార్టీ కేంద్ర కార్యాల యానికి పంపే రోజు ర్యాలీలతో జిల్లా కేంద్రాలు హోరెత్తాలి. అనంతరం అక్కడి నుంచి కోటి సంతకాలు ఉన్న ప్రత్యేక వాహనాలను పార్టీ నాయకులు జెండా ఊపి ప్రారంభించాలి. 18 సాయంత్రం 4 గంటలకు గవర్నర్ ని జగన్ ముఖ్య మైన నాయకులు కలిసి అందజేస్తారు. ప్రతి ఒక్కరూ సొంత కార్యక్రమంలా భావించి ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా చర్చించుకునేంత స్థాయిలో విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాని"సజ్జల అన్నారు.

## తిరువనంతపురం కార్పొరేషన్‌లో NDA విజయం

మొదటిపేజీ తరువాయి

తిరువనంతపురం అభివద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బీజేపీ కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ నేతలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను తాను చాలాసార్లు ప్రశ్నించానని, వారి పాలన నుంచి ప్రజలు బయటపడాలని కోరుకున్నారని అన్నారు. ఈ ఫలితాలు కూడా అదే విషయాన్ని తెలియజేస్తున్నా యని ఆయన పేర్కొన్నారు.తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. మొత్తం 101 వార్డుల్లో బీజేపీ 50 స్థానాల్లో గెలుపొందగా, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు 2 స్థానాల్లో విజయం సాధించారు.

## మెస్సీకి క్షమాపణలు చెప్పిన మమతాబెనర్జీ

మొదటిపేజీ తరువాయి

ఈ దురదృష్టకర సంఘటనకు మెస్సీతోపాటు, క్రీడా ప్రియులందరికీ నేను హృదయపూర్వక క్షమాపణలు కోరుతున్నాను. ఈ ఘటనపై నేను జస్టిస్ (రిటైర్డ్) అధ్యక్షతన ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేస్తున్నాను. ఈ కమిటీలో ఆశిమ్ కుమార్ రే, ప్రధాన కార్యదర్శి, అదనపు ప్రధాన కార్యదర్శి, హోం అండ్ హిల్ వ్యవహారాల శాఖ సభ్యులున్నారు. ఈ కమిటీ సంఘటనపై వివరణా త్మక విచారణ నిర్వహించి, బాధ్యులను గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిరోధించడానికి చర్యలను సిఫార్సు చేస్తుంది.' అని ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు.

కాగా, స్టేడియంలోగందరగోళ పరిస్థితులు నెలకొనడంతో మెస్సీ టీమ్‌ను సొరంగం గుండా బయటకు పంపించారు. అతను మైదానంలో కేవలం ఐదు నిమిషాలు మాత్రమే ఉన్నాడు.

## కోల్‌కతాలో మెస్సీ ఈవెంట్ గందరగోళం... నిర్వాహకుడి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

అయితే, మెస్సీ చుట్టూ భద్రతా సిబ్బంది, ఇతర అతిథులు ఉండటంతో స్టాండ్స్‌లో ఉన్న వారికి అతను స్పష్టంగా కనిపించలేదు. దీంతో ఆగ్రహానికి గురైన ఫ్యాన్స్ కుర్చీలు, వాటర్ బాటిళ్లు విసరడంతో అక్క డ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పరిస్థితి అదుపు తప్పుతుండటంతో నిర్వాహకులు మెస్సీని హుటా హుటిన అక్కడి నుంచి తీసుకెళ్లారు. వాస్తవానికి మెస్సీ స్టేడియంలో ఒక రౌండ్ వేయాల్సి ఉ న్నా, గందరగోళం కారణంగా అది సాధ్యపడలేదు. అతను ఉదయం 11:15 గంటలకు వేదిక వద్దకు వచ్చి కేవలం 20 నిమిషాలు మాత్రమే ఉన్నారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, ప్రధాన నిర్వా హకుడైన శతద్రుదత్తను అరెస్ట్ చేశామని ఏడీజీ (శాంతిభద్రతలు)జావేద్ షమీమ్ ధృవీకరించారు.

# ఆలయాల పరిరక్షణ ,దేశ సంస్కృతి సాంప్రదాయ వారసత్వ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత







## శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి

ఆలయాల పరిరక్షణ,దేశ చారిత్రిక సాంస్కృతిక వారసత్వ సంపద మన జాతికి గుర్తింపును గౌరవాన్ని అందిస్తుందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి అనుగ్రహ భాషన చేశారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్య క్షేత్రం వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో కొండపై వెలసిన శ్రీ జ్వాలా నరసింహస్వామి వారికి ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉప్పలపాటి శ్రీహరి వారి సహచరులచే నూతనంగా నిర్మించిన ఘాట్ రోడ్డును శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారు శనివారం ఉదయం ప్రారంభించారు.

ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి స్వామి అనుగ్రహభాషన చేస్తూ ఆలయాల పవిత్రతను కాపాడుకోవడం దేశ చారిత్రక సాంస్కృతిక వారస త్వాన్ని కాపాడుకోవడం మన ప్రతి ఒక్కరి బాధ్య త అని వారసత్వ సంపద తో గుర్తింపు వస్తుందని అన్నారు. భగవంతుని అనుగ్రహం ఉంటేనే స్వామిని దర్శించుకోగలమని మన స్వంత ప్రయత్నం కన్నా స్వామి అనుగ్రహం తోనే ఆయన దర్శన భాగ్యం కలుగుతుంది అన్నారు. కృష్ణా నది ఒడ్డున ఎన్నో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు నరసింహ క్షేత్రాలు ఉన్నాయని స్వామి దర్శన భాగ్యం తమకు ఇన్నాళ్లకు కలిగిందని స్వామి అనుగ్రహం నేడు లభించిందని స్వామి దర్శన భాగ్యం కలిగిందన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తే భగవంతుడు సంతోషిస్తాడని కొండపైన వెలసిన జ్వాలానరసింహ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఘాట్ రోడ్డును ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. భగవంతుడు కొండపైన వెలవటంలోనూ ఆరోగ్య సూత్రాలు దాగున్నా యని మారిన జీవన వ్యవహార శైలితో అనారో గ్యాల పాలు అవుతున్నామని క్షేత్ర దర్శనాలతో ఎన్నో ప్రయో జనాలు కలుగుతాయని అన్నారు. భారతదేశం ఎన్నో చారిత్రాత్మక ప్రదేశాలకు ఆలయాలకు పెట్టింది పేరని కానీ చారిత్రాత్మక సంపదను మరింత ప్రాచుర్యంలోకి తేవడంలో మనదే శంలో అంత ప్రాధాన్యత ఇవ్వటం లేదని అన్నారు. చరిత్ర ఎంత పాతదైతే ప్రాధాన్యం అంత గొప్పదని అన్నారు.

నరసింహ స్వామి వారి అవతార విశిష్టత ప్రాశస్తం గుర్చి జీయర్ స్వామి అనుగ్రహ భాషణ చేస్తూ దేవుడు ఎక్కడ ఉన్నాడు ఉంటే కనిపించడు అనేవారికి భగవం తుడు తాను ఎక్కడైనా ఉంటాను అని నరసింహ అవతారంలో లోకానికి చాటి చెప్పారని అన్నారు. మనం భగవంతుని ఏ రూపాన ఎలా ధ్యానిస్తే ఆ రూపాన అలా అనుగ్రహిస్తారని అన్నారు. ఆలయాలలో బ్రహ్మోత్స వాలు పవిత్రోత్సవాలు అధ్యయనోత్సవాలను జరిపించడంలోని విశిష్టతలను చిన్న జీయర్ స్వామి వారు వివరించారు. జ్వాలా నరసింహస్వామి వారి కొండపై ఘాట్ రోడ్డు ప్రారంభ సందర్భంగా చిన్న జీయర్ స్వామి వారు, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ నేతలు మొక్కను నాటారు, వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి క్యాలెండర్ను చిన్న జీయర్ స్వామి వారు లాంచనంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్ర మంలో శాసనసభ్యులు శ్రీరామ్ రాజగో పాల్, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ షణ్ముగం, ఆలయ కార్యాల నిర్వహణ అధికారి కానూరి సురేష్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వెలగపూడి లక్ష్మణ ఇందిరా దత్తు తరపున కెసిపి సిమెంట్స్ రాంప్రసాద్, ప్రముఖులు వెలమాటి చంద్రమౌళి, ఘాట్ రోడ్ నిర్మాణ దాతలు డాక్టర్ ఉప్పలపాటి శ్రీహరి తదితర ప్రముఖులు, నందిగామ ఏసిపి తిలక్, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు , ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వేదాద్రి జ్వాల నరసింహ స్వామి వారి ఘాట్ రోడ్డున ప్రారంభించిన త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ , ప్రముఖులు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో కొండపై స్వయంభు జ్వాలా నరసింహస్వామి వారి ఆలయానికి నూతనంగా నిర్మించిన ఘాట్ రోడ్ మరియు రాజగోపురం లను శ్రీ శ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారు ప్రారంభించారు. శనివారం ఉదయం డాక్టర్ ఉప్పలపాటి శ్రీహరి మరియు వారి సహచరుల సహకారంతో నూతనంగా నిర్మించిన ఘాట్ రోడ్డును శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు ఘాట్ రోడ్డును రాజగోపురాన్ని వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహస్వామివారికి ఆలయ విచ్చేసిన చిన్న జీయర్ స్వామివారికి అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ వెలగపూడి ఇందిరా దత్తు వారి తరపున కెసిపి సిమెంట్ రాంప్రసాద్ మరియు



కెసిపి సిమెంట్స్ అధికారుల బృందం వారు చిన్న జీయర్ స్వామి వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారిని చిన్న జీయర్ స్వామి వారు దర్శించుకున్నరు . ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి జ్ఞాపికను శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ఆలయ అధికారులు చిన్న జీయర్ స్వామి వారికి అందించారు . చిన్న జీయర్ స్వామి వారు మాట్లాడుతూ వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి క్షేత్ర దర్శనం ఇదే తొలిసారి అని స్వామి దర్శనానికి ఇప్పటికీ స్వామి అనుగ్రహం అయిందని అన్నారు. ఎంతో చారిత్రక ప్రాశస్తం గల యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ షణ్ముగం, నందిగామ ఏసిపి తిలక్, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక భద్రతరా చర్యలను చేపట్టారు.దేవదాయ శాఖ అధికారులు, కెసిపి సిమెంట్స్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను అన్నీ విధాలుగా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం



చేనేత కార్మికులను అన్నీ విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.శనివారం నారాయణవనం లోని పద్మశాలి కళ్యాణ మండపం లో చేనేత కార్మికులకు మగ్గాలు, ఇతర పరికరాలను జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో మొత్తం 171 మంది చేనేత కార్మికులకు మగ్గాలు ఇతర పరికరాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.గతనెల చేనేత కార్మికులకు వరదసాయంగా బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసిన సంగతిని ఎమ్మెల్యే గుర్తు చేశారు.అలాగే మర మగ్గాలకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి పథకాలతో చేనేత రంగం అభ్యున్నతికి తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, చేనేత కార్మికులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## దోమ కాటు వలన వచ్చే వ్యాధులపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం

పెద్ద దోర్నాల ప్రజా భూమి



ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోని పరిసరాలను పరిశీలించి.నిల్వ ఉన్న నీటి గుంటలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది.గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోజరిగిన కార్యక్రమం ప్రిన్సిపాల్ నూరుజహాన్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ పఠాన్ హబీబ్ ఖాన్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల పరిసర ప్రాంతాలలోనీ గుంటలలో నీరు నిల్వ ఉండటంతో నీటి పైన దోమలు చేరి దోమ కాటుకు వివిధ రకాల వ్యాధులు వస్తాయని అన్నారు.దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ ను వాడాలన్నారు.విద్యార్థుల గదికి రెండు దోమతెరలను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.నీరు నిల్వ లేకుండా శాశ్వత పరిష్కారం కొరకు ఉన్నత అధికారులకు దరఖాస్తు చేయమని ప్రిన్సిపాల్ నూరుజహాన్ కోరారు. విద్యార్థులకు దోమతెరలను సరఫరా చేయాలనిదోర్నాల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కందుల ఇజ్రాయేల్ ను ఆదేశించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యము అన్నారు. ఆరోగ్యంగా ఉంటే శ్రద్ధగా చదువుకోవచ్చు అన్నారు.దోర్నాల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కందుల ఇజ్రాయేల్ మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు వస్తాయని,వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.దోమలు పుట్టకుండా,కుట్టకుండ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.దోమలుకు ట్టకుండా ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా దోమతెరలు వాడాలన్నారు. విద్యార్థులకు దోమతెరలు సరఫరాచేసేందుకు పై అధికారులతో మాట్లాడి దోమతెరలు సరఫరా చేయుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ఫ్రైడే డ్రై డే పాటించాలని,వారానికి ఒక శుక్రవారం రోజు నీళ్లు నిల్వ ఉన్న డ్రమ్ములు,తొట్లలో ఉన్న నీరు పారబోసి శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరిసరాలలో నిల్వ ఉన్న నీటిలో ఆల్స్ బాల్ వేయడం జరిగింది అన్నారు.విద్యార్థులకు దోమల ద్వారా వచ్చే వ్యాధులు ఎలా వస్తాయి,లక్షణాలు,జాగ్రత్తలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు ఎం సి హెచ్ కాశిరెడ్డి మాట్లాడుతూ



గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల పరిసరాల లోపల ఉన్న నీటిని, బయట ఉన్న నీటిని అయిన ముక్కల ఎస్సీ పాలెం సమీపంలో ఉన్న చెక్ డ్యాం కాలువలోకి పైప్ లైన్ ద్వారా ఏర్పాటు చేసి నీటిని తరలించవచ్చు అన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో నీరు నిల్వ ఉంటే దోమలు అధికంగా చేరి దోమ కాటువలన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వ్యాధులు సోకుతాయని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు అన్నారు. దోమల నివారణ పరిష్కారానికి నీటిని బయటికి పంపాలని విద్యార్థులు కోరుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఉన్న నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగిస్తే విద్యార్థులకు ఎలాంటి వ్యాధులు రావని విద్యార్థులు తెలిపారు అన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ నూరుజహాన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్పులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.విద్యార్థులు పరిశుభ్రంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మనము పరిశుభ్రంగా ఉంటే మనకు ఎలాంటి వ్యాధులు రావని అన్నారు.పాఠశాల లోపల, బయట నిల్వ ఉన్న నీటిని తొలగించాలని అధికారులను కోరారు.ఈకార్యక్రమంలో చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ. పఠాన్ హబీబ్ ఖాన్,దోర్నాల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కందుల ఇజ్రాయేల్ ఎం కాశిరెడ్డి ప్రిన్సిపాల్ నూరుజహాన్ ప్రెసికిల్ల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి పత్ని జగన్మాత ఈశ్వర దేవి ఆరాధన మహోత్సవం



పెద్ద దోర్నాల ప్రజా భూమి

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం,దోర్నాల్లో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతం, గణపతి పూజ పుణ్యావాచనము మండప ఆరాధన ఈశ్వర దేవికి కుంకుమార్చనలు12 మహానివేదన, మంత్రపుష్ప,నిరాజనాలు జరిగినవి.అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం అర్చకులు మునగంటి మల్లికార్జున చారి జగన్మాత ఈశ్వర దేవి236వ ఆరాధన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి సేవ సంఘం పెద్ద దోర్నాల పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణకు రండి కదలి రండి

బీజేపీ మాజీ అధ్యక్షుడు సురవరం వీరారెడ్డి



పెద్ద దోర్నాల ప్రజాభూమి

అటల్ మోడీ సుపరిపాలన బస్సుయాత్రలో భాగంగాఈ నెల15 వ తేదీన సోమవారం ఒంగోలు పట్టణములోమాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పెయి భారత రత్న బిరుదాంకితులు ఆయన విగ్రహావిష్కరణ కలదు.ఈ సందర్భంగా పెద్ద దోర్నాల మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు సురవరం వీరారెడ్డి మాట్లాడుతూ భారతరత్న యుగపురుషుడు మన అభిమాన నేత,భారత మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజే పెయి100వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న విగ్రహావిష్కరణ,బహిరంగ సభ జరుగుతుంది. పెద్ద దోర్నాల మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఒంగోలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలు

పెద్ద దోర్నాల ప్రజా భూమి

. పెద్ద దోర్నాల మండలం, దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల,దోర్నాల నందు శనివారం 6వ తరగతి ప్రవేశము కొరకు నవోదయ ప్రవేశ పరీక్ష జరిగిదని మండల విద్యాశాఖధికారి బి.మస్తాన్ నాయక్ తెలియజేయడం జరిగింది. పరీక్ష కొరకు మొత్తం240 మంది విద్యార్థులకు గాను 143మంది విద్యార్థులు హాజరువగా97 మంది విద్యార్థులు గైర్హాజరావడం జరిగింది.పరీక్షకుచీఫ్ సూపరింటెండెంట్ గా దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు శ్యాం ప్రసన్నాతంజలి వ్యవహరించడం జరిగింది.

## ఘనంగా క్రిస్మస్ సంబరాలు



పెద్ద దోర్నాల ప్రజాభూమి

దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్ ఘనముగా దేవునికి మహిమకరముగా జరిగింది. ముఖ్య వర్తమానికులుగా మార్కాపురంఅపోస్తులు మంచాఏలియా క్రిస్మస్ సందేశం అందించడం జరిగింది.దేవునితోఉన్న మంచి సంబంధాన్ని మానవుడు తన అవిధేయత ద్వారా కోల్పోయి ఉండగా దేవునికి నరులకును మధ్యవర్తిగా యేసుక్రీస్తు ఈలోకానికి వచ్చి రక్షణ అందించి నిత్యజీవానికి సత్యమార్గమును ఏర్పాటు చేశారని మంచా ఏలీయా ప్రబోధించారు. విశిష్ట అతిథిగా హైదరాబాద్ మహానగరం రెవరెండ్ జినుకూటి జాన్ బాబు మాట్లాడుతూ చీకటి అనగా పాపములోఉన్న ప్రజలను వెలుగు సంబంధులుగామార్చుట కొరకై యేసుక్రీస్తు ఈ లోకానికి వెలుగుగా వచ్చాడని,ప్రజలందరూ వెలుగు మార్గమైన ఏసుక్రీస్తు అడుగుజాడల్లో నడవాలని ఒకరి యెడల మరి ఒకరు ప్రేమ కలిగి ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలియజేసి క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగింది.ఈ గ్రాండ్ క్రిస్మస్ లోజీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ గుర్రం శేఖర్ మాట్లాడుతూ మంచితనం,నీతి ,సత్యమును కలిగి జీవించాలని తెలియజేయడం జరిగింది. దోర్నాల మండల సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్.షేక్షావలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుగుచున్న గ్రాండ్ క్రిస్మస్ లో పాల్గొనడం నాకు ఎంతగానో సంతోషమని, అందరూ యేసుక్రీస్తు వలే ప్రేమ కలిగి ఇతరులను అవసరతల్లో పట్టించుకోవాలని ముందుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ లోఉన్న సేవకులను ప్రేమించి అతిథులుగా విచ్చేసిన సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ సింగా రాజేష్ దోర్నాల టౌన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ చాట్ల గంగయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు అందించి ఇద్దరు సహోదరులు రాజేష్,గంగయ్య యూనియన్ లోని సేవకులను ప్రేమించి నూతన వస్త్రములను బహుకరించడం జరిగింది. గ్రాండ్ క్రిస్మస్ లోపాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు పూర్ణ కంటి జేమ్స్,గౌరవ అధ్యక్షులు రెవరెండ్ వై.ఇజ్రాయెల్,వైస్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్,సెక్రెటరీ సింగా ఏసన్న ,జాయింట్ సెక్రెటరీ ఎలకపాటి రంజిత్ రాజ్ ట్రెజరర్ ఎలకపాటి ప్రేమన్న, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సింగా యేసుదానం, మేడిపల్లి అశోక్ కుమార్,దుండి డేవిడ్ రాజ్,సింగా నాగరాజు,రెవరెండ్ రూబెన్,పాస్టర్ బి.యన్ అగస్టిన్ యూనియన్ సేవకులు అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొనడం జరిగింది.



## మతాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### -శాసనసభ్యులు బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

మతాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి స్థానిక రైస్ మిల్ గ్రౌండ్‌లో గ్రేస్ మందిర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"క్రిస్మస్ పర్వదినం ప్రేమ, శాంతి, సేవా భావాలకు ప్రతీక. మన సమాజంలో అన్ని మతాలకు సమాన గౌరవం, ప్రతి ఒక్కరి భద్రతు అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం" అని తెలిపారు.అలాగే యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు, కరోల్స్, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, ఎమ్మెల్యే క్రిస్మస్ ట్రీ వెలిగించి, పాల్గొన్న పిల్లలను అభినందించారు.స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు ఎజ్రా శాస్త్రి, పేరాబత్తుల ధనంజయ, చుట్టూ పక్కల గ్రామాల నుండి వచ్చిన గ్రేస్ మందిర్ సభ్యులు పాల్గొన్నారు.

## మాలల అందర్నీ ఒకే తాటి పైకి తీసుకుని రావాలి

### -ఉభయ గోదావరి జిల్లాల జేఏసీ తీర్మానం






ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలల అందరిని ఒకేతాటిపైకి తీసుకురావడానికి కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఉభయగోదావరి జిల్లాల జేఏసీ కమిటీ సభ్యులు సాయిక ృష్ణ,మధు అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించి మాలలోని అన్ని సంఘాలన్నిటిని ఒకే వేదికపై తీసుకొని వచ్చి మాలపై జరుగుతున్న వాటికి కమిటీలు వేస్తున్నట్లు జిల్లా నాయకులు మధు, సాయి కృష్ణచెప్పారు.జరుగుతున్న అన్యాలపై ఒక కార్య శరణ చేయాలని జేఏసీ గా ఏర్పాటుచేసి. సి డబ్ల్యూ. సి. నెంబర్లుగా ఒక్కొక్క నియోజకవర్గనుంచి డివిజన్ నుంచి కూడా నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జంగారెడ్డిగూ డెం డివిజన్ నుంచి. కే. రాజ్ కుమార్ ని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పి దుర్గారావు, మెండం భాస్కర్ రావు పాల్గొన్నారు.

## భవానీల ఇరుముడుల కార్యక్రమంలో పాల్గొన్న రామిశెట్టి సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి-ముదినేపల్లి

ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ మండలంలోని గురజ గ్రామంలో జిల్లా సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ పేర్ని పృథ్వి భవాని ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు వీరితో పాటు రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ,కూనపరెడ్డి సత్యనారాయణ పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్, మరీదు వసంతరావు, పుట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా 2వ రోజు హేలాపురి బాలోత్సవం

- బాల బాలికల్లో జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించాలి.
- ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి.

ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు

విద్యార్థుల్లో కులాలు, మతాలు ప్రాంతాలకు అతీతంగా జాతీయ సమైక్యతా భావాన్ని బాలోత్సవాలు పెంపొందిస్తాయని ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ పిడియఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి అన్నారు.శనివారం స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ విద్యా సంస్థల ఆవరణలో డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ప్రాంగణంలో హేలాపురి బాలోత్సవం ఆవరణలో 2వ రోజు అత్యంత ఉత్సాహ పూరితమైన వాతావరణంలో ఉత్సాహంగా... ఉల్లాసంగా కొనసాగింది. 2వ రోజు ప్రారంభ సభకు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి దేవర కొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోపిమూర్తి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులను యంత్రాలుగా మర మనుసులుగా మార్చే విద్యా విధానం కొనసాగుతుందని చెప్పారు. విద్యార్థుల్లో సాంస్కృతిక జీవనం, సోదర భావం, సమానత్వం వంటి అంశాలను నేటి విద్యా వ్యవస్థ విస్మరించిందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను కళా నైపుణ్యాలను, శాస్త్ర సాంకేతిక ఆలోచన విధానాన్ని పెంపొందించే విద్యా వ్యవస్థ ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. బాలోత్సవం ప్రత్యామ్నాయ వేదికను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హేలాపురి బాలోత్సవం కార్యనిర్వహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ కొత్తగూడెంలో ప్రారంభమైన బాలోత్సవం రాష్ట్రవ్యాప్తంగా 45 కేంద్రాలలో దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. విద్యార్థులను పరిపూర్ణ పౌరులుగా తీర్చిదిద్దడంలో బాలోత్సవం కృషి ఎనలేనిదన్నారు. గత ఆరేళ్లుగా హేలాపురి బాలోత్సవాన్ని వేలాదిమంది విద్యార్థులతో నిర్వహించడం ద్వారా ఇతర ప్రాంతాలకు



హేలాపురి బాలోత్సవం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు సెట్ వెల్ సీఈఓ కె.ఎస్ ప్రభాకర్, బాలోత్సవం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు,అకడమిక్ అంశాల సమన్వయకర్త ఎస్.కె.ముస్తఫా అలీ, మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కోనేరు సురేష్ బాబు, ఎన్జీవో అసోసియేషన్ పూర్వ జిల్లా అధ్యక్షులు లాం విద్యాసాగర్, ఎయిర్ ఇండస్ట్రీస్ చైర్మన్ కె. కె.కుమార్ గుప్త,జి.ఎస్. ప్రసాద్,డాక్టర్ బి.సుబ్బారావు,కె.అబ్రహం,సూర్య గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ చామర్తి కృష్ణారావు,అప్పుస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడియాల విజయలక్ష్మి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రవికుమార్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు అన్నే వెంకటేశ్వరరావు విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎ. రవి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ గూడెం గ్రామంలో పెదపాడు పోలీసులు “పల్లెనిద్ర” కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు



ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ ఆదేశాలపై పెదవేగి ఇన్‌స్పెక్టర్ సి.హచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పెదపాడు ఎస్ఐ కట్టా శారద సతీష్ సిబ్బందితో పెదపాడు మండలం వడ్డీ గూడెం గ్రామంలో “పల్లె నిద్ర” కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ ప్రజలతో నేరుగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో తలెత్తే చిన్నచిన్న సమస్యలను గ్రామ పెద్దల సహకారంతో పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై శారద సతీష్ మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా, మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని, మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. ‘పల్లెనిద్ర’ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువై, భద్రతాపరమైన అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.ప్రజల యొక్క ఆరోగ్యానికి, వాతావరణ కాలుష్యానికి, కారణమైనటువంటి కోడి వ్యర్థాలను చేపల చెరువులలో వేయకూడదని అలా ఎవరైనా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, ఎవరైనా కోడి వ్యర్థాలను రవాణా చేసిన చేపల చెరువులలో కలిపిన వారి యొక్క సమాచారాన్ని వారి యొక్క నెంబర్ 9440796637 కు గాని డయల్ 112 కు సమాచారం అందించాలని తెలిపారు.

## పౌష్టిక ఆహారం పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

హెచ్ ఐ వి బాధిత బాలలకు పౌష్టికాహారం స్థానిక మానవతా సంస్థ ద్వారా అందజేశారు. స్థానిక కొత్తపేట అర్బన్ హెల్త్ సెంటర్ లో దాత అత్తోట రవికుమార్ (వేదా విద్యా సంస్థలు, తాటిపాక) ఆర్థిక సహాయంతో పోషకాహారం అందచేశారు. ఈ సందర్భంగా దాత రవి మాట్లాడుతూ మానవత స్వఛ్ఛంద సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు నిరుపేదలకి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలకు తన తోడ్పాటును అందజేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ కమిటీ డైరెక్టర్ ముత్యాల శ్రీనివాస్, కార్యదర్శి శ్రీవాత్సవ ప్రదీప్, సభ్యులు బో ళ్ల శ్రీనివాస్, గుడాల హరిబాబు, ఆరిమిల్లి సురేష్, చిలుకూరి భీమన్న,గుబ్బల ఫౌండేషన్ చైర్మన్ గుబ్బల ప్రసాద్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ముందుగానే పూర్తయిన రైల్వే గేట్ మరమ్మతులు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు రైల్వే గేట్ మరమతుల పని ఒక రోజు ముందుగానే పూర్తయింది. ఈ నెల 9వ తేదీ నుంచి రైల్వే గేట్ మరమతుల పనులు ప్రారంభించారు. అయితే 14వ తేదీ వరకు పనులు ఉంటాయని అంతవరకు గేటు మూసేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. బైపాస్ రోడ్డు మీదుగా తరలి వెళ్లాలని రైల్వే అధికారులు ప్రకటించారు. అయితే ఒక రోజు ముందుగానే అనగా 13వ తేదీ సాయంత్రానికే మరమత్ పనులు పూర్తి చేశారు. దీంతో 13వ తేదీ సాయంత్రం నుంచి రాకపోకలు ప్రారంభించారు.

## కూచిపూడి గ్రామంలో ఏడుగురు పేకాట రాయుళ్ళు అరెస్టు.

ప్రజాభూమి ప్రతినిధి-పెదవేగి



జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్ ఆదేశాల మేరకు, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యల భాగంగా పెదవేగి సీఐ శ్రీ సిహెచ్. రాజశేఖరకి రాబడిన సమాచారం పై ఎస్ఐ హరి గోపాల్, మండలంలోని కూచిపూడి గ్రామములో పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు.ఈ దాడిలో 07 గురు వ్యక్తులు పేకాట ఆడుతున్న వారిని, అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి మొత్తం రూ. 32,000 నగదును స్వాధీనం చేసుకొని సదరు సంఘటనపై పెదవేగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పెదవేగి ఎస్ఐ హరి గోపాల్,మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నివారణ కొరకు మారుమూల ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు, పేకాట కోడి పందాలు ప్రజల జీవితాలపై దుష్ఫలితాలు కలిగిస్తాయి అని, మద్యం అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారు. ఎవరు ఈ తరహా చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడినా, వారి పై కఠిన చర్యలు తప్పవు. గ్రామీణ ప్రజలు తమ భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలి అని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించే వారి యొక్క సమాచారాన్ని డయల్ 112 ఈ కు గాని దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా పెదవేగి ఎస్ఐ తెలిపారు.

## అల్లూరు లో బాధిత కుటుంబానికి పది వేలు అందించిన శోభనాద్రి చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి-మదనపల్లి



ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామంలో షార్ట్ సర్క్యులేషన్ అయినా బాధిత కుటుంబానికి ముదినేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చల్లగోళ్ళ శోభనాద్రి చౌదరి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దావు నాగరాజు బొంగు రవికుమార్ నీలిపల్లి సన్యాసిరావు దాసరి శ్రీను సింగరాతి సత్యనారాయణ గంగుల శ్రీరా ములు పత్తి శివశంకర్ భాను శ్రీను శివ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నల్లజర్ల శ్రీ చైతన్య విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శన

### రెండో దశకు 179 మంది విద్యార్థులు అర్హత.

నల్లజర్ల

ప్రతి ఏటా భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా మరియు సవాలుగా నిర్వహించే ఐ.ఎన్.టి.ఎస్.ఓ. ( ఐ ఎన్ టి ఎస్ ఓ - ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపిడ్ ) పోటీ పరీక్షలలో నల్లజర్ల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఐ.ఎన్.టి.ఎస్.ఓ. మొదటి దశలో జరిగిన పోటీ పరీక్షలలో వివిధ విభాగాలలో (సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్, రీజనింగ్) 179 మంది విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి, రెండో దశకు ఘనంగా అర్హత సాధించారు. ఈ విజయం పట్ల పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల విజయ పండుగ జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సంస్థ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ, “విద్యార్థులు తమ తమ ప్రతిభను కనబర్చడానికి అహర్నిశలు కష్టపడ్డ దానికి ఫలితంగానే ఈ మెరుగైన ఫలితాలు వచ్చాయి,” అని అన్నారు. “ఈ విజయం కేవలం విద్యార్థుల కష్టం మాత్రమే కాదు, తల్లిదండ్రుల ప్రోత్సాహం, మరియు ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణకు నిదర్శనం. జాతీయ స్థాయిలో ఇంత మంది విద్యార్థులు మొదటి దశను విజయవంతంగా పూర్తి చేయడం మాకు చాలా గర్వకారణం,” అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల రీజినల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ, “శ్రీ చైతన్య విద్యా విధానంలో పోటీపరీక్షలు చాలా కీలకమైన పాత్ర పోషిస్తాయి. సాధారణ పాఠ్యాంశాలతో పాటు, ఈ పోటీ పరీక్షలకు ఇచ్చే శిక్షణ విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా జ్ఞానాన్ని అందిస్తుంది,” అని వివరించారు. “ఈ పోటీ పరీక్షలు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు మరియు ఉన్నత విద్యా సంస్థల్లో సీట్లు సాధించడానికి ఎంతగానో దోహదపడతాయి. చిన్న వయస్సు నుంచే వారికి పోటీ ప్రపంచాన్ని పరిచయం చేయడమే మా లక్ష్యం,” అని పేర్కొన్నారు.శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏ.జి.యమ్. సుంకర పార్థసారథి మాట్లాడుతూ, “మా సంస్థలో ప్రతి విద్యార్థి యొక్క సామర్థ్యాన్ని గుర్తించి, దానికనుగుణంగా వ్యక్తిగత శ్రద్ధతో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థులు తమ తమ స్థాయిని బట్టి పోటీ పరీక్షలకు దినదిన అభివృద్ధి చెందే



విధంగా ప్రత్యేక క్లాసులు, మాక్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది,” అని తెలిపారు. విద్యార్థుల్లోని ఆలోచనా శక్తిని, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని ఈ శిక్షణ మెరుగు పరుస్తుందని ఆయన అన్నారు.సంస్థల హై స్కూల్ కోఆర్డినేటర్ రామారావు మాట్లాడుతూ, చిన్న వయస్సు నుండే పోటీ పరీక్షలకు తర్ఫీదు నిచ్చే శ్రీ చైతన్య విద్యా వ్యవస్థ, విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందిస్తుందని, ఇది వారి భవిష్యత్ విజయాలకు పునాది అవుతుందని తెలియజేశారు.

చివరగా, విద్యార్థులు సాధించిన విజయాలకు సంస్థల ప్రైమరీ ఇన్చార్జ్ కవిత ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, రెండో దశకు అర్హత సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు సంస్థ తరపున ప్రశంసాపత్రాలు అందజేసి, వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీన్ వెంకట్, ప్రైమరీ ఇంచార్జి శ్రీమతి సోని, ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఇంఛార్జీలు శేఖర్, శ్రీమతి ప్రసన్నలక్ష్మి లతోపాటు ఉపాధ్యాయ, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రశంసించారు.

## ఇంద్రకీలాద్రి కి పయనమైన భవానీలు.



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో కొంతమంది గ్రామస్తులు భవానీ దీక్ష స్వీకరించారు.40 రోజులు పైగా అక్కుంటిత దీక్ష పాటించి, రోజు చన్నీటి స్నానం, నేల మీద పడక భక్తి శ్రద్ధలతో కఠోర దీక్షపూని ఆ దీక్ష విరమణ కై కొండకు బయలుదేరిన స్వాముల ఇరుముడులతో కనకదుర్గమ్మ ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మాల ధారణ ధరించిన స్వాముల బంధు వర్గం, స్నేహితులు , గ్రామస్తుల నడుమ భవానీల ఇరుముల కార్యక్రమం పూర్తయింది. అనంతరం అమ్మవారి ఆలయంలో భిక్ష స్వీకరించి, దీక్ష విరమణ పై విజయవాడ పైనమయ్యారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ బయలుదేరారు.మాల ధరించిన భవానీలతో గ్రామంలో ఉన్న కొంతమంది భక్తులు విజయవాడ పైనమయ్యారు. ఈ రాత్రి విజయవాడ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని, ప్రదక్షణ పూర్తయిన తర్వాత మాల విరమణ కార్యక్రమం ఉంటుందని భవానీ భక్తుల పేర్కొన్నారు. వసంతవాడ గ్రామం నుంచి 100 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి దుర్గేష్

- ఎన్ హెచ్ 5 నుండి చివటం వెళ్లే ప్రధాన రహదారి సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్
- త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశం
- త్వరలోనే నిడదవోలు నుండి పెరవలి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ

**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం ఎన్ హెచ్ 5 నుండి చివటం వెళ్లే ప్రధాన రహదారి సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా పరిశీలించారు.రూ. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దాన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు, వాహనదారులకు అందుబాటులో తీసుకురావాలని అధికారులకు సూచించారు. రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రహదారిని 6 మీటర్ల వెడల్పు చేయాలని, అడ్డుగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగించాలని ప్రజల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు ఎన్ హెచ్ 5 నుండి చివటం లోని గమని టెక్స్ టైల్ వరకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం



ఖజానాను ఖాళీ చేసి వెళ్ళిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ కూడా అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదన్నారు. త్వరలోనే నిడదవోలు నుండి పెరవలి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పే స్పీడ్ ఆఫ్ డూ యింగ్ బిజినెస్ తమ విధానమని, దాని ప్రకారం అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు.

## సౌత్ ఇండియా కు సెలెక్ట్ అయిన ఆదిత్య రామ్



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

ఆంధ్ర యూనివర్సిటీ వైజాగ్ లోజరిగిన షటిల్ బాడ్మింటన్ ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్ యూనివర్సిటీ సెలెక్షన్స్ లో బొంతు ఆదిత్య రామ్ ఆంధ్రాయూనివర్సిటీ టీం తరపున సౌత్ జోన్ (సౌత్ ఇండియా)కి సెలెక్ట్ అవ్వటం జరిగిందని తెలిపారు, ఆదిత్య అమలాపురం నివాసి ఇతను వైజాగ్ బుల్లియ కాలేజీలో బీబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. వచ్చే సంవత్సరం జనవరిలో కే ఎల్ యు యూనివర్సిటీ విజయవాడ లో జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటిస్ లో పాల్గొంటాడు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ ధాన్యం కొనుగోలుపై క్షేత్రస్థాయి పర్యటన

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ శనివారం ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరుపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ముందుగా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ మరియు ఇతర అధికారులు ఆయనకు ముమ్మిడివరంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజుపాలెం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరుపై సదరు సిబ్బందిని వివరాలు అడిగి స్వయంగా ఒక రైతు వద్ద ఆయన సమక్షంలో ధాన్యం కొనుగోలు చేయించినారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన కొందరు రైతులు రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం అమ్మిన 24 గంటల లోపే తమ ఖాతాలోకి డబ్బులు వేశారని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినారు. అక్కడ నుండి రేషన్ షాపులకు రేషన్ పంపించే మండల స్థాయి స్టాక్ పాయింట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం



అనాతవరం రైతు సేవా కేంద్రం పరిశీలించి నేరుగా జాయింట్ కలెక్టర్ వారిని కలిశారు. అనంతరం స్థానిక కాటన్ అతిథి గృహమందు మీడియా సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ నాయకులు ఆయనను కలిశారు. అనంతరం కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ధాన్యం కొనుగోలు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించారు. అక్కడి నుండి రావులపాలెం చేరుకుని ఈతకోట బఫర్ గోదామును పరిశీలించినారు. అనంతరం రామచంద్రపురం మండలం తోటపేటలో ఒక రైతు సేవా కేంద్రాన్ని మరియు దగ్గరలో ఒక రైస్ మిల్లును సందర్శించి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పి శ్రీని వాసరావు, అధికారులు బాలాజీ రామ్, సృజన, జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. సందర్శించిన ప్రతిచోట సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మహిళల పక్షపాతి కూటమి ప్రభుత్వం.

- ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం గృహిణిలకు ఎంతో ప్రయోజనం...
- నూతన గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేసిన
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

ప్రధాన మంత్రి ఉజ్వల యెజన 3.0 ద్వారా మంజూరైన గ్యాస్ కనెక్షన్లను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శనివారం పంపిణి చేసారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరంలో పట్టణం లోని ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ద్వారా మంజూరైన నూతన గ్యాస్ కనెక్షన్లను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి, లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాలలో



500 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్ల మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సత్య ప్రభ తో పాటు గా కూటమి పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేపట్టారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతికి పాటు పడటం జరుగుతుందని అన్నారు.

మహిళా పక్షపాతి ప్రభుత్వం కూటమీ ప్రభుత్వమని ఆమె కొనియాడారు. నియోజకవర్గంలోని ఏ ఇంటిలో కూడా కట్టెల పొయ్య లేకుండా గ్యాస్ పొయ్య ఉండాలని లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి ఇంటికి ఉచితంగా ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ మహిళ అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం నడుస్తుందని తెలియజేయడానికి మహిళలకు ఉచిత బస్సు, డ్వాక్రా రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడం, మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు గ్యాస్ ఏజెన్సీ ల ద్వారా ఈ పథకం ద్వారా సుమారు రెండు వేల మంది లబ్ధిదారులకు అందించనున్నామని ఈ సందరేగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదీ చిన్న పరిశ్రమల శాఖల వైస్ చైర్మన్ కొమ్ములు కన్నబాబు, బొదిరెడ్డి గోపి, అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, జ్యోతుల పెదబాబు, అమరాది,వెంకట్రావు, పెంటకోట మోహన్ సూతి భూరయ్య, బస్సా ప్రసాద్, కోనాల వెంకటరమణ పెంద్ర శ్రీను, ఎండగుడి నాగబాబు, బుద్ధ ఈశ్వరరావు, అవసరాల సూరి ప్రకాష్ రావు, నూకతాటి ఈశ్వరుడు, అరక రాజు, జగతాపు సూరిబాబు, పల్ల గోపి, గట్టిం వెంకటరమణ, రెడ్డి రాజు, జొన్నాడ వీరబాబు, వైభోగుల సుబ్బారావు, మాగాపు వీరబాబు, కోరుకొండ నూకరాజు, తదితర కూటమిపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన భారతి పాఠశాలలో సప్తశక్తి సంగమం.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురంలో గల విజ్ఞాన భారతి పాఠశాలలో సప్తశక్తి సంగమం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆరాధి సాయికిరణ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా బి .పద్మావతి ,ఆర్ .రుక్మిణిని ఘనంగా సన్మానించారు. ఈసందరేగా సమాజంలో మహిళతో పాత్ర గురించి మహిళల యొక్క గొప్పతనం గురించి వివరించారు. ముఖ్య అతిథి మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి విచ్చేసారు.రుక్మిణి ముని , బి పద్మావతి , జయలక్ష్మి ,విజ్ఞాన భారతి పూర్వం అధ్యాపకులు మహిళా మాతృమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్ రూమ్‌లో వేకానంద హైస్కూల్ విద్యార్థిని మృతి

### కళ్ళు తిరిగి కుప్పకూలిన విద్యార్థిని సిరి



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం రత్నంపేటలో గల వివేకానంద హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని నల్లమిల్లి సిరి అకస్మికంగా మృతి చెందింది.ఈమేరకు శనివారం హైస్కూల్లో మొదటి పిరుడులో క్లాస్ రూమ్ నందు పాఠ్యాంశాలు చెబుతుండగా ఒక్కసారిగా సిరి బెంచి మీద నుండి కళ్ళు తిరిగి నేలపై కుప్పకూలింది.దీంతో సహస్ర విద్యార్థులు, ఉపాధ్యాయులు స్పందించి నేలమీద పడిపోయిన సిరిని లేపెందుకు ప్రయత్నం చేసారు అయితే విద్యార్థిని సిరిమాత్రం స్పందించకపోవడంతో హూటాహూటీన దగ్గరలోగల ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి నప్పటికే సిరి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. దీంతో విషయం తెలిసిన రామచంద్రపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**అత్యంత బాధాకరం : పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ**

రామచంద్రపురం పట్టణంలో వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న, పసలపూడి గ్రామానికి చెందిన నల్లమిల్లి వెంకటరెడ్డి, సుజాతల కుమార్తె నల్లమిల్లి సిరి పాఠశాల సమయంలోనే అనారోగ్య కారణంగా అకస్మాత్తుగా బెంచ్‌పై నుంచి నేలపై పడిపోవడంతో ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.స్కూల్ సమయంలోనే ఈ దురెటన చోటుచేసుకుందని, వెంటనే పాఠశాల యాజమాన్యం, సిబ్బంది విద్యార్థినిని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారని తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి, విద్యార్థిని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులోనే ఒక విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం సమాజానికే తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

**విద్యార్థులపై వత్తిడి కూడా ఒక కారణమే:**

నేటి విద్యా వ్యవస్థలో, ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, దాని ఫలితంగా ఇలాంటి విషాద సంఘటనలు జరుగుతున్నాయని సిద్దు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యంపై పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని బి. సిద్ధూ సూచించారు.మృతిచెందిన విద్యార్థిని నల్లమిల్లి సిరి కుటుంబాన్ని ప్రభుత్వం విధాలా ఆదుకోవాలని. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వము, విద్యాశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా హ్యాపీ క్లబ్ కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

రావులపాలెం - రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్‌లో ప్రైమరీ విద్యార్థుల కోసం న్యూ అడాప్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా హ్యాపీ క్లబ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జి. జగదీష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, ఇంటివద్ద తల్లిదండ్రులకు సహాయం చేయడం, చదువులపై శ్రద్ధ వహించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రీజనల్ ఇన్‌చార్జ్ ఎం.వి.ఎల్. నరేష్ విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌చార్జ్ జి. బేబీ కుమారి, డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ వై.ఎస్.ఎన్. మూర్తి, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ రాజేశ్వరి, ఎం. రాజు తదితరులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాడపల్లి వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

### -ఒక్కరోజు ఆదాయం రూ.55 లక్షలు

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



ఆత్రేయపురం - వాడపల్లి ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి శనివారం అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కరోజులోనే రూ.55 లక్షల ఆదాయం లభించినట్లు దేవస్థానం డిప్యూటీ కమిషనర్, ఈవో నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెల్లవారుజామున ఉదయం 3గంటలకు ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9 గంటల వరకు కొనసాగినట్లు తెలిపారు. ఈ రోజు 70 వేల మందికి పైగా భక్తులు స్వామివారి దర్శనం చేసుకోగా, 25 వేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు పేర్కొన్నారు. భక్తుల సౌక ర్యార్థం ప్రతి శనివారం కిమ్స్, బోలినేని ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తు న్నట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, సీనియర్ అసిస్టెంట్లు కుమార్, వర్మ, మనోజ్, జూనియర్ అసిస్టెంట్లు ప్రసాద్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వై. శ్రీనివాస్, నందీశ్వరుడు, ఏపుగంటి వెంకటేష్, సుబ్బారావు, తూము కాశి విశ్వనాథం, వెంకన్న, గ్రామస్తులు, అలాగే రావులపాలెం రూరల్ సీఐ సి. హెచ్ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్. రాము, పోలీసు సిబ్బంది పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశారు.

### తూర్పు కాపులను కేంద్రం ప్రభుత్వం

## ఓ బి సి రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేయాలి

### -ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ని కోరిన ఏలేశ్వరం తూర్పు కాపులు...



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

ఏలేశ్వరం నగర పంచాయతీకి చెందిన తూర్పు కాపులు తూర్పు కాపు సంఘాల నాయకులు ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి లోని టీడీపీ కార్యాలయంలో శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తూర్పు కాపులకు న్యాయ బద్ధంగా దక్కవలసిన ఓబీసీ రిజర్వేషన్లు ఇప్పటికీ పూర్తిగా అమలుకావడం లేదని, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకునేలా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సత్య ప్రభ ని కోరారు.తూర్పు కాపుల ప్రతినిధులు వివరించిన సమస్యలను ఎమ్మెల్యే సత్య ప్రభ శ్రద్ధ గా విన్నారు. ఏలేశ్వరం ప్రాంతంలో తూర్పు కాపులు ఐక్యంగా కొనసాగేందుకు అవసరమైన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, తూర్పు కాపుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద ృష్టికి తీసుకెళ్లి న్యాయమైన పరిష్కారం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు తూర్పు కాపు సంఘాల పెద్దలు కూడా పాల్గొన్నారు.

## ఉచ్చిలి శివారులో కోడిపందాల గుట్టు రట్టు

### -10 మంది అరెస్టు రూ.6 వేల నగదు, 40 కోడిపుంజులు స్వాధీనం



**ప్రజా భూమి ప్రతినిధి-ఆత్రేయపురం**

ఆత్రేయపురం మండలంలోని ఉచ్చిలి గ్రామ శివారులో అక్రమంగా కోడిపందాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ముఠాపై పోలీసులు మెరుపుదాడి చేశారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు రావులపాలెం రూరల్ సీఐహెచ్ విద్యాసాగర్ పర్యవేక్షణలో ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్.రాము, సిబ్బందితో కలిసి ఏటుగట్టు దిగువున దాడి నిర్వహించారు.ఈ దాడిలో కోడిపందాలకు ఏర్పాట్లు చేస్తున్న పది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.6 వేల నగదు, 40 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై ఎస్. రాము తెలిపారు.ప్రాంతంలో అక్రమ జూదాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను సహించబోమని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 14 డిసెంబర్ 2025


## కంటి జబ్బులపై జాగ్రత్తలు తీసుకోవాలి

### -235 మందికి వైద్య పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కంటి జబ్బులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కంటి వైద్య నిపుణులు యశస్వి, నేహా పేర్కొన్నారు. ట్రనిటీ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 235 మందికి కంటి పరీక్షలు నిర్వహించిన అందులో 105 మందికి ఆపరేషన్లు అవసరమైనట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ, కంటి జబ్బు బాధితులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య సేవలు పొందాలన్నారు. శరీరంలో కంటి భాగం ఎంతో సున్నితమైనదని, దాన్ని పరిరక్షించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య శిబిరం నిర్వాహకులు ఎన్.పీ. కుమార్ రాజా మాట్లాడుతూ, తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల రెండవ శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్లు ఎంపికైన వారిని బెంగళూరులోని శంకర్ నేత్రాలయం తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించడంతోపాటు అవసరమైన మందులను, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కంటి జబ్బులతో బాధపడుతున్న బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిడిపి నాయకులు జి.ఆర్.రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరానికి హాజరైన వారందరికీ భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఉషారాణి, క్యాంపు నిర్వహకులు నీల శివశంకర్, వాలంటీర్లు నరసింహమూర్తి, షమీం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

### -584 మంది హాజరు -658 మంది గైర్హాజరు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ఐదు కేంద్రాల్లో శనివారం నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, అజిజియా మున్సిపల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, నేతాజీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ముదిరెడ్డిపల్లి బాలుర ఉన్నత పాఠశాలల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎంజిఎం ఉన్నత పాఠశాలలో 264 మందికి గాను 165 మంది హాజరు కాగా 99 మంది హాజరు కాలేదు. అదే విధంగా అజీజియా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 264 మందికి గాను 151 మంది హాజరుకాగా 113 మంది గైర్హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 264 మందికి గాను 72 మంది హాజరు కాగా 192 మంది హాజరు కాలేదు. నేతాజీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 186 మందికి గాను 40 మంది హాజరు బాగా 146 మంది గైర్హాజరయ్యారు. దీనికి తోడు ముద్ధిరెడ్డిపల్లి బాలర ఉన్నత పాఠశాలలో 264 మందికి గాను 156 మంది హాజరుకాగా 108 మంది హాజరు కాలేదు. మొత్తం మీద ఐదు సెంటర్లకు కలిపి 1242 మందికి గాను 584 మంది హాజరుకాగా 658 మంది గైర్హాజరయ్యారు. హాజరైన విద్యార్థుల కంటే హాజరుకాని విద్యార్థుల సంఖ్యే ఎక్కువగా ఉంది. మహాత్మా గాంధీ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆర్డీఓ ఆనంద్ కుమార్ తనిఖీ చేయగా ఆయా పరీక్ష కేంద్రాలను డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్, మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మి తదితరులు తనిఖీ చేశారు.

## సీనియర్ రాకెట్బాల్ పోటీలను ప్రారంభించిన: ఎంపీ అంబిక

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి




శనివారం అనంతపురం జిల్లాలోని, బుక్కరాయ సముద్రంలో విజయభారతి బీడీ కాలేజ్ నందు 1వ జాతీయస్థాయి సీనియర్ రాకెట్బాల్ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ ఆంధ్రప్రదేశ్ రాకెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1వ జాతీయ స్థాయి పోటీలు నిర్వహించగా



రాకెట్ బాల్ ఇండియా ప్రధాన కార్య దర్శి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, అధ్యక్షులు షైక్ షాహీదా, టైక్వాండో సహ అధ్యక్షులు సెబస్టియన్ ఇచ్చేసారు. రాకెట్ ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ కి ట్రోఫీస్ స్పాన్సర్ చేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయుణమాట్లాడుతూ అనంతపూర్ జిల్లా, బుక్కరాయసముద్రంలో ఈ క్రీడా జరగడం చాలా ఆనందదాయకం, గర్వకారణంఅని అన్నారు. ఈవెంట్స్‌ని ప్రారంభించడం 11 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరు కావడం అనంతపురం జిల్లా గొప్పదనం అని తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ నిర్వహణ, మేనేజ్మెంట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి రాష్ట్రంలో స్పోర్ట్స్‌ను ప్రోత్సహించాలని తెలియజేశారు.

## కంచి సముద్రంలో ఘనంగా సీతారాముల రథోత్సవం

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలో కంచి సముద్రంలో సీతారాముల బ్రహ్మ రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ గోవిందావళి బ్రహ్మ చైతన్య స్వాముల వారి 11వ ఆరాధనోత్సవం ఘనంగా జరిగింది. అందులో భాగంగా శనివారం ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి విగ్రహాలకు అభిషేకార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక హెూమం, నవగ్రహ హెూమం, శ్రీరామ హెూమాలను నిర్వహించారు. సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రామనామ జపంతో సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా బ్రహ్మరథోత్సవం వరకు తీసుకువచ్చారు. విగ్రహాలను బ్రహ్మరథంపై కూర్చుండబెట్టి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం అశ్వర్థ కట్ట నుండి ప్రధాన వీధుల గుండా ముందుకు సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, గ్రీన్ పార్క్ నాగరాజు, నాగలింగారెడ్డి, శ్రీరామిరెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, సర్పంచ్ గంగ లక్ష్మమ్మ, శనివారమప్ప, లతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కాలబైరవస్వామి గ్రామోత్సవం

- ఆకట్టుకున్న చిన్నారుల కోలాటలు.. గురవయ్యల నృత్యాలు
- రథంపై విహరిస్తున్న కాలభైరవున్ని దర్శించుకున్న పుర ప్రజలు










ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలో శ్రీ కాలభైరవస్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా సాగింది. పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో శ్రీ మహాకాలభైరవాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం నుంచి స్వామి వారు రుద్రభైరవ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శునక వాహనంపై పుర్రెల హారాలతో, ఆయుధాలు ధరించి భీకరుడైన భైరవుడు చూసేందుకు ఒకింత భయం గొల్పేలా కనిపించారు. పూజారి ధనుంజయఆచారి స్వామి వారికి రుద్రభైరవ అలంకారం చేయడంతో పాటు మద్యం, గారెలు, ఇతర తినుబండారాలను నైవేద్యంగా సమర్పించారు. స్వామి రుద్రభైరవ అలంకారంలో ఉన్నందున పగటి పూట దర్శనం నిలిపివేశారు. సాయంత్రం సూర్యస్తమయం తరువాత స్వామి భీకురుడై దర్శనమిచ్చారు. ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఈ అలంకారంలోస్వామి వారి దర్శనం ఉంటుందని పూజారి ధనుంజయఆచారి తెలిపారు. గోదారంగనాథ మహిళా మండలి సభ్యులు శివుని పాటలకు కోలాటలతో న ృత్య ప్రదర్శన నిర్వహించారు. వారి న ృత్యాలు భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. శనివారం సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. కాలభైరవ ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన రథంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. రథం ముందు గురవయ్యలు నృత్యాలు, చిన్నారుల కోలాట ప్రదర్శనలు చేస్తూ ముందుకు సాగారు. ధర్మవరం పురవీధుల్లో కాలభైరవున్ని కీర్తిస్తూ.. వారు చేసిన నృత్యాలు అందర్నీ అందర్నీ అలరించాయి. రథం పై విహరిస్తున్న భైరవున్ని పుర ప్రజలు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం : ఎంపీ అంబిక

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి





ప్రభుత్వ ఆసుపత్రి అంటే భయపడే రోజుల పోయి సిబ్బంది మంచి సేవ చేయాలని, ఆసుపత్రిలో రోజురోజు అనేక వసతులు ఏర్పాటు చేస్తున్నామని, వీలైనంత ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మీనాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాటరింగ్ వెంకట రమణ 20 స్ట్రెచర్స్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇప్పటికే రాయలసీమలో అనంతపురం ఆసుపత్రిలో మదర్ మిల్క్ సెంటర్ ఏర్పాటు చేశారని, ప్రజల నుంచి మంచి ఆదరణ పెరుగుతున్నదని, పేషంట్ బంధువుల కొరకు విశ్రాంతి గదులు కడుతున్నామని, త్వరలో సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నామని, వైద్య విద్యార్థుల కొరకు సిఎస్ఆర్ కింద స్పెషల్ బస్సు ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. ఆసుపత్రికి 20 స్ట్రెచర్స్ అందచేయడం చాలా సంతోషమని, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ సభ్యులు రత్నమయ్య, నరసింహులు, హాస్పటల్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఆర్ఎంఓ హేమలత, ఏవో మల్లికార్జున, వివిధ విభాగాల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయ దుందుబి మోగిస్తాం

### -రూ.కోటి 40 లక్షలతో రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎంపీ అంబిక, ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి





అనంతపురం నగరంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. శనివారం రాంనగర్ పార్కు వద్ద 82 లక్షలతో సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. శ్రీకంఠం సర్కిల్ వద్ద 40లక్షల రూపాయలతో సిసి డ్రైన్ కు భూమి పూజ చేశారు. ఉమానగర్ 20 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు లోని ఎస్బిఐ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో నగరాన్ని నాశనం చేశారన్నారు. ఎక్కడ చూసినా రోడ్లు, డ్రైనేజీలు సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. ఒకటిన్నర ఏడాదిలోని కోట్ల రూపాయలతో అన్ని డివిజన్లోనూ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుదీరకాలంగా పెండింగ్ లో ఉన్న రుద్రంపేట రోడ్డు, రాంనగర్ 80 ఫీట్ రోడ్లను పూర్తి చేశామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందిస్తున్నారని గతంలో ఎప్పుడూ లేనివిధంగా నగరంలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారన్నారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి నగరాన్ని సుందరంగా మారుస్తామన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో నగరంలో దుందిబి మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్లో తలపడనున్న హిందూపురం, పరిగి జట్లు

### - అధికారుల ఆదేశాల మేరకు పెనుకొండలో ఫైనల్ మ్యాచ్ - మండల విద్యాశాఖ అధికారి గంగప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉపాధ్యాయులకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు పట్టణంలోని ఎంజీఎం మైదానం, రూరల్ మండల పరిధిలోని బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం ఉల్లాసంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్నలక్ష్మిలు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో పెనుకొండ జోన్ లోని 12 మండలాల్లో అమరాపురం, ఆగళి రెండు మండలాలు మినహా మిగిలిన 10 మండలాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు ఎంఈఓ గంగప్ప తెలిపారు. మహిళల త్రోబాల్ పోటీలలో 8 మండలాలకు గాను గుడిబండ మినహా 7 మండలాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు. త్రో బాల్ లో విజేతగా హిందూపురం జట్టు నిలిచిందన్నారు. దీంతోపాటు జోనల్ స్థాయికి హిందూపురం, పరిగి, మండలాలు ఎంపికైనట్లు వివరించారు. ఈ రెండు జట్లు అధికారుల సూచనల మేరకు ఈనెల 15వ తేదీ లేదా 16వ తేదీ పెనుకొండ పట్టణంలో జోనల్ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎంఈఓలు లక్ష్మీదేవి, శేషాచలం, పిడిలు లోకనాథ్, సురేష్, అమర్ తో పాటు మహిళా పీడీలు జోనల్ స్థాయిలో ఆయా మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజీమార్గం ఎంతో ఉత్తమం

### -జాతీయ మెగా లోక్ అదాలత్ లో 245 కేసులు పరిష్కారం -అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పోలీస్ స్టేషన్లు, న్యాయస్థానాల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురి కాకుండా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ఎంతో మంచిదని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. శనివారం సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, అదరపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మీ హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలతో కలిసి ఏడిజె జాతీయ మెగా లోక్ అదాలత్ ప్రారంభించారు. ఈ సందరగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, కక్షిదారుల ఇబ్బందులకు గురి కాకూడదన్న ఉద్దేశంతో జాతీయస్థాయి నుండి గ్రామస్థాయి వరకు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకొనేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నిబంధనల మేరకు రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న అన్ని రకాల కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఎలాంటి కక్షలు, కార్పణ్యాలకు అవకాశం లేకుండా రాజీమార్గంలో కేసులను ప్రశాంత వాతావరణంలో పరిష్కరించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవనం సాగించాలన్నారు. అనంతరం నాలుగు బెంచ్ లను ఏర్పాటుచేసి 245 కేసులను పరిష్కరించారు. ఇందులో ఎనిమిది సివిల్ తగాదాలను పరిష్కరించి కక్షిదారులకు రూ.1,25,90,000 ప్రయోజనం చేకూర్చగా ఏడు ఈపీల పరిష్కారం ద్వారా రూ.1,01,99,116 లబ్ధి చేకూరింది. అదేవిధంగా 12 చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించి బాధితులకు రూ.32,42,350 ఇప్పించగా నాలుగు భరణం కేసుల ద్వారా రూ.3 లక్షలను అందించారు. దీనికి తోడు 27 ఐపిసి కేసులు, రెండు విడాకుల కేసులు పరిష్కరించారు. అలాగే 85 అక్రమ మద్యం రవాణా కేసులను పరిష్కరించి ప్రభుత్వానికి రూ.3,78,392 అపరాధ రుసుము కింద జమ చేశారు. అలాగే 38 ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించి బ్యాంకులకు రూ.25,87,607 చెల్లించగా 62 చిన్నపాటి తగాదా కేసులను పరిష్కరించి రూ.4,06,570 అపరాధ రుసుము వసూలు చేశారు. బ్యాంకుల సహకారంతో హాజరైన కక్షిదారులు, తదితరులందరికీ బోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో లో క్ అదాలత్ సభ్యులు సంతోషి కుమారి, సతీష్, నవేరా, జగదీష్, రవిచంద్ర, అంజనమ్మ, కళావతి, యూసుఫ్ లతోపాటు న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బంది, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వార్డు కమిటీ నియామకాలతో ప్రతి కార్యకర్తలో నూతనోత్సాహం

## వైకాపా పార్టీ బలోపేతమే మన కర్తవ్యం - 23వార్డులో అనుబంధ విభాగ కమిటీల సమావేశం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు గంట మస్తాన్ వీధిలో వార్డులో అనుబంధ విభాగా ల కోర్ కమిటీ సమావేశాన్ని వార్డు నాయకులు బండల మురళి , చంద్రమౌళి ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మాజీ చైర్మన్లు చిన్నప్ప ,రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, లు హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడు తూ జగనన్న జగనన్న పాలనలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు. వైసిపి పట్టణ అనుబంధాల కోర్ కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్మన్నారు. వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేస్తేనే కూటమి నాయకుల కుట్రలను తిప్పి కొట్టొచ్చు అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను వార్డులోని ప్రజలకు వివరించాలన్నా రు. 2.0 జగనన్న పాలనలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు, అలాగే పదవులు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోపాల వీర, కనక, సంపత్, దశరథ రామిరెడ్డి, రత్నం, కిషోర్ , మాబ్జాన్ , భాష, వినోద్, రమేష్, బాబు వైసీపీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# సినిమా థియేటర్లలో అధిక రేటుకు టికెట్ల విక్రయం

## -తినుబండారాలు, శీతల పానీయాలపై సైతం దోచుకోవడమే



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో సినిమా థియేటర్ల యజమానులు ప్రజలకు వినోదాన్ని దూరం చేస్తున్నారు. దీంతో సామాన్యులకు వినోదం దూరమయింది. పట్టణం లో సుజాత థియేటర్లో అఖండ- 2 సినిమా విడుదలైంది. అయితే థియేటర్ యజమానులు అధిక రేట్లకు మూవీ టికెట్లు విక్రయిస్తున్నారు.




విక్ర యిస్తున్న కూడా టికెట్ పై ఎంత రేటుకు విక్రయిం చింది ముద్రించకపోవడంతో ప్రేక్షకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. థియేటర్ యజమానులు ప్రభుత్వం ధరకు విక్రయిస్తున్నామని చెబుతున్నా రు ప్రేక్షకులు మాత్రం ప్రభుత్వ ధరకు విక్రయిస్తున్న పుడు టికెట్లుపై ధరను ముద్రించాల కదా అని యజమానులను ప్రశ్నిస్తున్నారు. మేము ఇంతే ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండి? ఎవరు ఏం చేస్తారో మేము చూస్తాం? అంటూ థియేటర్ యజమానులు ప్రశ్నించిన ప్రేక్షకులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీన్ని బట్టి చూస్తే ప్రజలతో పాటు ప్రభుత్వానికి కూడా పన్ను చెల్లించ కుండా థియేటర్ యజమానులు టోకరా వేస్తున్నా రని చెప్పవచ్చు.దీంతో కోపద్రికులైన ప్రేక్షకులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అలాగే థియేటర్ లోపలికి బయటనుంచి తినుబండారాలు అనుమతించకపోవడంతో థియేటర్లో తినుబండారాలు వారు చెప్పిన ధరలకే చెల్లించి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు త్రాగే నీటిలో కూడా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు ఇంత జరుగుతున్న సినిమా థియేటర్ యజమానులపై అధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు పెదవిరుస్తున్నారు. యజమానుల నుంచి అధికారులకు మామూలు వెళ్తున్నాయా అని ప్రజలు అంటున్నారు. ఇప్పటి కైనా అధికారులు చర్యలు తీసుకొని సినిమా టికెట్ ధరలు అధిక ధరకు విక్రయించకుండా ఆపాలని పలువురు కోరుతున్నారు.

## వైసీపీ పార్టీ బలోపేతానికే గ్రామ కమిటీలు ఏర్పాటు

### - గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీ నియామకాలు -- జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు వైసీపీ పార్టీ బలోపేతం కోసం గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీ నియామకాలు చేపట్టినట్లు జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి లు తెలిపారు. గత వారం రోజులుగా దిగ్విజయంగా కమిటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం వేంపల్లి పట్టణం, బక్కన్నగారిపల్లి, గిడ్డంగివారిపల్లె గ్రామాలల్లో కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం, స్థానం కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తిన్న 9 మంది విద్యార్థులకు అస్వస్థత



ప్రజా భూమి తొండూరు,:

తొండూరు మండలం యాదవవారిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న తొమ్మిది మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. భోజనం అనంతరం విద్యార్థులకు కడుపునొప్పి, విరోచనాలు, వాంతులు రావడంతో పాఠశాల సిబ్బంది వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అనంతరం అస్వస్థతకు గురైన విద్యార్థులను తొండూరు, లింగాల 108 అత్యవసర సేవల వాహనాల ద్వారా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మండల విద్యాధికారి భారతి హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఘటనకు గల కారణాలపై విచారణ చేపడతామని, విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేస్తామని ఆమె వెల్లడించారు.

## మధ్యాహ్న భోజనం వికటించి 9 మంది విద్యార్థులకు అస్వస్థత

### అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి,పులివెందుల



తొండూరు మండలం యాదవ వారి పల్లిలో మధ్యాహ్న భోజనం వికటించి 9 మంది విద్యార్థుల కు అస్వస్థత గురికావడంతో వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 108 లో తరలించి



ఆసుపత్రు ల్లో చేర్చారు. ఈ విషయం తెలుసుకున్న మునిసిప ల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చిన్నప్ప ,పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ లు ఆసుపత్రికి చేరుకొని విద్యార్థు లను పరామర్శించారు. డాక్టర్లను అడిగి విద్యార్థు లకు ఏమి ఇబ్బంది ఉందా, ఉంటే మెరుగైన చికిత్స కోసం కడపకు పంపించే విధంగా చర్యలు తీసుకో వాలని తెలిపారు. అనంతరంజిల్లా ఆసుపత్రుల్లో ఉన్న విద్యా శాఖాధికారి షంషుద్దీన్ తో వారు మాట్లాడి ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయనను డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వంట ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## వైసీపీ గ్రామ కమిటీలు పూర్తి - జడ్పీటీసీ టి.శివప్రసాద్ రెడ్డి



ప్రజాభూమి, చక్రాయపేట

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు చక్రాయపేట మండలంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసినట్లు జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం మండలం లోని అద్దాలమర్రి, కుమారకాల్వ గ్రామాలల్లో కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం తో మండలంలో గ్రామ కమిటీలు పూర్తి అయినట్లు వెల్లడించారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం, స్థానం కల్పించినట్లు జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, రామాంజనేయ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, చెన్నారెడ్డి, శేషారెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఉత్తమా రెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు


### ఈ కొత్తపల్లిగ్రామంలో కోర్ కమిటీల సమావేశం



ప్రజాభూమి,పులివెందుల

వైఎన్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా పార్టీ గ్రామ అనుబంధ విభాగాల కోర్ కమిటీ పర్యవేక్షణ సమావేశం పులివెందుల మండలం ఈ కొత్తపల్లి గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, బలరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి ల ఆధ్వర్యంలోనాయకుల ,కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వైసిపి గ్రామ అనుబంధాల కమిటీ సమావేశాలు పార్టీని సంస్థా గతంగా బలోపేతం చేయడమే లక్ష్మన్నారు. రాబో యే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సన్నద్ధమై ఉండాల న్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీలను నిర్వహిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కార్యదర్శి జయరామి రెడ్డిని పరామర్శించిన బీటెక్ రవి



ప్రజాభూమి, వేంపల్లె

కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డిని పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. జయరామిరెడ్డి కి గత కొన్ని రోజులుగా ఆరోగ్యం సరి లేకపోవడంతో ప్రయివేటు హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఉన్నారు. కర్నూలు లోని ఓ ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స తీసుకుని వేంపల్లె లోని ఆయన స్వగృహానికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి, సీనియర్ నాయకులు షబ్బీర్ తదితరులు వెళ్లి జయరామి రెడ్డి ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ల సలహాలు సూచనలు పాటిస్తూ తొందరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. తొందరగా కోలుకొని టిడిపి పార్టీ కి తమ విలువైన సేవలు, సూచనలు, సలహాలు అందించి పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని జయరామిరెడ్డి ని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి కోరారు. జయరామిరెడ్డి ని పరామర్శించిన వారిలో టిడిపి పట్టణ అధ్యక్షుడు వేమకుమార్ చంద్రశేఖర్ రెడ్డి, యాసిన్, మారుతి, కంతూరి వెంకటేష్, కమటం హరికుమార్ రెడ్డి, అశోక్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## స్క్రబ్ టైఫస్ జ్వరం రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### స్టేట్ వైసిపి డాక్టర్స్ వింగ్ సెక్రెటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

స్క్రబ్ టైఫస్ జ్వరం రాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్టేట్ వైసిపి డాక్టర్స్ వింగ్ సెక్రెటరీ, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ జ్వరం బ్యాక్టీరియా ద్వారా మైట్స్ కుట్టడం వల్ల వస్తుంది అందువల్ల పొదలు ఎక్కువగా ఉన్నచోట తడి నేలపై జాగ్రత్తగా ఉండాలి. పొదలు ఎక్కువగా ఉన్నచోటికి పిల్లలు వెళ్లకుండా చూసుకోవడం పెద్దలు కాళ్లకు కూడా షూస్ లేదా సాక్స్ వేసుకోవాలి జ్వరం, జలుబు, తలనొప్పి, కండరాల నొప్పులు మొదలగు లక్షణాలు కనిపిస్తే తక్షణమే సరైన చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకంగా మారుతుందన్నారు. పొదలు ఎక్కువగా ఉన్నచోట పెర్మెత్రిన్ అనే స్ప్రే ని వాడితే జబ్బు వ్యాప్తిని అరికట్టవచ్చు ఒకవేళ జ్వరం ఎక్కువగా వచ్చి పై లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్స్ దగ్గరికి వెళ్లి చికిత్స చేసుకోవడం మంచిది అన్నారు డాక్టర్స్ సూచన మేరకు డాక్సీసైక్లిన్ లాంటి యాంటీబయాటిక్స్ వాడి జబ్బు నుండి బయటపడవచ్చు అన్నారు.

## భవన నిర్మాణం కోసం లిటరరీ అసోసియేషన్ క్లబ్ 20 వేలు విరాళం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్డు సమీపంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణం విషయం తెలుసుకున్న లిటరరీ అసోసియేషన్ క్లబ్ అధ్యక్షులు బాలిరెడ్డి, కార్యదర్శి స్వామి నాథ్ రెడ్డి లు 20వేల రూపాయ లు విరాళం మొత్తాన్ని వారు క్లబ్ ఆవరణం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ -19 విపత్తు లలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం చేసిన సేవ లకు మెచ్చి, అలాగే అంధత్వ నివారణ కోసం కార్నియా సేకరణ (నేత్రదానం), ఉచిత కోచింగ్ రంగాలలో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను స్నేహిత అమృత హస్తం సేవల విస్తృతికి భవన సాముదాయం అవసరం ఎంతైనా ఉందని అందు కు మా వంతు బాధ్యత గా లిటరరీ అసోసియేషన్ క్లబ్ తరపున 20 వేలు ప్రస్తుతం ఈ విరాళం అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విరాళాలు ఇవ్వదలచిన దాతలు 9966509364 కి సంప్రదించాలని కోరుతూ భవన నిర్మాణం లో భాగస్వాములు అయిన లిటరరీ అసోసియేషన్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గొర్ల శేషారెడ్డి భౌతికయానికి నివాళు లర్పించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

శనివారం నాడు లక్కిరెడ్డి పల్లెలో మాజీ ఏ పి ఐ సి సి మాజీ చైర్మన్ తోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బామ్మర్ది గోర్ల శేషారెడ్డి 65 అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని గోర్ల శేషారెడ్డి భౌతికయానికి డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి శేషారెడ్డి మృతి పార్టీకి తీవ్ర లోటని తెలిపి విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎం డి షఫీ నాయక్ తో పాటు కొండూరు వెంకటరామరాజు, కావలి ఆంజనేయులు, వెంకటరమణ, చింతకుంటపల్లి బాబు, ఏ టు జెడ్ విశ్వం, సునీల్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,బంధువులు పాల్గొన్నారు

## నేషనల్ లోక్ అదాలత్ ద్వారా 2113 కేసులు పరిష్కారం




ప్రజాభూమి,పులివెందుల

నేషనల్ లోక్ అదాలత్ ద్వారా 2113 కేసులు పరిష్కారం చూపినట్లు ఎం ఎల్ ఎస్ సి చైర్మన్, పులివెందుల జ్యూనియర్ సీనియర్ సివిల్ జడ్జి ఎం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పులివెందుల జూనియర్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా రాజీమార్గం ద్వారా 2113 కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు ఈ సందరరేగా పులివెందుకోర్టులోని వివిధ మండలాలు నుంచి వచ్చిన కేసులు క్రిమి నల్, సివిల్ కేస్ ఎస్టిసి సీసీ,గ్యాంబ్లింగ్ కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. కేసులో విలువ 77 లక్షల 77వేల 302 రూపాయలకు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో అడ్వకేట్, కోర్టు సిబ్బంది పోలీసు వారు బ్యాంకు మేనేజర్లు ప్రజలు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు పయనమైన నల్లగొండువారిపల్లె అయ్యప్ప స్వామి భక్తులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండల పరిధిలోని నల్లగొండువారి పల్లె గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు దీక్ష పూర్తి చేసి అయ్యప్ప దర్శనం కోసం శబరిమలకు శనివారం గ్రామం నుండి బయలుదేరి వెళ్లారు. ముందుగా గ్రామంలో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడి కార్యక్రమాలు పూర్తిచేసు కుని బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాలు

-చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరికీ నమస్కారం.

-ప్రజా ఉధ్యమంను చంద్రగిరి నియోజక వర్గంలో దిగ్విజయంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజక వర్గం ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



మీ అందరి కృషి, పడిన కష్టం కోటి సంతకాల సేకరణలో రాష్ట్రంలోనే చంద్రగిరిని మొదటి స్థానంలో నిలిపింది. ప్రతి గ్రామంలో మీరు పడిన శ్రమను ఎప్పటికీ మరచి పోలేము. మీరు ఎంతో కష్టపడి సేకరించిన సంతకాల పత్రాలను ఇప్పటికే తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు చేర్చడం జరిగింది. జిల్లా పార్టీ కార్యాలయం నుంచి తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంకు కోటి సంతకాలు పూర్తి చేసిన పత్రాలను తరలించే కార్యక్రమం జరుగుతుంది. ఆ బృహత్తర కార్యక్రమాన్ని ఒక పెద్ద భారీ ర్యాలీగా చేయడానికి మన పార్టీ పెద్దలు నిర్ణయించారు. కావున ఆ ర్యాలీలో చంద్రగిరి నియోజక వర్గం నుంచి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. తుమ్మలగుంట నుంచి పద్మావతీపురం వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లడం జరుగుతుంది అని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు...

# అటల్... మోడీ సుపరిపాలన యాత్రను కూటమి నాయకులు విజయవంతం చేయాలి

## ఓజిలి మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్



ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:- భారత రత్న మాజీ పిఎం అటల్ బీహార్ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా వారి సేవలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా నందు వారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఆంధ్ర ప్రదేశ్ బిజెపి అధ్యక్షులు పి.వి ఎన్ మాధవ్ సారధ్యంలో చేపడుతున్న అటల్... మోదీ సుపరిపాలన యాత్రను ఓజిలి మండలంలోని కూటమి నాయకులు విజయవంతం చేయాలని ఓజిలి మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అటల్... మోదీ సుపరిపాలన యాత్రకు సంబంధించిన పోస్టర్ ను శనివారం నాడు తిరుపతి జిల్లా ఓజిలి మండలం చిల్లమానుచేను గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓజిలి మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు మర్రిగుంట సర్కిల్ (రేణిగుంట నేషనల్ హైవే తిరుపతి)వద్ద భారతరత్న మాజీ పీఎం అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అతిరథ మహారధులు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, కూటమి ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు విచ్చేస్తున్న సందర్భంగా అక్కడ జరిగే బహిరంగ సభకు ఓజిలి మండలం నుండి కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓజిలి మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్, కొండూరు రవీంద్ర రాజు, ఏ వరప్రసాద్, పి. సాయిరాం, జీ. వెంకటేశ్వర్లు, ఎం. ఫణి కుమార్, ఆర్. వెంకటేశ్వర్లు వి. కోటేశ్వరరావు ,పి. మాధవ్ ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ

## పనులను పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



అటల్ - మోదీ సుపరిపాలన బస్ యాత్రలో భాగంగా ఈ నెల 14వ తేదీన ఉత్తరాఖండ్ సీఎం, ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరగనుంది. ఈ సందర్భంగా రేణిగుంట సమీపంలో మర్రిగుంట నేషనల్ హైవే సర్కిల్ వద్ద



నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహావిష్కరణ పనులను తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామాంచి శ్రీనివాస్, బీజేపీ నేతలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణకు ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణను తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు.కిషోర్ కుమార్ ఘనంగా సన్మానించారు. గూడూరు.కిషోర్ కుమార్ ఆహ్వానం మేరకు శనివారం చిన్ని రామ సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి నాయుడుపేట పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ దంపతులకు నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పెసల.జయరాజు గోపాల్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కనుమర్లపూడి సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు.కిషోర్ కుమార్ లు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు



# నో హెల్మెట్, నో పెట్రోల్: గూడూరు డిఎస్పీ గీతా కుమారి

- ఈ నెల 15వ తేదీ నుండి గూడూరు డివిజన్ పరిధిలో "నో హెల్మెట్ - నో పెట్రోల్ " నిబంధన కఠినంగా అమల్లోకి
- హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరిమానాలు
- ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి
- ఎస్పీ ఆదేశాల మేరకు గూడూరు రూరల్ పరిధిలో అవగాహన ర్యాలీ చేపట్టిన గూడూరు డిఎస్పీ గీతా కుమారి
- హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలు సురక్షితం:డిఎస్పీ
- రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది తలకు గాయపడటం వల్లనే ప్రాణాలు కోల్పోతున్నారు
- హెల్మెట్ వాడితే ఈ ప్రమాదాల వద్ద ప్రాణాలను రక్షించుకోవచ్చు.







ప్రజాభూమి ఆర్సి ఇంచార్జి జనార్దన్ - గూడూరు

ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డిఎస్పీ గీతా కుమారి తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు గూడూరు రూరల్ పరిధిలోని చిల్లకూరు బైపాస్ సర్కిల్ వద్ద ద్విచక్ర వాహన దారుల్లో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడూరు డిఎస్పీ గీతా కుమారి నేతృత్వం వహించారు. ర్యాలీలో పోలీసులు ద్విచక్ర వాహనాల్లో హెల్మెట్లు ధరించి ప్రజలకు హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో గూడూరు డిఎస్పీ గీతా కుమారి మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలు సురక్షితమవుతాయి. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలి అని పిలుపునిచ్చారు. హెల్మెట్ ధరించకపోతే జరిమానాలు, వాహన జప్తు, లైసెన్స్ సస్పెన్షన్ లేదా రద్దు, పెట్రోల్ నిరాకరణ వంటి కఠిన చర్యలుంటాయి, వీటిని అమలు చేయాలని హైకోర్టు కూడా ఆదేశించింది. ఎందుకంటే ఇది ప్రాణాలను కాపాడే ముఖ్యమైన నిబంధన. చలాన్లు కట్టకపోతే విద్యుత్, నీటి సరఫరా ఆపడం వంటి చర్యలు కూడా అమలు చేయాలని కోర్టు సూచించిందని ఆమె తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది తలకు గాయపడటం వల్లనే ప్రాణాలు కోల్పోతున్నారని, దీనికి ప్రధాన కారణం హెల్మెట్ లేకపోవడమే అని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించే సమయంలో స్ట్రాప్, క్లిప్ తప్పనిసరిగా వేయాలనే విషయాన్ని ప్రత్యేకంగా సూచించారు. ఈ ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు దురదృష్టకర పరిస్థితులకు గురవుతున్నాయని హెల్మెట్ వాడితే ఈ ప్రమాదాల వద్ద ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు.

**హెల్మెట్ లేకుంటే కఠిన చర్యలు**

మోటారు వాహన చట్ట నిబంధనలను ఉల్లంఘించిన వాహదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను హైకోర్టు ఆదేశించిందని డిఎస్పీ గీత కుమారి తెలిపారు. చట్ట ఉల్లంఘనలకు పాల్పడితే వారిని అక్కడికక్కడే ఆపి, వెంటనే జరిమానాలు విధించాలి. హెల్మెట్ ధరించడాన్ని తప్పనిసరి చేయాలి. జరిమానా మొత్తాన్ని 90 రోజుల్లో చెల్లించకుంటే వాహనాన్ని జప్తు చేయాలన్న నిబంధనను అమలు చేయలి. లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపితే ఆ వాహనాన్ని ఎందుకు జప్తు చేయడం లేదని పోలీస్ సిబ్బందిని నిలదీశారు. 99 శాతం మంది హెల్మెట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారని తెలిపారు. అందువలన ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలని ఆమె అన్నారు.

**చిల్లకూరు బైపాస్ సర్కిల్, గూడూరు పాత బస్టాండ్, టవర్ క్లాక్ సెంటర్ వద్ద ర్యాలీ**

చిల్లకూరు బైపాస్ సర్కిల్, గూడూరు పాత బస్టాండ్, టవర్ క్లాక్ సెంటర్ లో అవగాహన కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించిన ద్విచక్ర వాహనదారులకు పోలీసులు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ కిషోర్ బాబు, అర్బన్ సిఐ శేఖర్ బాబు, రూరల్ మరియు టౌన్ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు...

# సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో..విద్యార్థులకు 60 సైకిళ్లు పంపిణీ

-ముఖ్య అతిథులుగా హాజరు. చంద్రగిరి, పూతలపట్టు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, మురళీ మోహన్











ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

తిరుపతి పట్టణంలోని యూత్ హాస్టల్ నందు సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు 60 సైకిళ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యేలకి ఘన స్వాగతం పలికిన సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది. కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకువచ్చింది. కొంత మంది దాతల సహకారంతో కొటాల జిల్లా పరిషత్ స్కూల్ లో చదివే 60 మంది విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు కొటాల జిల్లా పరిషత్ స్కూల్ కు ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో స్కూల్ కు బెంచీలు, వాటర్ ఫిల్టర్, సీలింగ్ ఫ్యాన్స్, ఇతర వసతులు కల్పించిన దాతలు. ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. ప్రతి పౌరుడు తమ బాధ్యతగా భావించి స్థాయిని పట్టి విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. వారందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యే విద్యార్థుల భవిష్యత్తు మారుస్తుంది. ప్రతి విద్యార్థి బాధ్యతగా చదువుకోవాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివేందుకు ఎమ్మెల్యేల సిఫార్సులు అడిగే స్థాయికి విద్యా వ్యవస్థను మెరుగుపరుస్తాం. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా.లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి వ్యవస్థను మెరుగుపరిచారని అన్నారు. పేదరికం వల్ల విద్యార్థులకు విద్యను దూరం చేయకూడదన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. చంద్రగిరి మండలం పరిధిలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తరగతి గదులు నిర్మించడంతో పాటు దొర్నగంబాల పాఠశాలలో తరగతి గదులతో పాటు దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేసిన దాతలు. గత ప్రభుత్వం హయాంలో ఉన్న విద్య వ్యవస్థకు ఇప్పుడు ఉన్న విద్యా వ్యవస్థకు చాలా మార్పులు చేశాం. కార్పోరేట్ సంస్థలతో ఉన్న విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను పిల్లలకు అందించాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం విద్య వ్యవస్థలో ఎన్నో మార్పులతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తుంది. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి వెళ్ళడం జరిగింది అని విద్యార్థులకు తెలిపిన ఎమ్మెల్యే. అనంతరం విద్యార్థులకు 60 సైకిల్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో పాటు అడిషనల్ ఎస్పీ, సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# హౌసింగ్ పథకాలు గ్రౌండ్ లెవెల్ సమస్యలు, పరిష్కారాలు

- సొంతింటి కల సామాన్య కుటుంబాల డిమాండ్లు, ఆశలు
- శిథిలావస్థకు చేరిన సామాన్యుల సొంతింటి కల..
- అధికారుల పర్యవేక్షణ, చొరవ ముఖ్యం





ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

గతంలో 'ఇందిరమ్మ ఇండ్లు' మరియు 'ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీల' పేరుతో నిర్మించిన ఇళ్లు ప్రస్తుతం దాదాపు శిథిలావస్థకు చేరుకున్నాయి. చాలా చోట్ల గోడలు బీటలు వారడం, పై కప్పు కూలిపోవడం వంటి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. గ్రౌండ్ లెవెల్లో ఈ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు ముఖ్యంగా వర్షా కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇవి నివాసయోగ్యం కాని విధంగా మారినప్పటికీ పేద ప్రజలకు వేరే గత్యంతరం లేక వీటిలోనే ఉంటున్నారు. ఈ ఇళ్లకు కనీస మరమ్మతులు చేసుకోవడానికి లబ్ధిదారులకు ఆర్థిక స్థోమత లేదు. పాత పథకాలకు మరమ్మతు నిధులు కేటాయించే వ్యవస్థ కూడా సరిగా లేదు. ఈ శిథిలమైన ఇళ్ల స్థానంలో వారికి కొత్తగా హౌసింగ్ పథకాలను మంజూరు చేయాల్సిన తక్షణ అవసరం ఉంది. పాత ఇళ్ల వివరాలను పరిగణనలోకి తీసుకుని కొత్త పథకాలలో వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ సమస్యను పరిష్కరించడానికి హౌసింగ్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి. శిథిలమైన ఇళ్లను గుర్తించి వాటి వివరాలను నమోదు చేసి పునర్నిర్మాణం లేదా కొత్త ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి. పాత లబ్ధిదారులెవరూ నష్టపోకుండా మరమ్మత్తులు లేదా కొత్త హౌసింగ్‌కు సంబంధించిన ప్రయోజనాలు నిష్పక్షపాతంగా పక్షపాతం లేకుండా అందరికీ అందేలా చూడటం ప్రభుత్వ బాధ్యత. పాత ఇళ్ల స్థానంలో శాశ్వత, సురక్షితమైన గృహాలను నిర్మించి తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉమ్మడి కుటుంబాలలో పిల్లలకు పెళ్లిళ్లు కావడంతో ఒకే ఇంట్లో రెండు లేదా మూడు కాపురాలుగా సర్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల నివాస సమస్యలు తీవ్రమయ్యాయి. పెళ్లయిన నూతన జంటలకు లేదా విస్తరించిన కుటుంబాలకు జంట గృహాలు అడ్జసెంట్ హౌసింగ్ లేదా తగినంత స్థలంతో కూడిన కొత్త గృహాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ప్రకటించిన 'జగనన్న కాలనీ' ఇళ్ల పథకం సామాన్యులకు నిరుపేదలకు అందుబాటులోకి రాలేదని అది అందని ద్రాక్షలా మిగిలిపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం టీడీపీ జనసేన, బీజేపీ, ఈ సమస్యను పరిష్కరించి నిరుపేదలకు న్యాయం చేస్తుందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. నూతనంగా పేరు మార్చిన ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ పథకం ద్వారా సామాన్య నిరుపేదలకు వారి సొంత ఇంటి కల నెరవేరుతుందా అని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు...

# గంట వ్యవధిలోనే ఆర్టీసీ బస్సులో పోయిన సొత్తు రికవరీ

- బాధితుడు లోకేష్ కు అప్పగించిన నారాయణ వనం ఎస్సై శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

బస్సులో మిస్ చేసుకున్న లాప్‌టాప్, 16గ్రాముల బంగారం, రూ 7వేలను రెండు గంటల్లో గుర్తించి, బాధితులకు నారాయణవనంఎస్ఐ శ్రీనివాస్ అందించి, అందరు మన్నలు పొందారు. వడమాలపేటకు చెందిన లోకేష్ తిరుపతి నుండి సత్యవేడు పల్లెవెలుగు బస్సును ఎక్కాడు. బస్సులో ప్రయాణికులు పరిమితికి మించి ఉండటంతో తన బ్యాక్‌ప్యాక్(ల్యాప్‌టాప్ బ్యాగ్)ను బస్సులో బ్యాగులు పెట్టే ర్యాక్‌లో పెట్టాడు. దిగే తొందరలో లోకేష్ వడమాలపేటలో దిగడంతో బస్సు వెళ్లిపోయింది. తన బ్యాక్‌ప్యాక్ బస్సులోనే మిస్ చేసుకున్నట్లు గుర్తించి, వడమాలపేట పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న నారాయణవనం ఎస్కై మండలంలోని పాలమంగళం వద్ద బస్సును ఆపి తనిఖీ నిర్వహించగా బ్యాగ్‌ను గుర్తించి స్వాదీనం చేసుకున్నారు. బాధితుడు లోకేష్ పోగొట్టుకున్న లాప్‌టాప్, బంగారం, నగదును గంటల వ్యవదిలోనే ట్రేష్‌చేసి ఎస్ఐ శ్రీనివాసు అందించారు.

# అన్ని వసతులు, వనరులు ఉన్న గూడూరును జిల్లా చేయాలి - మయూరి శ్యామ్ యాదవ్

## 7వ రోజుకు రిలే దీక్షలు - దీక్షల్లో కూర్చున్న పాత బస్టాండ్ టాక్సీ స్టాండ్ డ్రైవర్లు, ప్రజ్ఞ కాలేజ్ విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్




అన్ని వసతులు, వనరులు ఉన్న గూడూరును జిల్లా చేయాలని శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు. శనివారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరానికి ఆయన హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గం ప్రజల అభీష్టాన్ని పరిగణలోకి తీసుకోవాలని గూడూరును జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ గూడూరు డివిజన్ అధ్యక్షులు పవన్ కుమార్ మాట్లాడుతూ..గత ప్రభుత్వం ఆశాస్త్రీయంగా గూడూరును తిరుపతిలో కలిపిందన్నారు. ప్రస్తుత పాలకులు ఎన్నికల ముందు గూడూరును నెల్లూరులో కలుపుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత బస్టాండు, టాక్సీ స్టాండ్ యూనియన్ అధ్యక్షులు సుధాకర్, లతీఫ్, జమీర్ తదితరులు మాట్లాడుతూ.. జేఏసీ పోరాటానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. గూడూరును నెల్లూరులో కలిపేంత వరకూ పోరాటంలో భాగస్వాములవుతామన్నారు. జేఏసీ కన్వీనర్ బీ.దశరథ రామిరెడ్డి దీక్షల్లో కూర్చున్న టాక్సీ స్టాండ్ యూనియన్ నాయకులు, డ్రైవర్లకు జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. దీక్షల్లో కూర్చున్న వారందరికీ నల్ల కండువాలు కప్పి దీక్షల్లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ జమాలుల్లా, జేఏసీ కళాశాలల విభాగం కన్వీనర్ శంకర్ రెడ్డి, ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు శివరామి రెడ్డి, పర్వతాల వెంకట రమణయ్య, యువజన, స్టూడెంట్ జేఏసీ కన్వీనర్ మనోజ్ కుమార్, లల్లా, వెంకటేష్, హిదాయతుల్లా, టాక్సీ స్టాండ్ డ్రైవర్లు లతీఫ్, షబ్బీర్, పీ.సుధాకర్, పీ.కిరణ్, అబ్దుల్, వాజీద్, వహాబ్, సందాని, సుధాకర్, ప్రజ్ఞ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...




# 17 లోగా రహదారి పక్కన విగ్రహాలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

## లేకుంటే పోలీసుల సమక్షంలో మేమే తొలగిస్తాం-ఆర్డీవో అనుపమ

ప్రజాభూమిప్రతినిధి - నగరి

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కొన్ని ఆలయాలు పూర్తిగాను, కొన్ని పాక్షికంగాను తొలగించనున్నారు. అలాగే మండపాలు, శిలావిగ్రహాలు, ఆలయ ప్రవేశ ఆర్చిలను తొలగించనున్నారు. ఈ నెల 17 వరకు స్వచ్ఛందంగా వారే తొలగించుకునేందుకు గడువు ఇవ్వడం జరిగిందని ఆపై తామే తొలగిస్తామని ఆర్డీవో అనుపమ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే సంబంధీకులతో పలుమార్లు సమావేశమయ్యామని 21 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. విగ్రహాల ఏర్పాటుకు స్థలం కూడా చూపడం జరిగిందన్నారు. అయినా సంబంధీకులు తొలగించలేదన్నారు. ఈ కారణంగా జాతీయ రహదారిపనులు జాప్యమౌతోందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మూడు రోజుల గడువు అందించడం జరుగుతోందని ఆ లోపు జాతీయ రహదారి అధికారులు చూపిన మార్కుల మేరకు సంబంధీకులు విగ్రహాలను, ఆలయాలను



తొలగించుకోవాలన్నారు. అలా తొలగించకుంటే 17వ తేదీన నలుగురు తహసీల్దార్లు, పోలీసుల సమక్షంలో అధికారులే తొలగించడం జరుగుతుందన్నారు.

**రహదారి వెడల్పులో తొలగించేవి**

జిల్లాలోనే నగరి పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కొండచుట్టు ఉత్సవాలకు ఆధారంగా నిలచే కొండచుట్టు మండపం, దొంగ భక్తునిగా మారి నిర్మించిన కీళపట్టు ఆంజనేయస్వామి ఆలయం, నేత్రప్రదాత దేశమ్మ దేవత ఆలయాని వెళ్లే ఆర్చి తొలగించనున్నారు. నగరి ఓంశక్తి ఆలయం, అయ్యప్ప ఆలయాలతో పాటు పలు ఆలయాలు పాక్షికంగా తొలగించనున్నారు. నగరి దళితవాడ సమీపం గల అంబేద్కర్ విగ్రహం, నగరి బైపాస్ వద్ద గల మహానేత వైఎస్సార్ విగ్రహం, కొండచుట్టు మండపం వద్ద గల అంబేద్కర్ విగ్రహం జాతీయ రహదారి వెడల్పులో తొలగించనున్నారు.

# సెషన్స్ కోర్టుల ఏర్పాటు విషయంలో ఎన్డీఏ సర్కార్ అవలంబిస్తున్న విధానాలు ఏంటి

- గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో సెషన్స్ కోర్టుల స్థాపనకు మంజూరు చేసిన నిధులు, వాటి వివరాలు
- కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- సానుకూలంగా స్పందించిన భారత ప్రభుత్వ చట్టం,న్యాయ శాఖ

ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో

ఆంధ్రప్రదేశ్లో నూతనంగా విభజించిన జిల్లాలో సెషన్స్ కోర్టుల ఏర్పాటుకు సంబంధించి, ప్రభుత్వం అవలంబిస్తున్న విధి ,విధానాలను తెలియజేయాలని ఎన్డీఏ సర్కార్కు విజ్ఞప్తి చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.గత ఐదేళ్లలో ఏపీలో సెషన్స్ కోర్టుల పునవిస్తరణకు, మంజూరు చేసిన నిధులు, వాటి వివరాలను తెలియజేయాలని ఆయన భారత ప్రభుత్వాన్ని కోరారు. ఏపీ కూటమి ఎంపీలు చేసిన విన్నపాన్ని మన్నించిన కేంద్ర చట్టం,న్యాయ శాఖ తక్షణం స్పందించిదనీ.., తాము కోరిన సమాచారాన్ని అందించినట్లు చిత్తూరు ఎంపీ తెలియజేశారు.న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు పార్లమెంటు అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, దీనికి సంబంధించిన నిధులను రాబట్టేందుకు సహచర ఎంపీల బృందంతో కలిసి, తన వంతు కృషి చేస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్లో సెషన్స్ కోర్టులు ఏర్పాటు, కొత్తగా ఏర్పడిన జిల్లాల సంఖ్య, కొత్త జిల్లాల్లో సెషన్స్ కోర్టులను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిన ప్రతిపాదనలు, ఆమోదానికి సంబంధించిన తాజా పరిస్థితి, ఏర్పాటుకు గడువులు, గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో సెషన్స్ కోర్టుల ఏర్పాటు, మంజూరు కోసం విడుదల చేసిన నిధులు, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో సెషన్స్ కోర్టుల కార్యాచరణ, ఆలస్యమవుతున్న మౌలిక సదుపాయాలు, పరిపాలనా లేదా న్యాయపరమైన అంశాలను ప్రభుత్వం గుర్తించిందా. అన్న వివరాలను జిల్లాల కోరారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.ఇందుకు వెంటనే స్పందించిన కేంద్ర చట్టం, న్యాయ శాఖ సహాయ మంత్రి,పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్



.ఏపీ కూటమి ఎంపీల బృందం కోరిన అంశాలకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాకు వెల్లడించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 235 ప్రకారం, జిల్లా కోర్టులు, దాని కింద ఉన్న కోర్టుల పై నియంత్రణ, జిల్లా జడ్జి అంతకంటే తక్కువ పదవిలో ఉన్న ఏదైనా పోస్ట్తో పాటు, రాష్ట్ర జుడిషియల్ సర్వీస్కు చెందిన వ్యక్తుల పోస్టింగ్, ప్రమోషన్, సెలవు మంజూరుతో సహా హైకోర్టు పరిధిలో ఉంటుందని సంబంధిత శాఖ వివరణ ఇచ్చినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, అమరావతి అందించిన సమాచారం ప్రకారం, ఆంధ్రప్రదేశ్లో కొత్తగా ఏర్పడిన 13 జిల్లాల్లో సెషన్స్ కోర్టుల ఏర్పాటు విషయంలో, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోందనీ, కేంద్ర ప్రభుత్వం 1993-94 నుండి జిల్లా , అధీన కోర్టులలో న్యాయవ్యవస్థ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని కేంద్ర చట్టం, న్యాయ శాఖ సహాయ మంత్రి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జవాబు ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్కు కేంద్రం, రాష్ట్రం మధ్య నిధుల పంపిణీ నిష్పత్తి 60:40అనీ, ఈ పథకం ప్రారంభం నుండి ఆంధ్రప్రదేశ్కు 286.37 కోట్ల కేంద్ర సహాయం అందించిందనీ. ఇందులో 126.73 కోట్లు 2014-15 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని తమకు కేంద్ర న్యాయశాఖ తెలియపరచినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.

# వెల్లివిరిసిన మతసామరస్యం - మతాలు వేరైనా..మనమంతా ఒక్కటే..

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కదూరు గ్రామంలోని అయ్యప్పస్వాములకు ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్.అబ్దుల్ ఆధ్వర్యంలో బిక్ష ఏర్పాటు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా..మతాలు వేరైనా..మనసులు ఒకటై..మనమంతా భారతీయులం..అనే సామాజిక స్ఫూర్తిని నింపుతూ భావితరానికి ఆదర్శంగా నిలిచేలా అయ్యప్ప మాల ధరించి దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు బిక్ష సమర్పించి తమ మత సామరస్యాన్ని చాటుకున్నారు వరదయ్యపాలెం ముస్లిం సోదరులు. విన్నూతంగా ఏర్పాటు చేసిన ఈ విందు పై అయ్యప్ప స్వాములు నుంచి విశేష స్పందన ఆదరణ వ్యక్తం అయింది. ముస్లిం సోదరుల ఆత్మీయతకు ముగ్ధులైన అయ్యప్ప స్వాములు ముస్లిం సోదరుల పట్ల తమ సోదర అబిమానాన్ని చాటుకున్నారు. నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన షేక్.అబ్దుల్ కు మరియు ముస్లిం మత పెద్దలకు ఈ సందరరేగా అయ్యప్ప స్వామి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ సంస్కృతి సంప్రదాయంను గౌరవిస్తూ ముస్లిం సోదరులు చూపిన ఈ విన్నూత ప్రయోగం అందరికీ స్ఫూర్తిగా ఆదర్శంగా నిలిచి పోతుందని స్వాములు ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు. తమ విన్నపాన్ని మన్నించి బిక్ష సమర్పించడానికి మంచి హృదయంతో అంగీకరించి ఆహ్వానించిన అయ్యప్ప స్వాములకు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మైనార్టీ మత పెద్దలు ఫిరోజ్ ఖాన్, సల్లావుద్దీన్, ముబారక్, షహీద్, ఫారుక్, బర్కత్, లతీఫ్ మౌలానా, ఆటో మస్తాన్, మినహాజ్, రమేష్, పాల్గొన్నారు...

# వడ్లతాంగల్ చెంగల్రాయ రెడ్డికి శ్రద్ధాంజలి

## -మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద రాష్ట్ర బి.సి. సంఘం అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజి ప్రసాద్ రెడ్డి తండ్రికి వడ్లతాంగల్ చెంగల్రాయ రెడ్డి 6వ వర్ధంతి సందరరేగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు.తారక శ్రీనివాసులుహాపాల్గొన్నారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు.తారక శ్రీనివాసులు మాట్లాడుతూ..ఈ రోజు వడ్లతాంగల్ చెంగల్రాయ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు రాష్ట్ర బి.సి. సంఘం అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజి ప్రసాద్ రెడ్డి వారి మిత్రబృందం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఇటువంటి యాంత్రిక జీవితంలో కూడా తండ్రి మరణించి ఆరు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ కూడా భౌతికంగా దూరమైన ఆయన జ్ఞాపకాలను గుర్తుంచుకుంటూ ప్రతి సంవత్సరం నిరుపేదలకు అన్నదానం చేయడం అనేది బాలాజీ ప్రసాద్ యొక్క సంస్కారంకి నిదర్శనం అని తెలియజేశారు. ఈ యొక్క ఆలోచన విధానం ప్రత కుటుంబలో ప్రతి బిడ్డకి రావాలని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకి సంతాపము తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రి.హేమభూషణం రెడ్డి, రత్నం రెడ్డి, ఫటాన్.ఫరీద్, ఆవుల శ్రీనివాసులు, ముని కృష్ణారెడ్డి, ఫజల్, బుగ్గ.హరి, సుధీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రైవేట్ మెడికల్ కాలేజీల విధానానికి వ్యతిరేకంగా 18న కలెక్టర్ కార్యాలయం ముట్టడి

## -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

ప్రభుత్వ నూతన వైద్య కళాశాలల్లో ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్ షిప్ పిపిపి విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమని దీన్ని దీన్ని వ్యతిరేకిస్తూ డిసెంబర్ 18న తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.హరినాద్ రెడ్డి పిలుపునిచ్చారు శనివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఎం.చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన తిరుపతి బైరాగి పట్టిన సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక రకాల ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకుంటున్నారని అందులో భాగంగానే ప్రవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్ పేరుతో విద్యా వ్యవస్థను ప్రైవేటీకరించి పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేయాలని చూడడం దారుణం అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తున్నదని గగ్గోలు పెట్టిన చంద్రబాబు లోకేష్ నేడు ఎందుకు మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారో ప్రజలకు సూటిగా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోజు కొక వేషం, నోటికి వచ్చిన తీరుగా మాట్లాడడం అలవాటై పోయిందన్నారు. తిరుపతికి వచ్చి ఎర్రచందనం ఎర్రగా ఉండడానికి కారణం చెప్పడం, కోనసీమకి వెళ్లి కొబ్బరి చెట్లకు తెలంగాణ వాళ్ల దిష్టి తగిలిందని అనడం పవన్ కళ్యాణ్ విజ్ఞానానికే వదిలేస్తున్నామన్నారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలని జీవో నెంబర్ 590, 107, 108లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన రాజ్యాంగం పూర్తిగా మరుగున పడిపోయి ప్రజాస్వామ్యం అపహాస్యమయ్యే పద్ధతులలో మోడీ పాలన దేశంలో కొనసాగిస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. అందుకు ప్రధానమైనటువంటి కారణం బీహార్ ఎన్నికల్లో జరిగిన అన్ని రకాల అవకతవకలు అన్నారు. ప్రభుత్వ సంస్థలన్నిటిని బిజెపి జేబు సంస్థలుగా మార్చుకొని పాలన కొనసాగించడం ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితిలో ఉందనడానికి ఇదొక నిదర్శనం అన్నారు. సిపిఐ శతవసంతాల ముగింపు సభ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరుగుతుందని ఈ సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులను కదిలించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా 18వ తేదీన పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడికి కార్యకర్తలను సిద్ధం చేయాలని కలెక్టరేట్ ముట్టడి విజయవంతంగా ప్రభుత్వం దిగివచ్చే పద్ధతుల్లో పోరాటం నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం.పెంచలయ్య, కే.రాధాకృష్ణ, జె.విశ్వనాథ్ జనమాల.గురవయ్య, సుధాకర్ రెడ్డి, కత్తి.రవి, శశి కుమార్, ఉదయ కుమార్, బి.నదియా, తదితరులు పాల్గొన్నారు...

# శ్రీసిటీని సందర్శించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాలరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెంజ




పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం రాష్ట్ర శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి. రామగోపాల రెడ్డి శనివారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలు, మౌళిక సదుపాయాలు, ఉద్యోగాల కల్పన గురించి వివరించారు. శ్రీసిటీ ప్రణాళిక, అభివృద్ధి పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ, స్థానికులకు ముఖ్యంగా మహిళలకు ఎక్కువగా ఉద్యోగాలు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. శ్రీసిటీని దేశంలోని అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దిన యాజమాన్యం కృషిని ప్రశంసించారు. పర్యటనలో భాగంగా..శ్రీసిటీ పరిసరాలను చుట్టి చూసి పారిశ్రామిక కార్యకలాపాలను ఆయన పరిశీలించారు...

# రంగినేని.చెంచయ్య నాయుడుకి శుభాకాంక్షలు తెలిపిన ఎంజీఎం చైర్మన్ మల్లికార్జున నాయుడు, డైరెక్టర్ మయూర్

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ చైర్మన్ గా రంగినేని చెంచయ్య నాయుడు, మూడవ సారి ఎన్నికై నేడు ప్రమాణ శ్రీకారం చేసిన సందర్భంగా శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు.మల్లికార్జున నాయుడు ఆయన కుమారుడు ఎంజీఎం డైరెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు.మయూర్ చెంచయ్య నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున నాయుడు, మయూర్ లతో పాటు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శ్రీకాళహస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# హిందీ పరీక్షలలో ఆక్సార్డ్ విద్యార్థుల విజయ ప్రభంజనం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ హైదరాబాదు వారు నిర్వహించు హిందీ పరీక్షలలో ఆక్సార్డ్ విద్యార్థులు 40 మంది పాల్గొనగా అందులో నాగరిబోద్ పరీక్షలో సిహెచ్.నితీష్ 93 మార్కులతో జిల్లాలో ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. 27 మందికి 80 పైన మార్కులు రాగా మిగతావారు ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు శ్రీకాళహస్తి హిందీ కేంద్ర వ్యవస్థాపకులు టి.మల్లికార్జున నాయుడు ఓ ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులను కరెస్పాండంట్ చెవిరెడ్డి మధుసూధన్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు ఎస్.కే పర్వీస్, డి.యువశ్రీ, కాలేజీ సిబ్బంది తదితరులు అభినందించారు...

## సార్ట్ సర్క్యూట్ అయి షాక్ కొడతాంది సారు కాస్తంత చుడండి అయ్యా

- ఎస్టి కాలనీ వాసుల ఆవేదన
- పట్టించుకోని విద్యుత్ అధికారులు
- ప్రజల పట్ల ఇంతటి నిర్లక్ష్యం ఎందుకు..
- అసలు విధ్యుత్ అధికారులు ఏం చేస్తున్నారు..
- ప్రాణానష్టం జరిగాక అధికారులు స్పందిస్తారా..

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిలమత్తూరు పంచాయతీలో బంగారు బావి వీధి లోని స్థంబాలు కిందట కురిసిన వర్షాలకు విరిగి పోవడం జరిగింది. దీంతో సుమారు పది ఇళ్లకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఇప్పటికి ఆ పది ఇల్లు కర్రలు నాటుకోని ఇళ్లకు వైర్లను లాక్కున్న పరిస్థితి, ఇదిలా ఉంటే చిలమత్తూరు ఎస్టి కాలనీ మరియు చోళ అగ్రహారంలోని ట్రాన్సపార్మర్ ఎర్త్ వైర్లు కట్ అయిపోవడం వల్ల వర్షాకాలంలో షాట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నందున ఈ ప్రదేశంలో చిన్న పిల్లలు మూగ జీవాలు సంచరించే ప్రదేశం కావడంతో గ్రామస్థులు బయోందోళన చెందుతున్నారు. విధ్యుత్ అధికారులకు ఈ కట్ అయిపోయిన ఎర్త్ వైర్లతో ప్రాణాపాయం ఉందని విధ్యుత్ అధికారులు ఏఈ, లైన్మాన్ కు చిలమత్తూరు పంచాయతీ ప్రజలు మరియు సర్పంచ్ ఎల్లా.ప్రవీన కిషోర్ పలుమార్లు విన్నవించుకున్నా అధికారులు స్పందించకపోవడంతో గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మూగ జీవాలకు గాని ప్రజలకు గాని విధ్యుత్ ఎర్త్ వైర్లు వలన ఏదైనా ప్రాణా నష్టం జరిగితే దీనికి విధ్యుత్ అధికారుల్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చిలమత్తూరు పంచాయతీ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేసారు. ఇప్పటికైనా సంబంధిత విధ్యుత్ అధికారులు స్పందించి విధ్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని చిలమత్తూరు పంచాయతీ సర్పంచ్ ఎల్లా.ప్రవీణ కిషోర్ విద్యుత్ అధికారులను కోరుచున్నారు...

## ఎర్రచందనం అక్రమ రవాణాపై నిఘా

### -35 లక్షల విలువైన 18 దుంగలు స్వాధీనం, ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్



ప్రజా భూమి:యర్రావారిపాలెం తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి వి.సాయిబాబా ఆదేశాలమేరకు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధి కారి వెంకటరమణకు 12వ తేదీ రాత్రి పింఛ అటవీ ప్రాంతం నుండియర్రావారిపాలెం, భాకరా పేట మీదుగా తమిళనాడుకు కారులో ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం అందింది. రేంజ్ సిబ్బంది మరియు స్ట్రైక్ ఫోర్స్, బేస్ క్యాంప్స్ సిబ్బంది దేవరకొండ బీట్ పరిధిలోని భాకరాపేట – తలకోన రోడ్ నందు గల చర్చి దగ్గర కాపుకాయుచుండగా 13వ తేదీ వేకువజామున ఒక అనుమానిత కారు రావడం గమనించి కారు ను ఆపడానికి ప్రయత్నించగా, కారును చర్చి సమీపములో వదిలి కొందరు స్మగ్లర్లు పారిపోవడానికి ప్రయత్నించగా తమిళనాడుకు చెందిన ఇద్దరు స్మగ్లర్లు అరిమూర్తి కుప్పుసామి, సతీయరాజ్ కమలానాధన్, పేరుగల ఇద్దరని అదుపులోకి తీసుకొనగా, 'డ్రైవర్ తో సహా ఎనిమిది మంది పారిపోయారు. సదరు కారు టొయోట ఫార్చునర్ వాహనంలోని 18 ఎర్రచందం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకొన్న కారు, 18 ఎర్రచనం దుంగలు 546 కిలో లు. వీటి విలువ సుమారు. రూ.35 లక్షలు ఉంటుందని వెంకటరమణ తెలిపారు. మరియు పారిపోయిన తమిళ స్మగ్లర్లు కోసం గాలింపు చర్యలు జరుగు తున్నాయన్నారు. ఈ దాడిలో ఎఫ్.బి.ఓ లు వై.రాజేష్ కుమార్, జి.ప్రదీప్ చంద్, ఎం.సదాశివయ్య, జే.బి. నిఖిల్, డ్రైవర్ హెచ్.శంకర్,టి.ప్రభు తేజ,మరియు ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల క్రికెట్ టీమ్ కు క్రీడా దుస్తులు అందజేత

### -సింగిల్ విండో చైర్మెన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

రాష్ట్ర స్థాయి విజయంతో కప్ సాధించాలని విజయీభవ అంటూ క్రికెట్ టీమ్ ను దీవించిన ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు సింగిల్ విండో చైర్మెన్, త్వరలో శ్రీకాళహస్తిలో జరిగే డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో వరదయ్యపాలెం మండలం జట్టు తరపున పాల్గొననున్న ఉపాధ్యాయుల క్రికెట్ టీమ్ కు సింగిల్ విండో చైర్మెన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డి క్రీడాదుస్తులు వితరణగా అందజేసారు. ఈ సందర్భంగా ఎంఈవోలు సరస్వతి, గున్నయ్య, ప్రధానోపాధ్యుడు రమణయ్య, సింగిల్ విండో చైర్మెన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డి, మన మండల క్రికెట్ టీమ్ ఉపాధ్యాయులు డివిజన్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో విజయంతో కప్ సాధించాలని ఆకాంక్షించారు. కోరిన వెంటనే క్రీడా దుస్తులను అందించిన సింగిల్ విండో చైర్మెన్ ఆణిముత్యం నందకిశోర్ రెడ్డికు కృతజ్ఞతలు తెలుపుతూ..ఎంఈవోలు ప్రధాన ఉపాధ్యాయులు రమణయ్య, ఉపాధ్యాయులు సన్మానించారు. వ్యాయామ దర్శకుడు బందిల కుమార్, పిఈటీ ముద్దుకృష్ణ, ఉపాధ్యాయులు ఆనంద్, రాజు, నాగమల్లేశ్వరి, పాల్గొన్నారు...

## భాష పై పట్టు సాధించాలి



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

గ్యారంటీ ఫౌండేషన్ లిటరసి అండ్ న్యూమరసి కార్యక్రమంలో భాగంగా దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో విద్యార్థులు వర్ణమాల, అక్షరాలు, వివిధ రకాల కృత్యాలతో గుర్తిస్తూ అభ్యసించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కయ్యూరు బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ.. ప్రాధమిక దశలో భాష పై పట్టు సాధిస్తే ఉన్నత స్థాయిలో సరళంగా భాషను నేర్చుకోవడానికి సులభంగా ఉంటుందని అన్నారు. వివిధ ప్రక్రియలలో ఆటల ద్వారా చిన్న గులక, రాళ్ళు ద్వారా విద్యార్థులు అక్షరాలను సాధన చేసారు...

## నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలో నేదురుమల్లి.హరీష్ రెడ్డి నేదురుమల్లి.ప్రసేన్ కుమార్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. గత కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు గ్రామంలో అనేక ప్రాంతాల్లో వర్షపు నీరుతో కూడిన బురద చేరి ప్రజలు రోడ్ల మీద వీధుల్లో నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నెల్లూరుపల్లి హరిజనవాడ ప్రజల విజ్ఞప్తి మేరకు వైసీపీ యువ నాయకుడు నేదురుమల్లి.హరీష్ చంద్రారెడ్డి వెంటనే స్పందించి గ్రామంలో పేరుకుపోయిన బురద మట్టి తొలగించేందుకు జెసిబి ఏర్పాటు చేసి అన్ని వీధుల్లో అడ్డంకులు తొలగించి పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేశారు. నెల్లూరుపల్లి హరిజన వాడలో చర్చికి వెళ్ళే ప్రధాన వీధిలో నడవడానికి ఇబ్బందులు పడుతూ ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని స్థితిలో ఉందని క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక క్రైస్తవ సోదరుల ఇబ్బందులు గుర్తించి మంచి ఆహ్లాదకర వాతావరణంలో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని



అన్నారు. బడికి వెళ్ళే విద్యార్దులు మహిళలు ఇబ్బందులు గమనించి వీధులు అన్ని శుభ్రం చేయడం, దోమలు చేర కుండా బ్లీచింగ్ చేయడం జరుగుతుందని హరీష్ రెడ్డి తెలిపారు. వరుస పండుగలు కావడంతో గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల పట్ల గ్రామ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు...

## రాష్ట్రంలో పరాకాష్టకు రెడ్ బుక్ రాజ్యాంగం

- వైఎస్ఆర్సిపి నాయకుడు నజీర్ ను పోలీసులే అపహరించడంలో ఆంతర్యం ఏమిటి
- నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు
- గూడూరు డివిజన్ లోని వైఎస్సార్సీపీ శ్రేణులకు అండగా ఉంటా వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడి





ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఇప్పటికే వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేశారని తమ రెడ్ బుక్ రాజ్యాంగానికి అనుగుణంగా అన్ని వ్యవస్థలను నడిపిస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.వాకాడు లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తామని పదే పదే కూటమి నాయకులు చెబుతుంటే ఏదో అనుకున్నామని,ఆ రాజ్యాంగం ఇంతదారుణంగా తాలిబన్ల స్థాయిలో ప్రజాస్వామ్యానికి పాతర వేసే విధంగా ఉంటుందని తాము ఊహించలేదన్నారు. వాకాడులో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకుడు నజీర్ ను నెల్లూరు పోలీసులు 41ఏ నోటీసు ఇవ్వడం గానీ, బంధువుల వద్ద సంతకాలు తీసుకోకుండా అపహరించుకొని వెళ్లడం దేనికి నిదర్శనం అన్నారు.రక్షక భటులు అయినా పోలీసులే ఇలా వ్యవహరించడం గతంలో ఎన్నడూ చూడలేదని అన్నారు. వ్యవస్థలన్నింటిని చేతిలోకి తీసుకుని తమకు ఎదురు చెప్పిన వారిని వేధించే తీరు చూస్తే దిగ్రారేతి కలుగుతోందని, అధికారులు గీత దాటితే డిజిటల్ బుక్ లో నమోదు చేసి భవిష్యత్తులో చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు

## సమాజానికి తిరిగివ్వడం మానవ ధర్మం

### -శ్రీసిటీలో సాహితీ వేత్త కిరణ్‌ప్రభ స్ఫూర్తిదాయక ప్రసంగం


ప్రజాభూమి ప్రతినిధి – శ్రీసిటీ, వరదయ్యపాలెం



ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా ఆరోగ్యకరమైన, ఆనందదాయక జీవనం సాగిస్తున్న మనం సమాజానికి కొంత తిరిగివ్వడం మానవ ధర్మం అంటూ ప్రఖ్యాత 'టాక్ షో' ప్రయోక్త, సాహితీ వేత్త కిరణ్‌ప్రభ వ్యాఖ్యానించారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీసిటీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన తన సతీమణి కాంతికిరణ్ తో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో "జీవన సాఫల్యం, సమాజానికి తిరిగివ్వడం" అనే అంశం పై కిరణ్ ప్రభ మాట్లాడారు. ఇందులో భాగంగా కార్ల్ మార్క్స్, గిడుగు రామమూర్తి, దుర్గాబాయి దేశ్ ముఖ్, డా. యల్లాప్రగడ సుబ్బారావు, చక్ ఫీని, జార్జి ఈస్టమన్, చెగువేరా వంటి మహా వ్యక్తుల జీవిత గాధలు, వారు చేసిన సమాజ సేవ, త్యాగాలు, గుప్త దానాలు గురించి కళ్ళకు కట్టినట్టు వివరిస్తూ సూర్తిదాయక ప్రసంగం చేశారు. ఇలాంటి త్యాగధనులను గుర్తు చేసుకుంటూ అందరం సమాజానికి కొంత తిరిగివ్వాలన్నారు. ఇవ్వడంలో ఎంతో తృప్తి ఉందని అలా ఇస్తూ దానిని వ్యసనంగా మార్చుకోవాలని సూచించారు. ఇలా వందలాది ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలను యువ తరాలకు సూర్తి నిచ్చేలా వారి ఆదర్శవంతమైన జీవిత విశేషాలను 'టాక్ షో' ల ద్వారా తాను ప్రధానంగా వివరిస్తున్నట్లు చెప్పారు. అందరూ తన యూట్యూబ్ ఛానల్ ద్వారా దీనిని వినవచ్చని తెలిపారు. ప్రపంచ వ్యాప్త ప్రేక్షకులతో ముడిపడిన టాక్ షో ల వెనుక విస్తృతమైన పరిశోధన, సాధన, ఒక్కో ఎపిసోడ్ కు 25 గంటల శ్రమ దాగి ఉందన్నారు. సాహిత్యం, సినిమా, సామాజిక సమస్యల వంటి అంశాల పై తన ప్రదర్శనలు ఉంటాయన్నారు. కిరణ్‌ప్రభ ఇప్పటి వరకు దాదాపు 800 మంది ప్రముఖ వ్యక్తుల జీవితాలను వివరిస్తూ 1800 రేడియో టాక్ షోలను నిర్వహించారు. ఖచ్చితమైన పరిశోధన, అంతర్దృష్టి కథనాలకు ఆయన ప్రసిద్ధి చెందాడు. రెండవ పర్యాయం శ్రీసిటీలో తన స్ఫూర్తిదాయక ప్రసంగం చేసిన కిరణ్‌ప్రభ ను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా కిరణ్ ప్రభ దంపతులను ఘనంగా సత్కరించారు. శ్రీసిటీ శ్రీవాణి వేదిక ద్వారా భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం, శ్రీసిటీ సమీపంలోని ఇరుగుళం జిల్లా పరిషత్ హైస్కూల్ సందర్శించిన కిరణ్ ప్రభ, అక్కడ విద్యార్థులను ఉద్దేశించి క్రమశిక్షణ, దేశభక్తి, విద్యలో ఎలా రాణించాలి, చెడు అలవాట్లకు దూరంగా ఎలా ఉండాలి వంటి పలు అంశాల పై ప్రత్యేక ప్రసంగం చేశారు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. హైదరాబాద్, తిరుపతి, చెన్నై, సూళ్లూరుపేటకు చెందిన సాహితీప్రియులు, పరిశ్రమల ఉద్యోగులు హాజరై కిరణ్‌ప్రభ బహుముఖ ప్రజ్ఞను మెచ్చుకుని ఈ కార్యక్రమాన్ని ఆస్వాదించారు. ఈ సందరరేగా ప్రేక్షకులు అడిగిన పలు సందేహాలను కిరణ్ ప్రభ నివృత్తి చేశారు...

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడుకి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు పేట బ్రదర్స్ మిత్ర బృందం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





కూటమి ప్రభుత్వం శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రంగినేని.చెంచయ్య నాయుడుని మరియు డైరెక్టర్ గా జనసేన పార్టీ వీర మహిళ మాధవ సునీతని ఎన్నుకోవడం జరిగింది. ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారి శాలువాతో సత్కరించి జనసేన పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, పేట.చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం.శ్రీను, ప్రదీప్ కుమార్, మనీ, మహేష్, కల్లపూడి వెంకటేష్, నవీన్, దినేష్, ఆరిఫ్, మహర్షి రెడ్డి, ముని చంద్ర, రాజా, సాయి, వీర మహిళ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## బూత్ లెవల్ సమస్యలపై దృష్టి సారించిన టిడిపి



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండల కేంద్రమైన వాకాడు హరిజనవాడలో ఈరోజు ఏపీ స్టేట్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పురిమెట్ల కుమారి పర్యటించారు.ఆమె మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు బూతుల్లో ఉన్నటువంటి సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువెళ్లాలని,హరిజనవాడలో ఉన్నటువంటి సమస్యలపై ప్రజలను అడగగా ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి పెట్టాలని వారు తెలిపారు.ఎస్సీ కార్పొరేషన్ లోన్ల ద్వారా వెనుకబడిన కుటుంబాలు అభివృద్ధి చెందాలని అర్హుల జాబితా తయారు చేయమని పార్టీ కార్యకర్తలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి వాకాడు మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి,కాటంరెడ్డి రామలింగారెడ్డి,రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిమానానికి ప్రతీకగా చెంచయ్య నాయుడు ప్రమాణస్వీకారం..

- ఘనంగా .. జనసంద్రంలోనే సాగిన ఘనోత్సవం
- నాలుగు వీధుల్లో వెల్లువెత్తిన ప్రజా ప్రవాహం
- పెరిమిడీ రఘు ప్రజాభూమి ఆర్సీ ఇన్చార్జి శ్రీకాళహస్తి నియోజకవర్గం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రంగినేని చెంచయ్య నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా, కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా జరిగింది. అతిరథ మహారథుల సమక్షంలో జరిగిన ఈ వేడుక శ్రీకాళహస్తి నియోజకవర్గ చరిత్రలో ఒక మరపురాని ఘట్టంగా నిలిచింది.

**కళలు...డప్పులు...డీజే మధ్య ఉత్సవ వాతావరణం**

ప్రమాణస్వీకార వేడుక సాంప్రదాయ నృత్యాలు, కళాకారుల ప్రదర్శనలు, డప్పుల మోతలు, డీజే సౌండ్స్ మధ్య ఉత్సాహంగా ప్రారంభమైంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాది మంది ప్రజలు స్వఛరేదంగా తరలివచ్చి జనసంద్రంగా మారారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చెంచయ్య నాయుడుకు ఆశీర్వాదాలు అందించారు.





నాలుగు వీధుల్లో పూల వర్షం. హారతులతో స్వాగతం నాలుగు వీధుల్లో సాగిన ర్యాలీ పూల వర్షంతో మరింత శోభాయమానంగా మారింది. అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయ కళాకారుల నృత్యాలు, డప్పుల మోతలతో ప్రారంభమైన ర్యాలీ నాలుగు వీధుల గుండా సాగుతూ మార్కెట్ యార్డు వరకు అంగరంగ వైభవంగా కొనసాగింది. నాలుగు వీధుల్లో శ్రీకాళహస్తి మొత్తం కదిలి వచ్చిందా అన్నట్టుగా జనసంద్రం కనిపించింది.

**చెంచయ్య నాయుడు హామీ...**

ప్రమాణస్వీకార సభలో రంగినేని చెంచయ్య నాయుడు మాట్లాడుతూ గతంలో చైర్మన్‌గా పనిచేసిన సమయంలో అనేక మంచి పనులు చేశాను. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో చేసిన సేవలకంటే ఇప్పుడు పదింతలు కష్టపడి పని చేస్తాను. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయక త్వంలో రైతుల సమస్యల పరిష్కారానికి పూర్తిగా కట్టుబడి ఉంటాను. గిట్టుబాటు ధరల నుంచి ఎరువుల వరకు రైతులకు ఎదురయ్యే ప్రతి సమస్యపై దగ్గరుండి స్పందిస్తాను అని హామీ ఇచ్చారు.

**ప్రజలతో ఆప్యాయంగా మమేకం...**

ర్యాలీ సందర్భంగా చెంచయ్య నాయుడు, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాలుగు వీధుల్లోని ప్రజలను పలకరిస్తూ ఆప్యాయంగా మమేకమయ్యారు. ప్రజల అభివాదాలు, ఆశీర్వాదాల మధ్య ప్రమాణస్వీకార మహోత్సవం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొని నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదంతో సభకు మరింత ఊపు తెచ్చారు. పార్టీ, కూటమి నాయకులు, కార్యకర్తలు నలుమూలల నుంచి తరలివచ్చి నినాదాలతో



నాలుగు వీధులను మార్మోగించారు.

**ఏది ఏమైనా.....ప్రజాభిమానానికి నిలువెత్తు ఉదాహరణ...**

మొత్తంగా రంగినేని చెంచయ్య నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమం శ్రీకాళహస్తిలో ప్రజాభిమానానికి ప్రతీకగా నిలిచి, తెలుగుదేశం పార్టీ శక్తి, ఐక్యతను చాటే ఘన ఘట్టంగా మారింది.

# పోడార్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షిక క్రీడోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లా తిరుపతి తుకివాకం దగ్గర పోడార్ ఇంటర్నేషనల్ స్కూల్ లో విన్టేక్స్ 2025 – 26 వార్షిక క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. స్కూల్ దగ్గరికి వచ్చేసిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి, దుశ్శలవతో సత్కరించారు.





ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల జీవితంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టుతో అంకిత భావం పెరుగుతుందన్నారు. గెలుపు, ఓటమి కంటే ప్రయత్నం, క్రీడా స్ఫూర్తి ముఖ్యమని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో జీవిత సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటారని అన్నారు. పిల్లలు చదువు పాటు క్రీడలలో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## పన్నూరు ఆదిఆంధ్రవాడలో గుంతల్లో నిలిచిన మురుగునీరు

### మురికి కాలువలు ఏర్పాటు చేయండి

ప్రజాభూమిప్రతినిధి – విజయపురం



మండలంలోని పన్నూరు ఆధిఆంధ్రవాడలో నెల రోజుల క్రితం పైప్ లైన్ మరమ్మతు కోసం గోతులు తీసి మరమ్మతు చర్యలు చేపట్టారు. కానీ తవ్విన గుంతలను పూడ్చక పోవడం వలన మురుగునీరు గుంతల్లో నిలువ ఉండడంతో దోమలు వృద్ధి చెంతున్నాయని, అంటు రోగాలు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. మురగునీటితో పాటు తాగునీరు కూడా కలుషితం అవతున్నదని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, గంతలను పూడ్చడంతో పాటు మురికినీటి కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## త్రాగునీరు కోసం పాఠశాల విద్యార్థుల అగచాట్లు

ప్రజాభూమి ప్రతినిధి – పెళ్లకూరు

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల పరిధిలోని శిరసనంబేడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠశాలలో అవసరమైన వాడుక నీరు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఆ పాఠశాలలోని విద్యార్థులు అమాయకత్వం చూస్తే అందరూ నవ్వుకోవాల్సిందే. చెడిపోయిన బోరులో నీరు వస్తాయని విశ్వ ప్రయత్నాలు చేసినా చుక్కా నీరు రాక నిరుత్సాహ పడుతున్నారు. భోజనానికి ముందు హ్యాండ్ వాష్ చేసుకోవాలన్న భోజనం తర్వాత ప్లేట్లు శుభ్రం చేసుకోవాలన్న చాలీ చాలని నీటితో సరి పెట్టుకోవాల్సి వస్తుంది. ఎన్నో నెలలుగా మరమ్మతుకు గురైన బోరు రిపేరు చేయాలని మండల అధికారులకు సమాచారం ఇచ్చిన ఈ బోరు మరమ్మతుకు నోచుకోక పాఠశాల ఆవరణంలో నీరు రాక నిరుపయోగంగా ఉంది. వాష్ రూమ్ లకు అవసరమైన నీరు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు వారి గృహాలకు పోవాల్సి వస్తుంది. ఈ పాఠశాలలో త్రాగు, వాడుక నీరు ప్రధాన సమస్యగా ఉంది. మండల పరిధిలో అసలు బోరు మెకానిక్ ఉన్నారా! ఉంటే ఎందుకు ఈ బోరు మరమ్మతు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్య మండల ఎంపీడీవో, ఎంఈఓ, ఎందుకు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్య పరిష్కరించకుంటే కలెక్టర్ పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేయాలని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు...



## ఎర్రచందనం అక్రమ రవాణాపై అటవీ శాఖ దాడి

### 35 లక్షల విలువైన 18 దుంగలు స్వాధీనం, ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి వి.సాయిబాబా ఆదేశాల మేరకు భాకరాపేట రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎన్.వెంకటరమణకు శుక్రవారం రాత్రి పింఛ అటవీ ప్రాంతం నుండి ఎర్రావారిపాలెం, భాకరాపేట మీదుగా తమిళనాడుకు కారులో ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని వచ్చిన సమాచారం మేరకు అటవీశాఖ రేంజ్ సిబ్బంది మరియు స్ట్రైక్ ఫోర్స్, బేస్ క్యాంప్స్ సిబ్బంది దేవరకొండ బీట్ పరిధిలోని భాకరాపేట, తలకోన రోడ్ నందు చర్చి దగ్గర కాపుకాయుచుండగా శనివారం వేకువ జామున 01.00 గం.లకు ఒక అనుమానిత కారు రావడం గమనించి కారును ఆపడానికి ప్రయత్నించగా..కారును చర్చి సమీపములో వదిలి కొందరు స్మగ్లర్లు పారిపోవడానికి ప్రయత్నించగా తమిళనాడుకు చెందిన ఇద్దరు స్మగ్లర్లు అరిమూర్తి కుప్పుసామి, సతీయరాజ్ కమలానాధన్, ఇద్దరని అదుపులోకి తీసుకొనగా డ్రైవర్ తో సహా ఎనిమిది మంది పారిపోయారు. సదరు కారు టొయోట ఫార్చునర్ వాహనంలోని 18 ఎర్రచందం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకొన్న కారు మరియు 18 ఎర్రచనం దుంగలు 546 కిలోలు. వీటి విలువ సుమారు. రూ.35 లక్షలు మతింపు వేయడమైనదని వెంకటరమణ తెలిపారు. మరియు పారిపోయిన తమిళ స్మగ్లర్లు కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి. ఈ దాడిలో ఎఫ్.బి.ఓ లు వై.రాజేష్ కుమార్, జి.ప్రదీప్ చంద్, ఎం.సదాశివయ్య, జే.బి. నిఖిల్, డ్రైవర్ హెచ్.శంకర్, టి.ప్రభు తేజ, మరియు ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు...

## క్రిస్మస్ కు అర్థవంతమైన సేవ

### - నక్క హరిజనవాడలో 35 కుటుంబాలకు బెడ్‌షీట్ల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని డాక్టర్ జె.డి.థామస్ సహాయ సహకారాలతో సిపిఐ ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం నాలుగో వార్డు నక్క హరిజనవాడలో 35 నిరుపేద కుటుంబాలకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదలకు సహాయ సహకారాలు అందించడంలో తమ వంతు బాధ్యతగా ముందుంటామని తెలిపారు. అవసరంలో ఉన్నవారికి తోడ్పాటు అందించడమే నిజమైన క్రిస్మస్ పండుగ సారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య, చారులత, హరి, జాన్, మురళి, జనార్ధన్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## 15న మేమున్నాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఈ నెల 15వ తేదీ సోమవారం మేమున్నాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోవా బ్లడ్ బ్యాంకు, అమరావతి గెస్ట్ ఇన్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు మేమున్నాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూరాకు గోపి, సివి రామన్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గాదిరెడ్డి.గోపి తెలియజేశారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని సివి రామన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాటికి పోయే ప్రాణాలను గూటికి చేర్చే మహత్తర కార్యక్రమం రక్తదానం అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ఈ పుణ్య కార్యక్రమములో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివి రామన్ డిగ్రీ కళాశాల ఏవో వెంకటేశ్వర్లు, మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు వై.అధ్విక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట పంచాయతీ శ్యామసుందరపురానికి చెందిన గండికోట.కస్తూరయ్య అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంటే గూడూరు శాసన సభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ సహకారంతో..తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చు నిమిత్తం 8000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వార్డు మెంబర్ సుహాసిని మాట్లాడుతూ.. నిరుపేద అయిన గండికోట కస్తూరయ్య ఆటో తోలుతూ జీవన సాగిస్తుంటారు. ఆయన అనారోగ్యంగా ఉంటున్నారు అని తెలుసుకొని అతనికి ఆర్థిక సాయం చేసినందుకు మా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ కి, మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు షేక్ శంషుద్దీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు తల్లం.శ్రీనివాసులు, నంద మోహన్ తదితరులు పాల్గొన్నారు...

## సర్పంచ్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



శ్రీపద్మావతి అమ్మవారి దివ్య ఆశీస్సులతో తిరుచానూరులో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. గ్రామ పంచాయతీ కాంప్లెక్స్‌లో సర్పంచ్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం భక్తుల విశేష స్పందనను పొందింది. ప్రతి శనివారాల్లో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమం ఈ వారం మరింత విశేషంగా సాగింది. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు, స్థానికులు, కుటుంబ సభ్యులు, చిన్నారులు, వృద్ధులు ఒకే చోట చేరి భక్తి భావంతో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందరరేగా సర్పంచ్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ..అన్నదానం మహాదానం. భక్తులకు సేవ చేయడం అమ్మవారి సేవ చేసినట్టే. ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తాం అని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, నీడా వసతులు, కూర్చునే ఏర్పాట్లు పంచాయతీ సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించారు. ప్రతి శనివారం కొనసాగుతున్న ఈ అన్నదానం కార్యక్రమం గ్రామ ప్రజల్లో భక్తి భావనతో పాటు ఐక్యత, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తోందని భక్తులు అభిప్రాయపడ్డారు...



## నేరాలపై నిఘా పెడదాం - డి.ఎస్.పి గీత కుమారి

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు




వాకాడు... నేరాలు,చోరీలు పై ప్రత్యేక నిఘా పెడతామని గూడూరు డి.ఎస్.పి గీత కుమారి తెలిపారు.శనివారం వాకాడు మండల పోలీస్ స్టేషన్ గూడూరు డిఎస్పి గీతా కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోనే రికార్డులను పరిశీలించారు, ప్రభుత్వ నిబంధన ల ప్రకారం ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని నూతనంగా వచ్చిన ఎస్సై నిఖిల బాబుకు ఆదేశాలు జారీ చేసింది, ఎస్సై నిఖిల్ బాబుకు సలహాలు ఇచ్చారు. ఈ సందరరేగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రతి మండలాల్లో చోరీలు, నేరాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు.ఆమె వెంట వాకాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ బాబు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలవరం అభివృద్ధి కోసం 50 కోట్ల నిధులకు వినతి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో భేటీ అయిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి**

పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, ముఖ్యంగా రహదారి నిర్మాణాల కోసం సుమారు 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు. అలాగే కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు , ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు నాయకుల మధ్య సుమారు ఒక గంట పాటు సుదీర్ఘంగా చర్చ జరిగింది. పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర? సహకారం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.

## రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసి అప్పులు మిగిల్చిన జగన్

- మంత్రి రామానాయుడు
- వడ్లవాని పాలెం గ్రామంలో 47 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

వైసిపి ఐదేళ్ల పాలనలో మొత్తం తుడిచిపెట్టుకుపోయి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పులు మిగిల్చిన ప్రజా ద్రోహి జగన్ అని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. నేడు ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. పాలకొల్లు మండలం వడ్లవానిపాలెం గ్రామంలో ఆర్ జి ఎస్ ఏ నిధులు 32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణ పనులకు, పెచ్చెట్టి పాలెం లో ఓఎన్జిసి నిధులు 15 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ముఖ్యంగా పెద్ద సంఖ్యలో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. దొంగకు తాళాలిస్తే దోచుకుపోయినట్లుగా గత ప్రభుత్వం దోపిడీ, లూటీ తో ప్రతి వ్యక్తిపై 2.40లక్షలు అప్పు మోపగా కూటమి ప్రభుత్వం మాత్రం ఆ భారాన్ని మీపై వేయకుండా చేసిన అప్పును, వడ్డీని చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తుందన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే గోచిగుడ్డ కూడా మిగిలేది కాదన్నారు. జగన్ కేంద్రం నుండి పంచాయితీలకు ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించాడన్నారు. పంచాయితీలకు నిధులు లేక సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక సర్పంచులు జోలిపట్టుకుని బిక్షాటన చేసేలా చేశాడన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తాగునీటి అవసరాలకు కనీసం బ్లీచింగ్, ఫిల్టర్ బెడ్ ల్లో ఇసుక మార్పిడులకు అర్ధ రూపాయి ఖర్చు చేయలేదన్నారు. నేడు స్దానిక సంస్దలను బలోపేతం చేసేలా చంద్రబాబు ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయితీ జమ చేస్తున్నారన్నారు. పల్లెపండుగ కార్యక్రమం ద్వారా పంచాయితీల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. గ్రామ స్వరాజ సాధనకు పంచాయతీరాజ్ పాలనలో వ్యవస్థాగతమైన సంస్కరణలు కూటమి ప్రభుత్వం తీసుకొస్తుందని చెప్పారు. పంచాయతీ రాజ్ ద్వారా గ్రామీణ రహదారుల అభివృద్ధికి 2వేల కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జల జీవన్ మిషన్ కింద 85 వేల కోట్లు అవసరం కాగా కేంద్రంలో కేవలం 27 వేల కోట్లు మాత్రమే అడిగారని... కూటమి ప్రభుత్వంలో జల జీవన మిషన్ పథకం 2024 కు ముగిసిన మళ్లీ 2028కు పొడిగించేలా 2250 కోట్లు తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే విశాఖలో కాగ్నిజెంట్‌తో పాటు ఐటి సంస్థలను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. గత వైసిపి పాలనలో జగన్కు భయపడి రాష్ట్రం నుంచి పారిపోయిన పారిశ్రామికవేత్తలను మళ్లీ తీసుకువచ్చి పెట్టుబడులు పెద్ద ఎత్తున పెట్టిస్తున్నామన్నారు. గత 5ఏళ్ళు వైసిపి నాయకులు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుని, వ్యవస్దలను నాశనం చేస్తే, చంద్రబాబు గాడిలో పెడుతున్నారని, ఆయనకు అండగా పవన్ కళ్యాణ్, తోడుగా మోడీ లు ఉన్నారన్నారు. గ్రామంలో గత టిడిపి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని గత వైసిపి పాలనలో రూపాయి పని నోచుకోలేదన్నారు. నేడు మళ్ళీ కూటమి ప్రభుత్వంలో నిధులు ఇబ్బందులు ఉన్న ఓఎన్జిసి నుంచి సి ఎస్ ఆర్ ఫండ్స్ 15 లక్షల తీసుకువచ్చి స్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. మరో 35 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణ పనులు చేస్తున్నామని భవిష్యత్తులో ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు అవసరమైన అన్ని పనులు చేస్తామని మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు తాసిల్దార్ యడ్ల దుర్గా కిషోర్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ మోహన్, గ్రామ పెద్దలు, మాజీ ఉపసర్పంచ్ పెనుమత్స సాయిరాజు,కూటమి నాయకులు ఉన్న మట్ల కబర్ది, సర్పంచ్ పెనుమత్స పద్మ, ఎంపీపీ చిట్టూరి కనక లక్ష్మి, పాముల రజని కుమార్, తుల రామలింగేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెనుమత్స శ్రీనివాసరాజు , యేసు రాజు, అల్లం బుజ్జి, కలిదిండి రామచంద్రరాజు, సాధనాల దుర్గబాబు, జోగు దుర్గారావు తమ్మిరెడ్డి చిన్న, తమ్మి రెడ్డి తేజ, భావిన విజయ్ కుమార్, కసుకుర్తి శ్రీలక్ష్మి, కాస పద్మ, బొల్ల రామకృష?, పెనుమత్స పెనుమత్స సత్యనారాయణ రాజు, నెక్కింటి ఆదినారాయణ, బోడపాటి వెంకటనారాయణ, బుజ్జి, కుక్కల సత్యనారాయణ, పోతుల సూరి బాబు, గ్రామ ప్రజలు తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రికి పయనమైన భవానీలు



**ప్రజాభూమిప్రతినిధి – పెదపాడు**

పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో కొంతమంది గ్రామస్తులు భవానీ దీక్ష స్వీకరించారు. 40 రోజులు పైగా అక్కుంటిత దీక్ష పాటించి, రోజు చన్నీటి స్నానం, నేల మీద పడక భక్తి శ్రద్ధలతో కఠోర దీక్షపూని ఆ దీక్ష విరమణ కై కొండకు బయలుదేరిన స్వాముల ఇరుముడులతో కనకదుర్గమ్మ ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మాల ధారణ ధరించిన స్వాముల బంధు వర్గం, స్నేహితులు, గ్రామస్తుల నడుమ భవానీల ఇరుముల కార్యక్రమం పూర్తయింది. అనం తరం అమ్మవారి ఆలయంలో భిక్ష స్వీకరించి, దీక్ష విరమణ పై విజయవాడ పైనమయ్యారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ బయలుదేరారు. మాల ధరించిన భవానీలతో గ్రామంలో ఉన్న కొంతమంది భక్తులు విజయవాడ పైనమయ్యారు. ఈ రాత్రి విజయవాడ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని, ప్రదక్షణ పూర్తయిన తర్వాత మాల విరమణ కార్యక్రమం ఉంటుందని భవానీ భక్తుల పేర్కొన్నారు. వసంతవాడ గ్రామం నుంచి 100 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## గోల్డెన్ జూబ్లీ ఫెస్ట్ పోటీల్లో హీల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

కృషా? జిల్లా ఉయ్యూరు ఎ.జి అండ్ ఎస్.జి. కాలేజీ ఆవరణలో డిసెంబర్ 9, 10 తేదీలలో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ ఫెస్ట్ పోటీల్లో మండల పరిధిలోని తోటపల్లి హీల్ స్కూల్ విద్యార్థులు అదుతే ప్రతిభ కనబరిచారు. అండర్–14 విభాగంలో వాలీబాల్ పోటీల్లో హీల్ స్కూల్ జట్టు ప్రథమ స్థానాన్ని సాధించి పతకంతో పాటు రూ.15,000 నగదు బహుమతిని గెలుచుకుంది. అలాగే నృత్య విభాగంలో ప్రథమ స్థానం సాధించి పతకంతో పాటు రూ.8,000 నగదు బహుమతి, ఖో–ఖో పోటీల్లో తృతీయ స్థానం సాధించి రూ.5,000 నగదు బహుమతిని పొందినట్లు హీల్ స్కూల్ ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతా చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన అభినందన కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, కార్యదర్శి తాతినేని లక్ష్మి, సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మిక్కిలినేని హరీష్, కోచ్ జెట్లీ తదితరులు గెలుపొందిన విద్యార్థులను అభినందించి వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

## నెక్స్ట్ జన్ వారి సౌజన్యంతో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

గ్రామాల అభివృద్ధిలో దాతల సహకారం ఎంతో అభినందనీయం అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పి4 స్ఫూర్తితో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో మరెంతో మంది దాతలు స్వఛ్ఛందంగా ముందుకు రావాలని దెందులూరు ఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఏలూరు రూరల్ మండలం కోటేశ్వర దుర్గాపురం గ్రామంలో నెక్స్ట్ జెన్ సంస్థ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం సహకారంతో గ్రామ ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించే లక్ష్యంతో సుమారు రూ.11 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన నూతన వాటర్ ప్లాంట్ ను శనివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి, దాత సుబ్రమణ్యం గారికి స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు పూలమాలలతో శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. దాత అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమ సొంత గ్రామం జాలిపూడి తో పాటు ఏలూరు రూరల్ మండలం పరిధిలోని సమీప గ్రామాల అభివృద్ధికి సైతం తమ సంస్థ తరపున అండగా ఉంటామని ప్రజల త్రాగునీటి సమస్యలు తీర్చడానికి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ " గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే సమర్థవంతమైన ప్రభుత్వంతోపాటు దాతలు సహకారం కూడా ఎంతో అవసరమని, రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబాలకు అండగా ఉండాలని లక్ష్యంతోనే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఆ కార్యక్రమం సూర్తితో మరెంతో మంది దాతలు అభివృద్ధి సంక్షేమాల కార్యక్రమాల్లో స్వఛ్ఛందంగా భాగస్వామ్యం కావాలని తెలిపారు.. స్వగ్రామం జాలిపూడితోపాటు ఏలూరు రూరల్ మండలంలోని పలు గ్రామాల ప్రజల త్రాగునీటి సమస్యలు పరిష్కరించడానికి నెక్స్ట్ జెన్ అధినేత అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం అందిస్తున్న దాతృత్వ సేవలు ఎంతో అభినందనీయమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధ్వాన్నంగా ఉన్న రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తునే, మరోవైపు గంటల వ్యవధిలో ధాన్యం బకాయిలు చెల్లిస్తూ, అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాల ద్వారా రైతన్నలకు అండగా నిలుస్తూ, తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి సంక్షేమ పథకాల ద్వారా మహిళా లోకానికి భరోసానిస్తూ, యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహించడంతోపాటు పారిశ్రామిక అభివృద్ధికి సైతం కూటమీ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు సైదు సత్యనారాయణ, నేతల రవి, పైడిపాటి శేఖర్, పాపారావు, మరడాని రమేష్ సహా పలువురు కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు భవానిని అభినందించిన మంత్రి నిమ్మల



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలుగా నియమితులైన పాలకొల్లు పట్టణానికి చెందిన టిడిపి మహిళా నాయకురాలు, సాధికార మిత్ర అయిన పెండ్యాల భవాని శనివారం మంత్రి నిమ్మల రామానాయుడును మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కుటుంబ సభ్యులతో కలిసి కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌తో కలిసి బోర్డ్ సభ్యురాలుగా నియమితులైన భవాని దంపతులను దుస్సాలుతో అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మలకు భవాని దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ యానంలో బీచ్ పనులు వేగవంతం

**ఎమ్మెల్యే ఆనందరావు**





**ప్రజాభూమి ప్రతినిధి – ఉప్పలగుప్తం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్ యానంలో శరవేగంతో జరుగుతున్న ఆంధ్ర గోవా బీచ్ పనులు ఎమ్మెల్యే ఆనందరావు కలలకు ప్రతిరూపం సంక్రాంతికి సర్వాంగ సుందరంగా ముస్తాబు 4,000 మంది కూర్చునే విధంగా ఓపెన్ ఆర్డిటో రియం లైఫ్ ఫిష్ ప్రత్యేకతతో హెూటల్ నిర్మాణం యానం నుంచి బీచ్కు దగ్గర దారి నిర్మాణం ప్రతిరోజు సందర్శకులు రాక. వైట్ సాండ్ బీచ్ అందరినీ ఆకట్టుకుంటుందని అమలాపురం శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు కృషి ఫలితమే నని బిజెపి పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అన్నారు, సముద్రతీరం అంతా వైట్ సాండ్ తో నిండి గ్రీన్ కలర్ లో వాటర్ దర్శనమిస్తూ పర్యాటక ప్రేమికులను కట్టిపడేస్తుందని ఇప్పుడు ఆ బీచ్‌ను ఆంధ్ర గోవా బీచ్‌గా పిలుచుకుంటున్నారు అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనంద రావు చొరవతో గత ఏడాది బీచ్ ను ప్రమోట్ చేసేటందుకు నేషనల్ బీచ్ వాలీబాల్ పోటీలు పెట్టి దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చారు, అలాగే సంక్రాంతికి సంబరాలు ఏర్పాటు చేసి సినీ మ్యూజికల్ నైట్ ఆర్కెస్ట్రాలతో రోజుకు లక్ష నుండి రెండు లక్షల మంది బీచ్ కి వచ్చి సంక్రాంతి సంబరాలు చూసే విధంగా ఎమ్మెల్యే ఆనందరావు ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు ,అలాగే కేంద్ర టూరిజం కూడా ఇక్కడ పర్యటన చేసి తగిన నిధులను ఏర్పాటు చేసినట్లయితే కోనసీమలో కూడా ఒక బీచ్ తయారవుతుందని అలాగే ఎన్డీఏ కూటమి తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్ర గోవా బీచ్ పర్యటన చేయాలని అలాగే కేంద్రం సంస్కృతిగా పర్యటక శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని బిజెపి పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అన్నారు. అలాగే అమలాపురం శాసన సభ్యులు ఆనందరావు ఆంధ్ర గోవా బీచ్ గురించి చేసే కృషి మరువలేనిదని అభివృద్ధి ప్రదాతగా నిలిచిపోతారని బిజెపి పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అన్నారు ,

## యేసు క్రీస్తు ప్రార్ధన మందిరంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ముఖ్య అతిధిగా హైదారాబాద్ దైవజనులు సైమన్ శ్రీ కమల్**



**ప్రజాభూమిప్రతినిది – ఏటపాక**

మద్దులగూడెం గ్రామంలో యేసు క్రీస్తు ప్రార్ధన మందిరంలో స్థానిక సంఘ కాపరి స్యాముయేల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి ముఖ్య అతిధిగా విచ్చేసిన దైవజనులు సైమన్ శ్రీ కమల్ యేసు క్రీస్తు జననం గురించి అద్భుతమైన సందేశం ఇచ్చినారు .ఈ కార్యక్రమలో దైవజనులు సైమన్ శ్రీ కమల్ , కే వి కాంతారావు, స్థానిక సంఘ కాపరి స్యాముయేల్ శ్రీనువాస్ , సంఘ విశ్వాసులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నష్టాల బాటలో మద్యం వ్యాపారులు

- కమిషన్ పెంచకపోవడంతో వ్యాపారులు గగ్గోలు
- రాబోయే కాలంలో మళ్ళీ ప్రభుత్వం చేతికే మద్యం వ్యాపారాలు



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాల వ్యాపారులు నష్టాలు ఊబిలో కొట్టు మిట్టాడుతున్నట్లు సమాచారం. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా 33 96 మద్యం దుకాణాలు, ప్రైవేట్ గా వ్యాపారులు లాటరీలో దుకాణాలను దక్కించుకుని నడుపుతున్న విషయం తెలిసిందే. అలాగే 840 బార్లు కూడా నిర్వహిస్తున్న విషయం తెల్సిందే.ప్రైవేట్ గా వ్యాపారులు లాటరీలో 20శాతం కమిషన్ వస్తుందని ఆశతో ఎన్నో దుకాణాలకు తిరిగిరాని దరఖాస్తు మొత్తాలతో లక్షలాది రూపాయలు పోగొట్టుకున్న విషయం కూడా తెలిసిందే. అయితే రాష్ట్ర ప్రభుత్వం 13% కమిషన్ నుంచి ఇవ్వకపోవడంతో మెయింటినెన్స్ చార్జీలు పెరిగి పోవడం, మరో వైపు కనీసం అదనంగా బాటిల్కు పది రూపాయలు కూడా పెంచుకోనీయకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో మద్యం దుకాణాల వ్యాపారులు ఈ వ్యాపారాలు నిర్వహించడం మోయలేని భారంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. పర్మిట్ రూములు ఇచ్చినప్పటికీ గిట్టుబాటు కావడం లేదని వ్యాపారులు ఆవేదన చెందడం గమనార్హం. కొందరైతే ఏపీలో గిట్టుబాటు కాక పోవడంతో తెలంగాణలో వ్యాపారాలు నిర్వహించుకోవడానికి తరలి వెళ్ళిపోతున్నట్లు తెలిసింది. బార్లు విషయంకు వస్తే ఒకవైపు మద్యం దుకాణాలకు పర్మిట్ రూములు అనుమతిలు ఇచ్చేయడం, మరో వైపు బార్ల అద్దెలు, మెయింటినెన్స్ చార్జీలు పెరిగిపోవడంతో బార్లలో విక్రయాలు లేక దిక్కుతోచని స్థితిలో కొట్టి మాట్లాడుతున్నట్లు సమాచారం.

**రాబోయే కాలంలో మళ్లీ ప్రభుత్వం చేతికి అమ్మకాల పగ్గాలు?**

మద్యం దుకాణాలు, బార్లు కు కూడా మద్యంపై కమిషన్ పెంచకపోవడంతో నష్టాలు బాటలో నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ కాలపరిమితి అనంతరం మద్యం దుకాణాలు లాటరిలకు, బార్లకు కూడా ఎవరు ముందుకు రాకపోవడంతో రాకపోయే కాలంలో గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్వహించే అవకాశం లేకపోలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ 20% పెంచకుండా ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో మళ్ళీ ప్రైవేటు వ్యాపారులు మద్యం దుకాణాల కోసం లాటరీలో పాల్గొంటారా లేక వదిలేస్తే ప్రభుత్వమే ఈ వ్యాపారం నిర్వహిస్తుందా అనేది వేచి చూడాల్సిందే మరి.

## గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సొంగా సందీప్‌కు చిరు సన్మానం



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు**

గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ అధ్యక్షులు మధుసూదన్ రావు కార్యదర్శులు యర్రా జయదాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన సొంగా సందీప్‌ను ఘనంగా దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సొంగ సందీప్ మాట్లాడుతూ చిన్న వయసు లోనే రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ, బీసీ, మైనారిటీలకు సముచిత స్థానం ఇస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ సొంగా మధుసూదన్ మాట్లాడుతూ వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సందీప్‌ను ఎన్నుకోవడంతో ఆయన జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ వైయస్సార్సీపి కొవ్వాడ దుర్గారావు, పొలిమేర రవి, తోమాటి మధు పాల్గొన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# ప్రజాభూమి

జనరల్ 13

ఆదివారం 14, డిసెంబర్ 2025


# గుడి దగ్గరే గుండాయిజం








- యూనియన్ ముసుగులో దారుణాలకు పాల్పడుతున్న డ్రైవర్లు
- కాసులకు కక్కుర్తిపడుతున్న ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యనిర్వహణ అధికారి

ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ పాద వల్లభుని సన్నిధి లో గత కొన్ని నెలలుగా రౌడీయిజం రాజ్యం ఏలుతోంది యూనియన్ ముసుగులో కొందరు ఈ దారుణాలకు పాల్పడుతున్నారు నిత్యం అధిక భక్తులతో పూజా కైంకర్యాలు తో దత్త నామ స్మరణతో విరాజిల్లుతున్న దత్తక్షేత్రం ఇప్పుడు రౌడీ మూకల అల్లర్లతో గొడవల్తో మారుమోగుతుంది వివరాల్లోకి వెళితే పిఠాపురం ప్రాచీన స్వయంభూ దత్త క్షేత్రా గా ప్రసిద్ధి గాంచిన శ్రీ పాద వల్లభుని ఆలయానికి దేశం నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు ట్రైన్ ,బస్, క్యాబ్ ల ద్వారా వస్తుంటారు వారికి పిఠాపుర పరిసర ప్రాంతాలలో ఉన్న దేవాలయాలను సందర్శించడానికి కొందరు ఆటో,కార్ స్టాండ్ ఏర్పాటుచేసుకొని బ్రతుకు తెరువు తో జీవనం సాగిస్తున్నారు%®ా%ఐయితే ఇక్కడివరకు బాగానే ఉంది గత కొద్ది నెలలుగా వీరిలో మార్పు మొదలైంది వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తుల దగ్గర నుండి అధిక వసూళ్ల దందా కు తెరతీశారు దీంతో యాత్రికులు వేరే వాహనాలను బుక్ చేసుకోవడంతో యూనియన్ స్థాపించి వేరే వాహనాలకు అనుమతి లేకుండా తీర్మానం చేసి దందా కొనసాగిస్తున్నారు యూనియన్ లో సభ్యత్వం పొందాలంటే లక్షలు చెల్లించాలి మరియు రాజకీయ నాయకుని సిఫారసు లేఖ తప్పనిసరి దీంతో యాత్రికులపై దారి దోపిడీ తప్పడం లేదు కాదని ఎవరూయిన ఎదురు తిరిగితే అది కారు ఎండ అయినా కటిక చీకటి ఐనా వారిని ఏ వాహనదారుడు తీసుకువెళ్లడానికి లేదు ఎవరు అయినా సహాయం చేస్తే వారి పని ఐపోయినట్టే దీనిపై భక్తులు కార్యనిర్వహణ అధికారికి అనేక సార్లు పిర్యాధులు చేసినప్పటికీ ఫలితం లేదు ఎందుకు అంటే వారికి ముడుపులు అందుతున్నాయని ప్రచారం అంతే కాకుండా యాత్రికుల సమాచారం ఎవరెవరు దర్శనం కోసం ఆన్ లైన్ బుకింగ్,ఎక్కడెక్కడ నుండి వస్తున్నారు ఎంత మంది వస్తున్నారు ఎక్కడ దిగుతున్నారు అనే సమాచారం వారి దగ్గరనుండే వస్తుందని ఆరోపణలు ఉన్నాయి దీంతో ఇటీవల డ్రైవర్ల దౌర్జన్యాలు తార స్థాయికి చేరుకున్నాయి యూనియన్ లో ఆధిపత్యం కోసం గతం లో యూనియన్ సభ్యులలో వారిలో వారే బాహా బాహీ కి దిగి ఒక వ్యక్తి ని తీవ్రం గా గాయపరిచారు ఈ సంఘటన ఆ ప్రాంత ప్రజలందరిలో తీవ్ర భయాందోళనకు నెట్టింది పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు మిగిలిన యూనియన్ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఇటువంటి దారుణాలు చేస్తే రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు కానీ వారికి ఇవి ఏమీ పట్టలేదు కదా నిన్న దర్శనం కోసం వచ్చిన భక్తులు తమ కారుని పార్కు చేస్తుండగా బయట వ్యక్తుల వాహనాలు ఇక్కడ పార్క్ చేయకూడదని వారిపై కత్తులు,స్క్రూడ్రైవర్ లతో దాడికి పాల్పడ్డారు పైగా అడ్డుపడిన స్థానికులపైన దాడి చేశారు ఇది ఇలాగే కొనసాగితే ఆలయ ప్రతిష్ట దెబ్బతింటుందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజక వర్గంలోనే ఇంత దారుణాలు జరుగుతున్నా ఎంఎల్ఏ అందుబాటులో లేకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు

## కోటి సంతకాలు పూర్తయిన సందర్భంగా రేపు ర్యాలీ

### కో ఆర్డినేటర్ డాక్టర్, శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

డా బి.ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా 7 నియోజకవర్గల నుంచి ఇటీవల అమలాపురం చేర్చిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా సేకరించిన పత్రాలను వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమం సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీనిధి హాస్పటల్ ఎదురు పాత వెంకటరామ థియేటర్ దగ్గర నుంచి అమలా పురం హైస్కూల్ సెంటర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం –గడియార స్తంభం సెంటర్– ఇదరపల్లి వరకు ర్యాలీ తదుపరి ర్యాలీ అం బాజీపేట మీదుగా జరుగుతుందని తెలిపారు ,అమలాపురం నియోజకవర్గంలో ఉన్న వై. యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు అభిమానులు అందరూ పాల్గొనవలసిం దిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ డా ,పినిపే శ్రీకాంత్ తెలిపారు,

## గ్రామాల భివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట – ఎమ్మెల్యే బండారు

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

కొత్తపేట – కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివ ృద్ధి వేగవంత మైందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానం దరావు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయక త్వంలో గ్రామీణ మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ్ యోజన (పీఎంఎజివై) పథకం కింద ఆత్రేయపురం మండలం వద్దిపర్రు, పులిదిండి గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం రూ.40 లక్ష లు మంజూరు కావడం ఇందుకు నిదర్శనమ న్నారు. గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎమ్మెల్యే సత్యానందరావు క ృతజ్ఞతలు తెలిపారు.

# యువత కు దిశ నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే వర్మ

### ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో శనివా రం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అధ్యక్షతన రాజావారి కోట ఆవరణలో గల తెలుగుదేశం పార్టీ కార్యలయం నందు నియో జకవర్గం యువత సోషల్ మీడియా సభ్యులకు మరియు పిఠాపురం టౌన్ మండల గొల్ల ప్రోలు టౌన్ మండల మరియు యు.కొత్తపల్లి మండల యువత సోషల్ మీడియా సభ్యులకు సమావేశం జరిగింది. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు ఏదైతే ఉన్నాయో అవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత సోషల్ మీడియా, మరియు యువత మీద ఉంది. పార్టీ డెవలప్మెంట్ యాక్టివిటీస్ కానీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పనిచేసే తీరు కానీ, అన్నీ కూ డా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పి తెలియజేయ డం జరిగింది. కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని, కార్యకర్తలకు ఏ సమస్య ఉన్నా సరే సమిష్టిగా కార్యకర్తలు కోసం పని చేయాలి. అదేవిధంగా గ్రామాల్లో పేదవాళ్లు గురించి కూడా మనం పని చేయాలని చెప్పి తెలియజేయడం జరిగింది. దీంతోపాటుగా తెలుగుదేశం, బిజెపి మరియు జనసేన పార్టీ లు కూటమి నాయకులతో అందరితో కూడా గ్రామాల్లో కలిసికట్టుగా ముందుకెళ్లాలని చెప్పి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ యువత ప్రెసిడెంట్ అడ్డగార్ల శివ, ఐ.టి డి పి .ప్రెసిడెంట్ పి ఎం న మూర్తి, పిఠాపురం మండల యువత మణికంఠ, సైతన నరేంద్ర, ప్రెసిడెంట్ గొల్లప్రోలు మండల యువత పెనుగొండ లక్ష్మీపతి, ఐ టీ డీ పీ.మట్ల నాగేంద్ర, పిఠా పురం టౌన్ యువత ఓరుగంటి రమేష్, ఐ టి డి పి ప్రెసిడెంట్, కొత్తపల్లి మండలం యువత ముదదా విఘ్నేష్, ఐ. టి డి పి.బత్తిన రాంజీ కుమార్, గొల్లప్రోలు టౌన్ యువత కొత్తలంక వీరభర్మచారి అదే విధంగా మండల టౌన్ ముఖ్య నాయకులు , సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెవిన్యూ డివిజన్‌పై వైసీపీ చౌకబారు రాజకీయాలు



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

- ఉనికి కోసమే ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారు
- వైసీపీ తీరుపై కూటమి నాయకులు ఫైర్

రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం యధాతథంగా కొనసాగుతుందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినా వైసీపీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, ప్రజలు నమ్మేస్థితిలో లేరని మంత్రి సుభాష్ తండ్రి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యంతో పాటు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, కంచుమర్తి బాబురావు, కాటే సుబ్రహ్మణ్యంలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్బంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయమై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంను రెండుసార్లు కలిసి స్పష్టమైన హామీ తీసుకున్నప్పటికీ వైసీపీ వాళ్ళు ప్రజలను తప్పుదారి పట్టిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. మా నాయకుడు చంద్రబాబు మాట తప్పే వాడు కాదని, ఈ విషయమై ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని వివరించారు. వైసిపి వాళ్లు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ తరహా క్రియలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రామచంద్రపురం సబ్ డివిజన్ తరలిపోతుందని వైసిపి వాళ్లకు ఎవరు చెప్పారో చెప్పాలని సవాల్ విసిరారు. కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివ ృద్ధి సంక్షేమాన్ని, మంత్రి సుభాష్ నియోజకవర్గానికి చేస్తున్న ప్రగతి కోసం మాట్లాడలేక ఉనికిని కాపాడుకోవడానికి అబూత కల్పన ప్రచారం చేస్తున్నారని,రామచంద్రపురం డివిజన్ తరలిపోతే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. మంత్రి సుభాష్ పాలన చూసి వైసీపీ నాయకులే టిడిపి పార్టీలోకి పెద్ద ఎత్తున జాయిన్ అవుతున్నారన్న విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ మాట్లాడుతూ జిల్లాల విభజన చేసింది వైసీపీ పార్టీ కాదా దీనికి సమాధానం చెప్పాలి అంటూ విమర్శించారు. ఈ పరిస్థితికి కారణం వైసిపి అని, రాజకీయ స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఎస్కేపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ వైసిపి అసత్య ప్రచారం మానుకోవాలని, లేకుంటే ప్రజలు తగువిధంగా బుద్ధి చెబుతారని మండిపడ్డారు. కాటే సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం బ్రాంచ్ కెనాల్‌కు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టిన తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి



ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం బ్రాంచ్ కెనాల్వ్ పి బి సి పై ఉన్న ఆయకట్టుకు సకాలంలో రబి సాగు నీరు అందించేందుకు ముందస్తు చర్యలు లో భాగంగా సామర్లకోట లాకులు వద్ద లెవెల్స్ పరిశీలించి , లెవెల్స్ పెంచేందుకు హుస్సేనాబాద్ బ్రిడ్జి వద్ద నుండి సామర్లకోట లాకుల వద్ద వరకు గుర్రపు డెక్క తొలగింపు పనులు తక్షణమే చేపట్టాలని డీసీ కొప్పిరెడ్డి వీరాస్వామి కి నిర్దేశించారు, సామర్లకోట హెడ్ వరకు మరియు సైఫాన్ వద్ద గుర్రపు డెక్క తొలగింపు పనులు సంభందిత కాంట్రాక్టర్ కు నిర్దేశించారు 2రా రేగులటర్ వద్ద బల్లకట్టు మరమత్తులు చెప్పట్టాలని సామర్లకోట నీటి సంగం అధ్యక్షులు ముసిరెడ్డి రాంబాబుకి నిర్దేశించారు , నీటి నియంత్రణ మరియు పంపిణీ లో పలు సూచనలు ఐ డి సి పంపింగ్ స్కీం అధికారులకు సూచించారు. రైతులు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదు , సకాలంలో నీరు అందించేందు అని చర్యలు చేపడుతున్నాం అని గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్ తెలియజేసారు. డి ఈ సంతోష్ కుమార్ , డీసీ కొప్పిరెడ్డి వీరాస్వామి నీటి సంగం అధ్యక్షులు , లాక్ సూపరింటెండెంట్ లు , లాస్కార్స్ లు , రైతులు పాల్గొన్నారు.

## ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్‌లో ఉత్సాహంగా విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం ముచ్చిమిల్లిలో ఉన్న ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు శనివారం విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా మదర్స్ పలు పోటీ లలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడు తూ... నిత్యం బిజీగా ఉండే మదర్స్ కి ఆటవిడుపుగా ప్రతీ సంవత్సరం ఈ విధంగా గేమ్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని రమాదేవి పేర్కొన్నా రు. అనంతరం మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ విద్యార్థుల తల్లు లకు గేమ్స్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. మోడరన్ ప్రైమరీ స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సతీష్ రావుకు సినీ రంగస్థల నటి సరోజ పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద సర్పంచ్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు నాగిరెడ్డి సతీష్ రావు తల్లి పరమపదించిన సందరేగా సినీ రంగస్థల నటి, ద్రాక్షారామ నాటక కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి ద్రాక్షారామ సరోజ, పరిషత్ సభ్యులు సర్పంచ్ స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే జగన్నాయకులపాలెం సర్పంచ్ అనిశెట్టి రామక ృష?,కుందూరు గ్రామం పామర్తి నారాయణమూర్తి (బాబి) ఎర్రంశెట్టి వీర వెంకట సత్యనారాయణ రామరాజు, పాతకోట శ్రీను,కొంకుదురు సత్తిరాజు, బిజెపి నాయకులు దొంతంశెట్టి ఓం ప్రకాష్, ఆర్ ఎస్ ఎస్ నాయకులు వీరభద్రరావు,హనుమంతరావు, చినబాబు, వార్డు సభ్యులు కత్తుల బాలక ృష?,కొండాయపాలేపు వీరబాబు, గ్రామస్థులు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును పరామర్శించారు.

## వైసీపీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబుకి మాతృ వియోగం



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం

వైసీపీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు మాతృమూర్తి మాదిరెడ్డి అమృతవల్లి మంగతా యారు (104) శతాధిక వ ృద్ధురాలు వయోభారంతో శనివారం పరమపదించారు. మాదిరెడ్డి సత్తిబాబు మాతృమూర్తి కాలం చేయడం జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ప్రస్తుత రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి మాదిరెడ్డి సత్తిబాబు కి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మరణవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు తీవ్ర దిగ్గ్రాంతికి గురయ్యారు. మరణవార్త తెలుసుకున్న మండలంలోని, కూనవరం మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పాపికొండల బోట్ ఓనర్లు తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. భౌతికాయాన్ని సందర్శించి నివాళు లర్పించిన వారిలో మండల సిపిఎం నుంచి సోయం చినబాబు, నల్లారపు ప్రకాశరావు, పంకు సత్తిబాబు, కాంతారావు, మల్లయ్య, టీడీపీ నుంచి ఆచంట శ్రీనివాసరావు, బొర్రా నరసింహారావు, బిరక సూర్య ప్రకాశరావు, ముత్యాల రామారావు, వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలక ృష?, చిన్న మట్టపల్లి గ్రామం సర్పంచ్ పిట్ట రామారావు, రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, నాయకులు చీమల కాంతారావు, రెడ్డి మల్ల శ్రీనివాసరావు, మాచర్ల వెంగళరావు, కమ్మ చిచ్చు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఆత్మకమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం

- పరిశ్రమ కంటే ఎక్కువ ఆదాయం తెచ్చేలా వ్యవసాయం అభివ ృద్ధి చెందాలి
- అన్నదాతలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండదండలు అందిస్తుంది – ఎమ్మెల్యే బండారు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రావులపాలెం – వ్యవసాయం చేయడం నామో షీ కాదని, వ్యవసాయం ద్వారా పరిశ్రమల కంటే ఎక్కువ ఆదాయం తీసుకువచ్చేలా అధునాతన పద్ధతులు రావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానిం చారు. రావులపాలెం కాపు కళ్యాణ మండపం వేదికగా నూతనంగా నియమితులైన కొత్తపేట ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్స వంలో రెడ్డిసుబ్రహ్మణ్యం, రెడ్డి అనంత కుమా రి, బండారు శ్రీనివాస్, ఆకులరామక ృష?, కె.వి.సత్యనారాయణ రెడ్డి తదితరులతో కల్సి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం కొత్తపేట బ్లాకు ఆత్మ కార్యవర్గానికి సంబంధించి ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమి తులైన జక్కంపూడి సీతారామకృష? బాలాజీ, జిల్లా రైతు సలహా కమిటీ సభ్యునిగా నియమి తులైన కుదపా కృష?మూర్తి తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వ్యవసాయం నుంచి రూ.10వేలు, రూ. 15వేలో కౌలు వస్తే చాలు అని కొందరు రైతులు అనుకుంటున్నారని, అలా కాకుండా వ్యవసాయాన్ని స్వయం సమ ృద్ధికి ఆలంబనగా మార్చుకోవాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల అభివ ృద్ధికి నడుం కట్టాలనేదే ఆత్మ ప్రాజెక్ట్ ఉద్దేశ్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రక ృతి సేద్యం, పరిశోధన, పర్యటనలు, మార్కెటింగ్, సాంకేతిక అభివ ృద్ధి అందించడం ద్వారా దిగుబడులు పెంచడం చేస్తాయని తెలిపారు. వ్యవసాయ రంగ అభివ ృద్ధితో పాటు అన్నదాతల ఆర్థిక అభివ ృద్ధికి ఈ కమిటీలు ప్రణాళికలు రూపొందిస్తాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అసలు ఆత్మ కమిటీలు ఏర్పాటు జరగలేదని, రైతులకు మేలు చేయాలన్న ఆలోచన లేకుండా అన్ని వ్యవస్థల్ని వైసీపీ నాయకులు నాశనం చేశారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం వ్యవసాయ అభివ ృద్ధికి అనేక సహాయకాలు అందిస్తుందని అన్నారు. డ్రిప్ వ్యవసాయానికి 90శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్ అం దిస్తుందన్నారు. స్వయం సహాయక మహిళ లకు ఏదైనా వ్యవసాయ అనుబంధ పరిశ్రమ పెట్టుకుంటే 35శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. కర్షకుల్లో అవగాహన పెంచడం కోసం రైతన్నా మీకోసం కార్యక్రమం ఈ మధ్యే జరుపుకున్నా మన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఆగస్టులో రూ.5వేలు, నవంబర్ లో రూ. 5వేలు జమ చేశామని, వచ్చే నెలలో మరో రూ.4వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిం దన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుతున్నాయని, రూ.3వేల పింఛన్లు రూ.4వేలు అయ్యాయని, దివ్యాంగుల పిం ఛన్లు రూ.6వేలు అయ్యాయని, ఉచిత బస్సు పథకం అమలవుతుందని, ఇవన్నీ ఒక ఎత్తు అయితే వ్యవసాయం, రైతన్న బాగుండాలనే ఆలోచన మరో ఎత్తుగా ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్ పై ద ృష్టి సారించిందన్నారు. పశుసంవర్ధకం, ఉద్యాన పంటలు వంటి వాటి అభివ ృద్ధికి క ృషి చేస్తుందన్నారు.